www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక...
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 345 సోమవారం, ఆగస్టు 25, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## సముచిత గౌరవం ఇస్తాం

- సురవరం సుధాకర్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచేలా కేబినెట్ లో నిర్ణయం తీసుకుంటాం: సీఎం రేవంత్ రెడ్డి
- సిపీఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి సీఎం రేవంత్ నివాళి
- సిద్ధాంతాలకు కట్టుబడిన గొప్ప నేత సురవరం అని కొనియాడిన ముఖ్యమంత్రి
- సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ
- మగ్దూం భవన్‌లో సీపీఐ జాతీయ నేతలతో సీఎం భేటీ, సేవలు స్మరణ


2లో.

## సురవరంకు రెడ్ సెల్యూట్

- నేనంటే సుధాకర్ రెడ్డికి ప్రత్యేక అభిమానం: సీఎం చంద్రబాబు
- సీపీఐ నేత సురవరం భౌతిక కాయానికి సీఎం చంద్రబాబు నివాళి
- హైదరాబాద్ మఖ్దూం భవన్‌లో పార్థివ దేహానికి పుష్పాంజలి
- ప్రజాహితం కోసం ఎన్నో పోరాటాలు కలిసి చేశామన్న చంద్రబాబు
- ఆయన మరణం తెలుగు వారికి తీరని లోటని వ్యాఖ్య
- సురవరం పోరాట వారసత్వాన్ని మనకు ఇచ్చిపోయారని వెల్లడి


2లో.

# ధరలు పెంచితే కఠిన చర్యలే!

### ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై చంద్రబాబు సీరియస్..

- ఎరువుల సరఫరా, ధరలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- ధరలు పెంచే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
- బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి, యూరియా పక్కదారి పట్టకుండా చూడాలని సూచన
- క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలు ముమ్మరం చేయాలని స్పష్టం
- ప్రైవేటుకు కోటా తగ్గించి, మార్క్‌ఫెడ్ ద్వారా సరఫరా పెంచాలని నిర్ణయం

**అమరావతి, ఆగస్టు 24:** రాష్ట్రంలో ఎరువుల ధరలను కృత్రిమంగా పెంచి రైతులను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకూడదని, ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం మోపాలని అన్నారు. ఆదివారం నాడు రాష్ట్రంలో ఎరువుల లభ్యత, సరఫరా పరిస్థితిపై ఆయన ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో పాటు వ్యవసాయ, విజిలెన్స్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలు, మిగతాది 2లో...



## సినిమా రంగానికి ఒక పాలసీ అవసరం

### అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా ఉండాలి

### సినీ నిర్మాతలు, దర్శకులతో సీఎం రేవంత్ రెడ్డి బేటీ



**హైదరాబాద్,ఆగస్టు 24:** సినిమా పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం జూబ్లీహిల్స్ సిఎం క్యాంప్ ఆఫీసులో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు సంబంధించిన సినీ నిర్మాతలు, దర్శకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతాది 2లో...


2లో.

## డీఆర్‌డీవో మరో ఘన విజయం

- ఆకాశంలో భారత్‌కు అభేద్య కవచం..
- భారత రక్షణ రంగంలో మరో కీలక మైలురాయి
- ఐఏడీడబ్ల్యూఎస్ తొలి ప్రయోగ పరీక్ష విజయవంతం
- ఒడిశా తీరంలో పరీక్షను నిర్వహించిన డీఆర్‌డీవో
- శత్రువుల నుంచి గగనతలానికి బహుళస్థాయి రక్షణ
- అభినందించిన మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## రాజీనామా చేసి గెలవండి

### పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

- పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో గెలవాలని డిమాండ్
- 20 నెలల పాలనపై రేవంత్ రెడ్డి ప్రజాతీర్పు కోరాలని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వ అప్పులు, హైడ్రా ఆగడాలపై తీవ్ర విమర్శలు
- కేసీఆర్ పాలనలో హైదరాబాద్ అభివృద్ధిని గుర్తు చేసిన కేటీఆర్
- నాయకులు మోసం చేసినా కార్యకర్తలు పార్టీతోనే ఉన్నారని ప్రశంస



**హైదరాబాద్, ఆగస్టు 24:** బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే తక్షణమే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి, ఉప ఎన్నికలను ఎదుర్కొని గెలవాలని ఆయన సవాల్ విసిరారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మిగతాది 2లో...

## బీహార్‌లో ఇండియా కూటమిదే గెలుపు: రాహుల్ గాంధీ



**అరేరియా, ఆగస్టు 24:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఇండియా కూటమి పార్టీలన్నీ కలిసికట్టుగా పనిచేస్తున్నాయని.. ఫలితాలు ఇండియా కూటమికి అనుకూలంగా ఉంటాయని.. ప్రయత్నాలు ఫలప్రదం అవుతాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయన బీహార్‌లోని అరేరియాలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాహుల్ తోపాటు ఆర్జేడీ నేత మిగతాది 2లో...

## గణేశ్ మండపాలకు, దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్

### వినాయక చవితి వేళ తియ్యని కబురు చెప్పిన తెలంగాణ ప్రభుత్వం


2లో.

## బాలకృష్ణకు అరుదైనగౌరవం..

- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి గోల్డ్ ఎడిషన్ గుర్తింపు
- ఈ ఘనత అందుకున్న తొలి భారతీయ నటుడిగా రికార్డ్
- ఆగస్టు 30న హైదరాబాద్‌లో ఘన సన్మాన కార్యక్రమం


2లో.

# సురవరంకు రెడ్ సెల్యూట్

## - సీఎం రేవంత్ ,సీఎం చంద్రబాబు నివాళి

**హైదరాబాద్,ఆగస్టు 24:**
సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేసిన ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా సీఎం ప్రకటించారు. నిరుపేదలు, బహుజనుల పక్షాన నిలిచిన గొప్ప నేతను కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో ఉంచిన సురవరం సుధాకర్ రెడ్డి పార్థివదేహాన్ని ముఖ్యమంత్రి సందర్శించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సీపీఐ జాతీయ నాయకులు డి. రాజా, కె. నారాయణ, కూనంనేని సాంబశివరావు, అజీజ్ పాషాతో మాట్లాడి సురవరం గారితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "సుధాకర్ రెడ్డి గారు విద్యార్థి దశ నుంచి జాతీయ రాజకీయాల వరకు ఒకే సిద్ధాంతంతో, నిరాడంబరంగా జీవించారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసినా ఏనాడూ అహంకారం దరిచేరనీయలేదు. పాలమూరు బిడ్డగా బూర్గుల, జైపాల్ రెడ్డిల కోవలో ఆయన జిల్లాకు ఎంతో పేరు తెచ్చారు," అని కొనియాడారు.

సురవరం ప్రతాప రెడ్డి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టాలని గతంలో సుధాకర్ రెడ్డి కోరగానే తక్షణమే అమలు చేశామని సీఎం గుర్తుచేశారు. "విలువలతో కూడిన నాయకులను గౌరవించుకోవడంలో మా ప్రభుత్వం ముందుంటుంది. కొండా లక్ష్మణ్ బాపూజీ, చాకలి ఐలమ్మ, గద్దర్, జైపాల్ రెడ్డిల పేర్లను చిరస్థాయిగా నిలిపాం. అదే విధంగా సుధాకర్ రెడ్డి గారిని కూడా శాశ్వతంగా గుర్తుంచుకునేలా సముచిత నిర్ణయం తీసుకుంటాం," అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తన సంతాప సందేశాన్ని పంపినట్లు సీఎం తెలిపారు.

### నేనంటే సుధాకర్ రెడ్డికి ప్రత్యేక అభిమానం: సీఎం చంద్రబాబు

సీపీఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డితో తనకు ఎంతో కాలంగా రాజకీయ అనుబంధం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటాలు మరువలేనివని కొనియాడారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌లో ఉంచిన సురవరం పార్థివ దేహానికి చంద్రబాబు పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం ఆయనతో తనకున్న జ్ఞాపకాలను అక్కడి నేతలతో పంచుకున్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకోసం సీపీఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి పోరాడారని చంద్రబాబు అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం, దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు.

"సురవరంతో నాకు సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉంది. సుధాకర్ రెడ్డి, నేను కలిసి ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాం. నిత్యం ప్రజాహితం కోసం కలిసి పోరాడాం. ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రజలకు సేవలందించారు. సుధాకర్ రెడ్డి నన్ను ప్రత్యేకంగా అభిమానించేవారు. నేను చేసే పనుల్ని, కార్యక్రమాల్ని అభినందించి ప్రోత్సహించేవారు. ఆయన సేవల్ని, పోరాటాలను నా జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను. సుధాకర్ రెడ్డి చనిపోయినా పోరాట వారసత్వాన్ని మనకు ఇచ్చిపోయారు. సుధాకర్ రెడ్డి మరణం సీపీఐతో పాటు, తెలుగు వారికి తీరని లోటు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా" అని సీఎం చంద్రబాబు అన్నారు.

# రాజీనామా చేసి గెలవండి

(మొదటి పేజీ తరువాయి)
ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకొని ఉప ఎన్నికలకు రావాలని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందామని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలలో ఓటమి భయం మొదలైందని కేటీఆర్ అన్నారు. అందుకే వారు రాజీనామా చేసేందుకు వెనుకాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే 'హైడ్రా' వ్యవస్థ పనిచేస్తోందని, దాని ఆగడాల వల్ల ఒకప్పుడు దేశానికే తలమానికంగా ఉన్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోయిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు కంటే, రేవంత్ రెడ్డి కేవలం 20 నెలల కాలంలోనే ఎక్కువ అప్పులు చేశారని విమర్శించారు. అభివృద్ధి గురించి మాట్లాడే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని కేటీఆర్ నిలదీశారు. గతంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిందని కేటీఆర్ గుర్తుచేశారు.



2014లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నప్పటికీ, కేసీఆర్ నాయకత్వంలో ఆరు నెలల్లోనే విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. దీంతో నగరంలో ఇన్వర్టర్లు, జనరేటర్ల అవసరమే లేకుండా పోయిందన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో రాజకీయాలు చేయకుండా హైదరాబాద్‌ను అన్ని వర్గాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉండేలా అభివృద్ధి చేశామని చెప్పారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ పండుగలకు సమ ప్రాధాన్యత ఇస్తూ మతసామరస్యాన్ని కాపాడామని అన్నారు. అందుకే 2023 ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా గులాబీ జెండాకే పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేతో సహా పార్టీ మారిన వారంతా ప్రజల కోసం కాదని, కేవలం తమ స్వార్థ ప్రయోజనాలు, ఆర్థిక లాభాల కోసమే కాంగ్రెస్‌లో చేరారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా ప్రజలకు మేలు చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి చూపించాలని ఆయన పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం టైంపాస్ మాటలు చెబుతూ, కేసీఆర్‌పైన, తనపైన కేసులు పెడతామని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. నాయకులు పార్టీని మోసం చేసి వెళ్లినా, బీఆర్ఎస్ కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటున్నారని కేటీఆర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సినిమా రంగానికి ఒక పాలసీ అవసరం

(మొదటి పేజీ తరువాయి)
సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ తెలుగు సినిమా పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందని, సజినిమా పరిశ్రమలో పని వాతావరణం ఇంకా బాగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, నిర్మాతలు, కార్మికులు, ప్రభుత్వం కలిసి ఒక పాలసీ తీసుకువస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. సినీపరిశ్రమ లో వివాదం ఉండరాదనే అభిప్రాయంతోనే కార్మికుల సమ్మె విరమణకు తాను చొరవ తీసుకున్నట్లు చెప్పారు. తెలుగు సినిమారంగ కార్మికులను కూడా తాను పిలిచి మాట్లాడుతానని తెలిపారు. సినీపరిశ్రమలోకి కొత్తగా వచ్చే వారికి నైపుణ్యత పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సినీపరిశ్రమలో వివిధ అంశాల్లో నైపుణ్యాలను పెంపుదల కోసం ప్రత్యేకంగా ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన స్కిల్ యూనివర్సిటీ లో సినిమా పరిశ్రమ కోసం కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. పరిశ్రమ లో నిర్మాతలు, కార్మికుల అంశం లో సంస్కరణలు అవసరమని, అయితే కార్మికుల విషయంలో నిర్మాతలు మానవతాదృక్పదంతో వ్యవహరించాలన్నారు. సినీ కార్మికులను, నిర్మాతలను కూడా రాష్ట్ర ప్రభుత్వం కాపాడుకుంటుందని తెలిపారు. సినిమా పరిశ్రమ కు మానిటరింగ్ అవసరమని, పరిశ్రమకు ఏం కావాలో ఒక కొత్త పుస్తకాన్ని రాసుకుందామన్నారు. సినీపరిశ్రమలో వ్యవస్థలను ఎవరైనా నియంత్రిస్తామంటే రాష్ట్ర ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు. ఎంతటి వారైనా సరే సినీ పరిశ్రమలోని వారందరూ చట్ట పరిధి లో పని చేయాల్సిందేన్నారు. పరిశ్రమ విషయంలో తాను న్యూట్రల్ గా ఉంటానని ముఖ్యమంత్రి చెప్పారు. హైదరాబాద్ లో అంతర్జాతీయ సినిమాల చిత్రీకరణ కూడా జరుగుతోందని, తెలుగు సినిమాల చిత్రీకరణ ఎక్కువగా రాష్ట్రంలోనే జరిగేలా చూడాలని, తెలుగు సినిమా పరిశ్రమను అంతర్జాతీయ స్థాయిలో ఉంచడమే తన ధ్యేయం అని సిఎం అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు. నిర్మాతలు అల్లు అరవింద్, డి.సురేష్ బాబు, జెమిని కిరణ్, స్రవంతి రవికిశోర్, నవీన్ ఎర్నేని, వంశీ, బాపినీడు, డివివి దానయ్య, వంశీ, గోపి, చెరుకూరి సుధాకర్, సాహు, అభిషేక్ అగర్వాల్, విశ్వ ప్రసాద్, అనిల్ సుంకర, శరత్ మరార్, ఎన్వీ ప్రసాద్, ఎస్కేన్, రాధామోహన్, దాము.. దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్, బోయపాటి శ్రీనివాస్, సందీప్ రెడ్డి

# ధరలు పెంచితే కఠిన చర్యలే!

(మొదటి పేజీ తరువాయి)
సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్న సీఎం, యూరియాను వ్యవసాయేతర పనులకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఎరువులను పక్కదారి పట్టిస్తే, వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని తేల్చిచెప్పారు.క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలను ముమ్మరం చేసి, ఎప్పటికప్పుడు యూరియా నిల్వలను పర్యవేక్షించాలని చంద్రబాబు సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ప్రైవేటు డీలర్లకు కేటాయింపులు తగ్గించి, ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువుల సరఫరాను గణనీయంగా పెంచాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన పునరుద్ఘాటించారు.

# గణేశ్ మండపాలకు, దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్

## - వినాయక చవితి వేళ తియ్యని కబురు చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్, ఆగస్టు 24:** తెలంగాణలో పండుగ వాతావరణం నెలకొంటున్న వేళ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ నిర్వాహకులకు ఒక తీపికబురు అందించింది. వినాయక చవితి, దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసే గణేశ్, దుర్గామాత మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని, అయితే నిర్వాహకులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొంది ఉండాలని స్పష్టం చేసింది.ఈ నెల 27వ తేదీ నుంచి గణేశ్ చతుర్థి ఉత్సవాలు ప్రారంభం కానుండటంతో ప్రభుత్వ నిర్ణయంపై నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాజధాని హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో మండపాల ఏర్పాటు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ముఖ్యంగా, తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహ నిర్మాణ పనులు తుది ఘట్టానికి చేరుకున్నాయి.ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను ప్రకటించడంతో ఈ ఏడాది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మండపాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గనుంది.

# డీఆర్‌డీవో మరో ఘన విజయం

● ఐఏడీడబ్ల్యూఎస్ తొలి ప్రయోగ పరీక్ష విజయవంతం

**న్యూఢిల్లీ,ఆగస్టు 24:**భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) తన అమ్ములపొదిలో మరో శక్తిమంతమైన అస్త్రాన్ని చేర్చింది. దేశ రక్షణ సామర్థ్యాలను కొత్త శిఖరాలకు చేర్చే క్రమంలో శనివారం ఒడిశా తీరంలో ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ (ఐఏడీడబ్ల్యూఎస్) తొలి ప్రయోగ పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఈ విషయాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించారు.ఈ చారిత్రాత్మక విజయంపై డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను, భారత సాయుధ దళాలను, పారిశ్రామిక వర్గాలను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. "ఐఏడీడబ్ల్యూఎస్ విజయవంతమైన అభివృద్ధికి కృషి చేసిన డీఆర్‌డీవో, సాయుధ దళాలు, పరిశ్రమలకు నా అభినందనలు. ఈ ప్రత్యేకమైన ప్రయోగ పరీక్ష మన దేశ బహుళస్థాయి గగనతల రక్షణ సామర్థ్యాన్ని రుజువు చేసింది. శత్రువుల వైమానిక దాడుల నుంచి దేశంలోని కీలక ప్రాంతాలకు, ముఖ్యమైన సంస్థలకు ఇది మరింత పటిష్ఠమైన రక్షణ కల్పిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ (ఐఏడీడబ్ల్యూఎస్) అనేది ఒకే వ్యవస్థ కాదు. ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన బహుళస్థాయి రక్షణ వ్యవస్థ. ఇందులో క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ (క్యూఆర్‌శామ్), అడ్వాన్స్‌డ్ వెరీ షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ (వీషోరాడ్స్) క్షిపణులతో పాటు అధిక శక్తివంతమైన లేజర్ ఆధారిత డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్ (డీఈడబ్ల్యూ) కూడా ఉన్నాయి. ఈ వ్యవస్థలన్నీ కలిసి భారత గగనతలానికి ఒక అభేద్యమైన రక్షణ కవచంగా పనిచేస్తాయని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# బాలకృష్ణకు అరుదైన అంతర్జాతీయ గౌరవం.. తొలి భారతీయ నటుడిగా రికార్డ్

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి గోల్డ్ ఎడిషన్ గుర్తింపు

**హైదరాబాద్,ఆగస్టు 24:** నటసింహం నందమూరి బాలకృష్ణ తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఒక అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని అందుకున్నారు. భారతీయ సినీ పరిశ్రమలో కథానాయకుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, బ్రిటన్ కు చెందిన ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' ఆయనకు 'గోల్డ్ ఎడిషన్ రికగ్నిషన్' పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మైలురాయిని చేరుకుని, ఈ గౌరవాన్ని పొందిన తొలి భారతీయ నటుడిగా బాలకృష్ణ చరిత్ర సృష్టించారు.యాభై ఏళ్ల పాటు హీరోగా కొనసాగడం అనేది భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అరుదైన విషయం. ఈ విశేషమైన ఘనతను గుర్తించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ, బాలకృష్ణ సినీ ప్రయాణాన్ని ప్రశంసిస్తూ ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్‌లో ఒక భారీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ వేడుకలో బాలకృష్ణకు అధికారికంగా పురస్కారాన్ని అందజేయనున్నారు. ఈ వార్త తెలియగానే ఆయన అభిమానులు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బీహార్‌లో ఇండియా కూటమిదే గెలుపు: రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)
తేజస్వీ యాదవ్, ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలు పాల్గొన్నారు. ఎన్నికలకు ప్రతిపక్ష కూటమి ఉమ్మడి మేనిఫెస్టోతో పోటీ చేస్తుంది దీనిని ఇప్పుడు రూపొందిస్తున్నామని, అధికార బిజెపి కూటమి ఓటమి ఇండియా కూటమి లక్ష్యం అని, బీహార్‌లో అధికార పక్షం గద్దెదిగడం ప్రజల ఆకాంక్ష. ఇది అనివార్యం అవుతుందన్నారు.ఈ ఏడాది చివరిలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. ఇక్కడ ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియ సర్ వివాదాస్పదం అయింది. ఇండియా కూటమి సంఘటిత బలానికి బీహార్ వేదిక అవుతుందని రాహుల్ ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలన్ని సిద్ధాంతపరంగా, రాజకీయంగా ఏకాభిప్రాయంతో ఉన్నాయి. పరస్పర ఆదరణ, గౌరవంతో సాగుతూ ఆశించిన సత్ఫలితాలు సాధించడం జరుగుతుందని చెప్పారు. బీహార్‌లో చేపట్టిన సర్ పూర్తి స్థాయిలో ఓట్ల చోరీ వ్యవహారం అయింది. ఎన్నికల సంఘం వ్యవస్థాగతంగా తన అధికారాన్ని దుర్వినియోగం చేసుకుంది. అధికార బిజెపి అధికారం నిలబెట్టేందుకు తన వంతు పాత్ర పోషించిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ మరో మారు ఆరోపించారు. అయితే బిజెపిపై ప్రేమతో ఇసి సాగించే ఆగడాలకు తాము అడ్డుకట్ట కడుతామని, అందుకే ప్రజల లో చైతన్యం కోసం యాత్ర చేపట్టినట్లు వివరించారు.తప్పు చేయడమే కాకండా, తాము తప్పులు ఎత్తి చూపినప్పుడల్లా ఎన్నికల

# ఉపాధ్యాయుడు పై క్రిమినల్ కేసు


**-'ట్యాంక్ లో పురుగుల మందు' ఘటనపై యాక్షన్**



**భూపాల పల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (పీపుల్స్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు పెండ్యాల రాజేందర్ పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పాఠశాలలో జరిగిన సంఘటనపై మండల విద్యాధికారి అజ్మీరా దేవా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారి వెంకట నర్సయ్యతో విభేదాల కారణంగా సదరు ఉపాధ్యాయుడు విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని తాగునీటి ట్యాంక్ లో పురుగుల మందు కలిపినట్లు విద్యార్థులు గమనించి తెలిపారని పేర్కొన్నారు. దీనివల్ల 11 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారులు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో భాగంగా వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా..రాజేందర్ పై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కలయికే ఇండియా..మనం లేకుంటే దేశమే లేదు

**ఆకుతోట లక్ష్మి**



**మొగుళ్ళపల్లి ప్రతినిధి ఆగస్టు 24 (పీపుల్స్ న్యూస్)** :ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కలయికే భారత దేశమని.. మనం లేకుంటే అసలు దేశమే లేదని రంగాపురం మాజీ ఎంపీటీసీ ఆకుతోట లక్ష్మి అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశాన్ని ఏలుతున్న వారు మతాల పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్నారని బీజేపీపై ఫైర్ అయ్యారు. మనమంతా ఐక్యంగా ఉంటేనే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమన్నారు. మహారాష్ట్రలో బీజేపీ గెలవడానికి మోడీ ఓట్ చోరీ చేశాడని ఆరోపించారు. దేశంలో కార్పొరేట్ శక్తులను పెంచి పోషించడానికే బీజేపీ పార్టీ పనిచేస్తుందని విమర్శించారు. మత వాద శక్తులను అడ్డుకోవాలని..ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యంగా ఉంటేనే దేశం సురక్షితంగా ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రాహుల్ గాంధీ వెంట నిలబడాలని పిలుపునిచ్చారు.

# భార్యను దారుణంగా హత్య చేసిన భర్త రిమాండ్





**రాచకొండ, క్రైమ్ బ్యూరో, ఆగస్టు 24, (పీపుల్స్ న్యూస్):** భార్యను దారుణంగా హత్య చేసి, ఆమె శరీరాన్ని ఆక్సా బ్లేడుతో ముక్కలుగా చేసి, ప్రతాప్‌సింగారం గ్రామంలోని ముసి నదిలో విసిరివేసాడు. ఈ దారుణానికి పాల్పడిన నింధితుడిని మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ పి.వి. పద్మజ వివరాలను వెల్లడించారు. ఉత్తర వికారాబాద్ జిల్లా, బోడుప్పల్, తూర్పు బాలాజీ హిల్స్ కు చెందిన సామల మహేందర్ రెడ్డి,(27 ) రాపిడో రైడర్ 2024 జనవరి 20న కూకట్‌పల్లిలోని ఆర్య సమాజ్‌లో బీ.స్వాతి (21 ) ని ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఇద్దరూ ఒకే గ్రామంలో పొరుగువారు. వివాహం తర్వాత, వారు హైదరాబాద్‌కు వెళ్లి బోడుప్పల్ లో నివసించారు. వారు దాదాపు ఒక నెల పాటు సంతోషంగా జీవించారు, ఆ తర్వాత కుటుంబ వివాదాల కారణంగా వారి మధ్య తరచుగా గొడవలు జరిగాయి. 2024 ఏప్రిల్ 22న, మృతురాలు డబ్ల్యూపీఎస్ వికారాబాద్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తదనంతరం, గ్రామ పెద్దలు పంచాయితీలు నిర్వహించారు ,ఈ విషయం రాజీ పడింది. జూన్ 2024 నుండి,ఆ జంట బోడుప్పల్‌లోని అద్దె ఇంట్లో నివసించడం ప్రారంభించారు. మృతురాలు పంజాగుట్టలోని ఎబెక్స్ కాల్ సెంటర్‌లో మూడు నెలలు పనిచేశారు. అయితే, ఆమె కదలికలపై అనుమానం కారణంగా, నిందితుడు ఆమెను ఉద్యోగంలో కొనసాగించకుండా ఆపారు. మార్చి 2025లో, మృతురాలు గర్భం దాల్చింది . ఐదు నెలల గర్భవతి. అయినప్పటికీ, వారి మధ్య తరచుగా గొడవలు కొనసాగాయి. ఈ నెల 22న మృతురాలు తాను వైద్య పరీక్షల కోసం 27న వికారాబాద్‌కు వెళ్లి, ఆ తర్వాత తన తల్లిదండ్రుల ఇంట్లో ఉంటానని నిందితుడికి తెలియజేసింది. నిందితుడు అంగీకరించకపోవడంతో గొడవ జరిగింది. మృతుడు అతన్ని దుర్భాషలాడాడు, అదే రోజు నిందితుడు ఆమెను చంపాలని నిర్ణయించుకున్నాడు. తన ముందస్తు పథకం ప్రకారం, నిందితుడు బోడుప్పల్ వద్ద గ్రిప్ ఆక్సా బ్లేడ్‌ను కొనుగోలు చేసి, ఇంట్లో ఉంచి, అవకాశం కోసం వేచి ఉన్నాడు. ఈ నెల 23న సాయంత్రం 4:30 గంటలకు, నిందితుడు మృతురాలిని గొంతు కోసి హత్య చేశాడు. ఆ తర్వాత, ఆధారాలను దాచడానికి, అతను మృతదేహాన్ని ముక్కలుగా నరికి, తల, చేతులు , కాళ్లను ప్రతాప్సింగారం వద్ద ఉన్న మూసీ నదిలో విసిరి పారవేసి, తల , కాళ్లు లేని మొండాన్ని తన గదిలో ఉంచుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అతనిని పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్కుతరలించారు. రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు నాయకత్వంలో మల్కాజ్‌గిరి జోన్ డీసీపీ ఎస్.చక్రపాణి, మల్కాజ్‌గిరి డివిజన్ డీసీపీ పి.వి. పద్మజ ప్రత్యక్ష పర్యవేక్షణలో, మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ ఆర్. గోవింద రెడ్డి, మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎ. నర్సింగ్ రావు, మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ , సిబ్బందితో కూడిన బృందాలు దర్యాప్తులో తీవ్రంగా కృషి చేశాయి.

# యూరియా కోసం పస్తులు పడిగాపులు

**ములుగు జిల్లాలో యూరియా కష్టాలు**
**తిండితిప్పలు మాని పడిగాపులు**
**బస్తా ఎరువుకోసం అన్నదాతకు తప్పని అగచాట్లు**
**క్యూలో చెప్పులు అధార్ కార్డు పత్రాలు**
**పట్టించుకోని ప్రభుత్వం ఆందోళనలో రైతులు**








**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 23(పీపుల్స్ న్యూస్)** :ములుగు జిల్లా,వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో, యూరియా ఎరువుల కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పంపిణీ కేంద్రం వద్ద నిద్రాహారాలు మాని లైన్లో రోజంతా నిలబడుతున్నారు. అయినా యూరియా దొరుకు తుందని నమ్మకం రైతులకు లేదు.! మహిళ రైతులు సైతం పనులన్నీ మానుకొని యూరియా కోసం గంటల తరబడి వేచి చూస్తున్నారు రాత్రి అనక పొద్దున యూరియా కోసం రైతుల సొసైటీ వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు.మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గంలో యూరియా కొరత ములుగు నియోజకవర్గంలోని వెంకటాపూర్ మండలం కేంద్రంలోని లక్ష్మీదేవి పేట సొసైటీలో యూరియా కోసం రైతులు క్యూ లైన్ ఉండి ఇబ్బంది పడుతున్న దృశ్యం...గత పది సంవత్సరాలు గా యూరియా కోసం ఎప్పుడు కూడా క్యూ లైన్లు కట్టిన దాఖలాలు లేవని చెపుతున్న రైతులు ..కాంగ్రెస్ పాలనలో మళ్లీ యూరియా కోసం క్యూ లైన్లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందనిరైతుల ఆవేదన పడుతున్నారు.యూరియా కోసం పోలీసులను పెట్టి పంచవలసిన పరిస్థితి ఏర్పడిందని చెప్తున్న రైతులు. మళ్లీ వెనుకటి రోజులు వచ్చాయని,కాంగ్రెస్ వచ్చింది. మార్పు తెచ్చిందని,మార్పు అంటే ఇదేనేమో.. అని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ,ములుగు జిల్లాలో బస్తా యురియా కోసం రైతన్నలు ఆందోళనకు దిగా రు.. రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా యూరియాను పీఏసీసీఎస్‌ల ద్వారా సరఫరా చేస్తుంది. ఆదివారం ములుగు జిల్లా వ్యాప్తంగా యూరియా కోసం అనేక చోట్ల వందలాది మంది రైతులు క్యూలో నిలబడ్డారు. సాక్షాత్తు మంత్రి సీతక్క జిల్లాలో రైతులకు యూరియా దొరకని పరిస్థితి తలెత్తింది. ములుగు జిల్లా కేంద్రంలోని వెంకటాపూర్ మండలం లక్ష్మీ దేవి పేట సహకార సంస్థ ముందు తెల్లవారుజాము నుంచి రైతులు క్యూ లైన్ లో నిలుచున్నారు. మరోవైపు చెప్పులు, పాస్ పుస్తకాలు లైన్‌లో పెట్టి యూరియా కోసం ఎదురు చూసి ఆందోళనకు దిగారు. మండల పరిధిలోనే ఈ పరిస్థితి ఉంటే ఇక మారుమూల మండలాల్లో పరిస్థితి ఏ విధంగా ఉందో ఊహించు కోవచ్చు.ములుగు జిల్లా వ్యాప్తంగా తగ్గ సరఫరా లేకపోవడం.. కొంత యూరియాను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంతో, ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు ఆరోపిస్తున్నారు. కొన్నిచోట్ల కొంత మందికి టోకెన్లు ఇచ్చి మిగతా వారికి రేపు రమ్మని పంపించారు. యూరియా కోసం రైతులు అగచాట్లు పడుతుంటే ఇటు వ్యవసాయ శాఖ కాని అటు జిల్లా యంత్రాంగం కానీ పట్టించు కోవడం లేదు. బ్లాక్‌లో యూరియా విచ్చలవిడిగా దొరుకుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి.రైతుల కన్నెర్ర లక్ష్మీదేవిపేట కేంద్రంలో బస్తా యూరియా కోసం రైతులు తెల్లవారుజాము నుంచి బస్టాండ్ సమీపంలోని పిఏసీఎస్ కార్యాలయం ఎదుట వందలాది మంది బారులు తీరారు. అయితే తీరిగ్గా 10 గంటలకు వచ్చిన అధికారులు స్టాక్ ఉన్నంతవరకే యూరియా ఇస్తామని చెప్పడంతో రైతులు ఆందోళనకు దిగారు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు కక్కారు కేసీఆర్ పాలనే బాగుందని కాంగ్రెస్‌కు ఓటు వేసి తప్పు చేశామని శాపనార్థాలు పె ట్టారు ఈ పరిస్థితి వస్తుందని ఊహించలేదని ఇదెక్కడి ప్రజా పాలన అంటూ నిలదీశారు. జిల్లా కేంద్రం మొత్తం రణరంగంగా మారింది. పోలీసులు, రైతులకు నచ్చచెప్పి ఉన్న కాడికి యూరియాను అందించే పరిస్థితి ఉందని తెలిపారు.నిబంధనలు పెట్టి అన్నీ అంటగట్టి పీఏసీఎస్ వద్దకు శనివారం ఉదయం రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. యూరియా కోసం వరుసగా చెప్పులు, ఇటుకలు పెట్టి యూరియా కోసం పడిగాపులు కాశారు. క్యూలో నిలిచి అలసిపోయిన తర్వాత చెప్పులను వరుస క్రమంలో ఉంచారు. గంటల తరబడి వేచి ఉండడంతో నీరసించి పక్కనే ఉన్న చెట్ల కింద కొద్దిసేపు సేదతీరారు.

# విద్యార్థులకు సరిపడా నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్న ఎమ్మెల్యే జీఎస్సార్**
**విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించిన ఎమ్మెల్యే**
**గణపురం మోడల్ స్కూల్, కళాశాల, బీసీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్**
**బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే**
**మోడల్ స్కూల్, బీసీ బాలికల వసతి గృహాల్లో ఆహార పదార్థాలను పరిశీలించిన ఎమ్మెల్యే**
**విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఆలస్యంగా పెట్టడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**









**గణపురం ప్రతినిధి ఆగస్టు 24(పీపుల్స్ న్యూస్):**విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. (ఆదివారం) భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాల బీసీ బాలికల వసతి గృహాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాలకు ఎమ్మెల్యే చేరుకున్నారు. అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో మంచినీటి కొరకు ఒక ఆర్వో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ కావాలని విద్యార్థులు అడగ్గా, వెంటనే సదరు గుత్తేదారుతో ఫోన్ లో మాట్లాడి వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధం గా, వర్షానికి గ్రౌండ్లో నీరు నిలుస్తుందని, హాస్టల్లో ఫ్లోరింగ్ దెబ్బతిన్నదని విద్యార్థులు ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో, ఎమ్మెల్యే ఈడబ్ల్యూఐడిసి ఏఈ కి ఫోన్ చేసి అవసరమైన ఎస్టిమేషన్లను రేపటికల్లా తయారుచేసి వెంటనే పనులను ప్రారంభించాలని సూచించారు. కస్తూర్బా గాంధీ ఇంటర్మీడియట్ బిల్డింగ్ శిథిలావస్థలో ఉందని, కొత్త భవనం కావాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేలను కోరారు. అనంతరం చికెన్ ఇతర సరుకులను ఆలస్యంగా సప్లై చేసిన సదరు కాంట్రాక్టర్ పై చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో సౌకర్యాలు, అల్పాహారం, భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీసీ బాలికల వసతి గృహం వరకు ఎమ్మెల్యే నడుచుకుంటూ వెళ్లారు. అక్కడ వంటశాలలో వండుతున్న ఆహార పదార్థాలను ఎమ్మెల్యే పరిశీలించి, వంటలను రుచి చూశారు. అనంతరం అక్కడ ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈరోజు విద్యార్థులకు వడ్డించే బగారా రైస్ లో కొన్ని పదార్థాలు కలపకపోవడంతో ఎమ్మెల్యే వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ ఆల్ ఇన్ వన్ పుస్తకాలు కావాలని ఎమ్మెల్యేను అడిగారు. వెంటనే సంబంధిత అధికారులకు ఆ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు.

**గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే...**

గణపురం మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యేకు వైద్యాధికారిణి డాక్టర్ అనూష స్వాగతం పలికారు. ఎమ్మెల్యే హాస్పిటల్ లోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మరింత చేరువగా నాణ్యమైన సేవలు అందించడానికి ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలను, మాత, శిశు సంరక్షణ సేవలు, కుటుంబ నియంత్రణ, సాధారణ ప్రసవాల పట్ల అవగాహన పెంచుతూ, ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను పెంచాలని వైద్యాధికారిణిని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పెండింగ్ లో ఉన్న పనులను వైద్యాధికారిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా, పెండింగ్ పనులకు సంబంధించి ఎస్టిమేట్స్ ను తయారు చేసుకుని రావాలని సంబంధిత శాఖ డీఈ ని ఎమ్మెల్యే ఫోన్లో కోరారు.

# విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై నిర్లక్ష్యం వహించిన వారిపై వెంటనే వేటు వేసిన జిల్లా కలెక్టర్

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వెల్లువెత్తుతున్న ప్రజల అభినందనలు**
**-గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యంపై ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవు**
**-కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాల పల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (పీపుల్స్ న్యూస్):** విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై బాధ్యతరాహిత్యంతో నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థులు త్రాగే మంచినీటిలో పురుగుల మందు కలిపి. .కలుషిత నీరు ఇచ్చిన ఘటనతో పాటు విద్యార్థులను భయపెట్టడం, శారీరక దాడి చేయడంలాంటి తీవ్రమైన ఆరోపణలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలోని ముగ్గురు ఉపాధ్యాయులు హెచ్ సూర్యకిరణ్ సీఆర్టీ, బి వేణు సీఆర్టీ, పి రాజేందర్ సీఆర్టీ మరియు సిహెచ్, రాజేశ్వరి అసిస్టెంట్ కుక్ లను విధుల నుంచి తొలగించారు. అలాగే ఇటీవలే మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల గ్రామంలో గల కేజీబీవీ పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థినీలు అస్వస్థతకు గురికాగా ఆ సంఘటనలో ఇప్పటికే నలుగురు వంట మనుషులను తొలగించగా..రెండు రోజుల క్రితం ఆహారం కలుషితమైందన్న అంశంపై తాజాగా పర్యవేక్షణ లో విఫలమైన ఎస్ఓ బి శైలజ, విధుల్లో నిర్లక్ష్యం, అధికారుల సూచనలను పట్టించుకోకపోయిన పీఈటి శ్రావణీలపై కూడా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వేటువేసి చర్యలు తీసుకొని వారిని ఉద్యోగం నుండి టెర్మినేట్ చేస్తూ..ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయమై ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా సంబంధిత అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్లో విద్యార్థుల ఆహారం, త్రాగునీరు నాణ్యతలలో నిర్లక్ష్యం వహించినందుకే వారిపై ఈ వేటు వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం కొర్కిశాల కేజీబీవీ తాత్కాలిక ఇంచార్జి ఎస్ఓగా సిఆర్టీ ఫిజిక్స్ ఏ ప్రియాంకను నియమించారు. విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా వ్యవహరించిన వారి పట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, భవిష్యత్తులో కూడా ఎవరు నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు.

## ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 24, (పీపుల్స్ న్యూస్ ) :** గాజులరామారం సర్కిల్ సూరారం డివిజన్ పరిధిలోని విశ్వకర్మ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ నందు సూరారం మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి సౌజన్యంతో వాతావరణ ప్రభావం దృష్ట్యా కాలనీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విశ్వకర్మ కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి కోరిక మేరకు వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో 60 మంది చిన్నపిల్లలు, 150 మంది పెద్దవాళ్ళు మొత్తం దాదాపుగా 210 మందికి బీపీ, షుగర్ , ఎత్తు, టెంపరేచర్, బరువు, మహిళలకు ఎగ్జామినేషన్ చెకప్ చేసి వారికి తగిన మందులు కూడా ఉచితంగా అందజేశారు. అవసరం అయిన ఫ్యామిలీ వారికి ఉచితముగా హెల్త్ కార్డు ఇచ్చి దాని ద్వారా ట్రీట్మెంట్, ఆపరేషన్లు కూడా ఉచితముగా చేస్తాం అని డాక్టర్ల బృందం తెలిపారు. ఈ క్యాంపులో స్త్రీ సంబంధిత వ్యాధుల డాక్టర్ల బృందం , చిన్న పిల్లల డాక్టర్ల బృందం క్యాంప్ ఆర్గనైజర్లు, నర్సింగ్ సిబ్బంది, ఫార్మసీ సిబ్బంది విశ్వకర్మ కాలనీ నాయకులు , యువకులు కాలనీవాసులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఘనంగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 24, (పీపుల్స్ న్యూస్ ) :** గాజుల రామారం డివిజన్ పరిధి ఆదర్శ్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయం 15వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, అమ్మవారి కృపాకటాక్షలతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సూలముల గోపాల్, ప్రధాన కార్యదర్శి టీ.శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి కె . సాగర్ రావు, సభ్యులు కృష్ణ, చారి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, తెలంగాణ సాయి, శేషా చారి, నగేష్, శివ నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను అభివృద్ధి పరుస్తాం

**బిఆర్ఎస్ ఎల్పీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 24, (పీపుల్స్ న్యూస్ ) :** రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను అభివృద్ధి పరుస్తామని బిఆర్ఎస్ ఎల్పీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం డివిజన్ రాజీవ్ గృహకల్ప ఇళ్ల సముదాయ వాసులు ఆదివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి రాజీవ్ గృహకల్ప సముదాయంలో ప్రార్థనా మందిరాల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఇప్పటికే అనేక సౌకర్యాలను కల్పించామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. అనంతరం ప్రార్థనా మందిరాల నిర్మాణానికి అనువైన స్థలాలను కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల అసోసియేషన్ సభ్యులు షేక్ సాజిద్, వేణు సాదుల, నాయుడు, ఖయూమ్, రెహమాన్, మోహన్ రెడ్డి, అంజద్, కృష్ణ, మున్నా, షఫీ, ప్రమీల, లక్ష్మి, చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ మండలంలోని గణపతి నవరాత్రులు నిర్వహించు భక్తులు తప్పక పోలీస్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలి



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 24( పీపుల్స్ న్యూస్):** వెంకటాపూర్ మండలం లోని గణపతి నవరాత్రులు నిర్వహించే ప్రతి ఊరిలో ఎన్ని విగ్రహాలు ఉన్న అట్టి ఉత్సవాలు నిర్వహిచే భక్తులు తప్పకుండ ముందుగా పోలీస్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలి వెంకటాపూర్ ఎస్సైచల్ల రాజు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలి అని తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ముందస్తు సమాచారం కోసం పోర్టల్ ఏర్పాటు చేసి దానికి అనుగుణంగా ఎలాంటి అవంచనియ సంఘటనలు జరగకుండా బందొబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున దిగువన ఇవ్వబడిన పోర్టల్ నందు తప్పకుండ అందరూ నమోదు చేసుకోవాలి అని తెలిపినారు. ఇట్టి పోర్టల్ లింక్ ను సంబంధిత వి పి ఓ లు మీయొక్క విల్లెజ్ వాట్సాప్ గ్రూప్ నందు షేర్ చేయడం జరుగుతుంది అని తెలిపి అందరూ ఎన్రోల్మెంట్ చేసుకొని సహకరించాలని కోరడం జరిగింది అట్టి పోర్టల్ లో విగ్రం యొక్క ఎత్తు, నిమజ్జనం తేదీ, నిమజ్జన స్థలం, కమిటీ సభ్యుల వివరాలు,మొదలగు వివరాలు నమోదు చేయాలి

## వికలాంగులు , చేయూత పెన్షన్ దారుల సన్నాహాక సదస్సును విజయవంతం చేయాలి

**జిల్లా ఇంచార్జ్ తిప్పరపు లక్ష్మణ్ మాదిగ.**



**కూకట్ పల్లి, ఆగస్టు 24, (పీపుల్స్ న్యూస్ ) :** మూసాపేట్ లో సోమవారం జరిగే కుత్బుల్లాపూర్ , కూకట్ పల్లి నియోజకవర్గాల వికలాంగులు , చేయూత పెన్షన్ దారుల సన్నాహాక సదస్సును విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జ్ తిప్పరపు లక్ష్మణ్ మాదిగ అన్నారు. ఆదివారం మూసాపేట్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే పెన్షన్లు పెంచాలన్నారు. వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు , వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, ,అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ టౌన్ లో చేయూత పెన్షన్ దారుల సన్నాహాక మహాసభను నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నారన్నారు.

## పాలమూరు జిల్లా బిడ్డ జాతీయ నేతగా ఎదగడం గర్వకారణం




**హైదరాబాద్, ఆగస్టు 24:** ఎక్కడ రాజీ పడని సిద్ధాంతాలతో రాజకీయాల్లో ఎదిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆదివారం హిమయత్ నగర్‌లోని సీపీఐ కార్యాలయం ముఖ్దుం భవన్‌లో సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పేదలు, బహుజనుల కోసం పోరాడిన నేత సురవరం సుధాకర్ రెడ్డి అని పేర్కొన్నారు.విద్యార్థి నేత నుంచి జాతీయ స్థాయి నేతగా ఆయన ఎదిగిన తీరును ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. పాలమూరు జిల్లా బిడ్డ జాతీయ నేతగా ఎదగడం గర్వకారణమన్నారు. అధికారం ఉన్నా.. లేకున్నా ఆయన ఎప్పుడూ తన సిద్ధాంతాలను వీడలేదని చెప్పారు. పలువురు మంత్రులు, వివిధ పార్టీల ఎమ్మెల్యేలతోపాటు వామపక్ష నేతలు.. సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు.సురవరంకు ఘనంగా కేటీఆర్ నివాళి..సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి లేని లోటు పూడ్చ లేనిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి.. ఆయనకు ఘనంగా కేటీఆర్ నివాళులుర్పించారు. అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నో విప్లవ ఉద్యమాలు, ప్రజా ఉద్యమాలతోపాటు తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర వహించడం ద్వారా తనకుంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని వివరించారు.పెద్దలు సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి ఉద్యమాల నుంచి రాష్ట్ర స్థాయికి.. అక్కడి నుంచి జాతీయ స్థాయి వరకు ఆయన ఎదిగారని గుర్తు చేశారు. ఆయన మరణం.. తమకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని చెప్పారు. ప్రజా సమస్యల పట్ల ఆయన క్రియాశీలకంగా పని చేశారంటూ ఆయన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఒక ప్రత్యేక గుర్తింపు ఇక తెలంగాణ ఉద్యమం సమయంలో జాతీయ స్థాయిలో సురవరం గారితో తనకు కలిసి పనిచేసే అవకాశం కలిగిందని తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులు అర్పించిన వారిలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్‌తోపాటు మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నేతల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుంది కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్:** హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ నగర వృద్ధి అతలాకుతలమైందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అక్రమంగా కట్టిన ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా అని ప్రశ్నించారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా, పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ హైడ్రా తన ఇల్లు కూల్చివేస్తుందన్న భయంతో ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పని చేస్తుందని ఆరోపించారు. పేదవాళ్ల కడుపు కొట్టడం, బిల్డర్లను బెదిరించడం, ఆర్ఆర్ టాక్స్ పేరుతో వసూళ్లు చేస్తున్నారని ప్రధానమంత్రి స్వయంగా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలన వర్సెస్ కాంగ్రెస్ 20 నెలల పాలనబీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎన్నడూ రియల్ ఎస్టేట్‌లో నాయకులు వేలు పెట్టలేదని, కబ్జాలు, గూండాగిరి చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కానీ 20 నెలల్లోనే హైడ్రా పేరుతో కాంగ్రెస్ నాయకులు అరాచకం సృష్టించారని దుయ్యబట్టారు. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా పట్టించుకోకుండా పేదల ఇళ్లు కూల్చివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్లలో రెండు లక్షల 85 వేల కోట్ల అప్పు చేస్తే, రేవంత్ రెడ్డి 20 నెలల్లోనే రెండు లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు. కేసీఆర్ ఆ అప్పుతో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అత్యాధునిక ఆసుపత్రులు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు కట్టారని, కానీ రేవంత్ ఒక్క కొత్త బ్రిడ్జి కానీ, మోరీ కానీ కట్టిండా అని ప్రశ్నించారు. కేసీఆర్ 70 లక్షల మంది రైతు ఖాతాల్లో 70 వేల కోట్లు వేస్తే, రెండు లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ ఏం చేశారని నిలదీశారు. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ ప్రభుత్వం 2000 చేస్తే, రేవంత్ ఏం చేసిండని అడిగారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కేటీఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపుల్లో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు. హైదరాబాద్‌ను కులం, మతం, ప్రాంతం పేరు మీద రాజకీయాలు చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయతీ లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపించామని అన్నారు. హిందూ ఆడబిడ్డలకు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండుగలకు ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్‌ను కేసీఆర్ మార్చారని, అందుకే 2023లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కాంగ్రెస్‌కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లు వేశారని అన్నారు.

## త్వరలో ఆ పని కూడా చేయబోతున్నాం హైడ్రా కమిషనర్ కీలక కామెంట్స్



**హైదరాబాద్:** నగరంలోని చెరువుల వద్ద ఉన్న బోరు బావుల నీటిలో పాదరసం, కాడ్మియం వంటి హానికర రసాయనాలు ఉన్నాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కలుషిత నీటితో పండిస్తున్న ఆహార ధాన్యాలలో క్యాన్సర్ కారకాలు ఉన్నాయని జాతీయ పోషకాహార సంస్థ గుర్తించిందని ఆయన తెలిపారు. శనివారం బషీర్‌బాగ్‌లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం "మీట్ ది ప్రెస్" కార్యక్రమంలో రంగనాథ్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్తు తరాలకు వందేళ్ల పాటు ఎలాంటి సమస్యలు లేకుండా ఉండేందుకు హైడ్రా సంస్థ కృషి చేస్తోందని ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్పష్టమైన వైఖరి ఉందని చెప్పారు. త్వరలోనే హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయబోతున్నామని రంగనాథ్ వెల్లడించారు. హైడ్రా ఏర్పాటైన తొలి రెండు నెలల్లో చేపట్టిన కూల్చివేతల విషయంలో కొన్ని పొరపాట్లు జరిగాయని రంగనాథ్ అంగీకరించారు. భూ యజమానులకు మాత్రమే నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేపట్టామన్నారు. దీనివల్ల అద్దెకు ఉంటున్న వారు నష్టపోయారని తెలిపారు. ప్రస్తుతం అద్దెదారులకు కూడా నోటీసులు ఇచ్చి, ఖాళీ చేసేందుకు తగిన సమయం ఇస్తున్నామని హైడ్రా కమిషనర్ వివరించారు.హైదరాబాద్ నగరంలో వాతావరణ మార్పులు వేగంగా జరుగుతున్నాయని, వాతావరణ అంచనాల్లో కచ్చితత్వం పెరగాలంటే మరిన్ని ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అమీర్‌పేటలోని అంబేద్కర్‌నగర్ బస్తీలో ముంపు సమస్యను తగ్గించడానికి చర్యలు తీసుకుంటు న్నామని వెల్లడించారు. పాతబస్తీలోని సల్కం చెరువులో నిర్మించిన ఫాతిమా కాలేజీ అయినా, మేడ్చల్ జిల్లాలోని మల్లారెడ్డి కాలేజీ, పల్లా రాజేశ్వర్‌రెడ్డి కాలేజీలైనా హైడ్రాకు సమానమేనని, ఎఫ్టీఎల్ (పూర్తి ట్యాంకు స్థాయి) నిబంధనలు అందరికీ ఒకేలా వర్తిస్తాయని చెప్పారు. నాలాల హద్దులను శాస్త్రీయ పద్ధతిలో నిర్ధారించి, వాటికి నోటిఫికేషన్ కూడా ఇస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు.

## అన్నం పెట్టే రైతు అడుక్కునే స్థాయికి కాంగ్రెస్ పాలనలో మళ్లీ పాత రోజులు : ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**శివ్వంపేట, ఆగస్టు 24 :** దేశానికి అన్నం పెట్టే రైతును అడుక్కునే స్థాయికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుస్తుందని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం మండల కేంద్రమైన శివ్వంపేటలో మబ్బుల నుంచి యూరియా కోసం ఇటుకలు, చెప్పులు క్యూలైన్‌లో పెట్టి అనేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడారు. రైతులతో అక్కడే నర్సాపూర్, తూప్రాన్ ప్రధాన రహదారిపై ధర్నాకు ఉపక్రమించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మార్పు రావాలి అంటూ ప్రచారం చేసి తీరా పాత రోజులలోకి నెట్టి వేసిందన్నారు. ప్రభుత్వం వద్ద ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్ల రైతులు పంటలు కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి పంటలు వేసుకుంటే యూరియా సరఫరా లేక పనులన్నీ మానుకొని రోడ్డు ఎక్కాల్సిన దుస్థితి నెలకొందన్నారు.ఒక్క రైతుకు ఒక్క యూరియా సంచి ఇస్తే పంట దిగుబడి ఏవిధంగా వస్తుందని అన్నారు. రైతులు ఎన్ని అవస్థలు పడుతున్నా కనీస వసతులు మంచినీరు సైతం ఇచ్చేవారు కరువయ్యారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు సరైన సమయానికి ఎరువులు యూరియాను అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేక కేంద్ర ప్రభుత్వం మీద నెట్టి వేయడం, బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం మీద నెట్టివేయడం వారికి పరిపాటిగా మారిపోయింద న్నారు. అంతకు ముందు అధికారులతో మాట్లాడి మరో రెండు లోడ్ల యూరి యాను అందుబాటులోకి తీసుకురావాలని లేని పక్షంలో యూరి యా వచ్చేవరకు రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణ గౌడ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, రైతులు ఉన్నారు.

## అనుచితంగా ప్రవర్తించి హతమయ్యాడు

**- ధనుంజయ హత్య కేసును ఛేదించిన పోలీసులు**



**ధర్మవరం(అనంతపురం):** తన భార్యతో అనుచితంగా ప్రవర్తిస్తున్నందుకే మెకానిక్ ధనుంజయను వరుసకు సోదరుడైన శివయ్య హత్య చేశాడని పోలీసులు గుర్తించారు. పట్టణంలోని ఎల్‌పీ సర్కిల్‌లో ఈ నెల 21వ తేదీ రాత్రి జరిగిన మెకానిక్ పాళ్యం ధనుంజయ హత్య జరిగింది. ఈ కేసులో నిందితుడు శివయ్యను అరెస్టు చేశామని డీఎస్పీ హేమంత్‌కుమార్ తెలిపారు. వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో శనివారం రాత్రి విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలు తెలిపారు. కేతిరెడ్డి కాలనీ ఎల్–2లో పాళ్యం శివయ్య, ఎల్–3లో అతని పిన్ని కుమారుడు పాళ్యం ధనుంజయ నివాసం ఉంటున్నారు. వీరిద్దరూ స్నేహంగా ఉంటూ మద్యం సేవించేవారు. శివయ్య భార్యతో ధనుంజయ చెడుగా ప్రవర్తించేవాడు. దీంతో శివయ్య మందలించాడు. అయినా అతనిలో మార్పురాలేదు. దీంతో శివయ్య కక్ష పెంచుకుని పథకం ప్రకారం ఈ నెల 21వతేదీ అర్ధరాత్రి ఎల్‌పీ సర్కిల్‌లో బ్రిడ్జి కింద ధనుంజయను సిమెంట్ ఇటుకతో బాది చంపేశాడు. నిందితుడిని సీఐ నాగేంద్రప్రసాద్, ఎస్ఐ కేతన్న, హెడ్ కానిస్టేబుళ్లు అప్పస్వామి, శివశంకర్, కానిస్టేబుళ్లు రాజప్ప, షాకీర్, బయన్న, సుధీర్‌కుమార్, రాజన్న శనివారం అరెస్టు చేశారని డీఎస్పీ తెలిపారు.

## కొనసాగుతున్న కృష్ణమ్మ పరవళ్లు శ్రీశైలం ప్రాజెక్టు 10 గేట్లు ఎత్తివేత



**శ్రీశైలం:** ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జలాశయం 10 స్పిల్‌వే గేట్లను 18 అడుగుల మేర ఎత్తి 4,18,060 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 4,71,386 క్యూసెక్కులు కాగా, ఔట్ ఫ్లో 5,05,150 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 21,775 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 881.50 అడుగుల మేర నీరుఉంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 196.11 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

## నందమూరి బాలకృష్ణకు అరుదైన గౌరవం.



**అమరావతి,** గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ అరుదైన ఘనతను సాధించారు. భారతీయ సినిమా చరిత్రలో హీరోగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నందమూరి బాలకృష్ణను లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్ గుర్తింపుతో సత్కరించింది. భారతీయ చలనచిత్ర చరిత్రలో ఇలాంటి గౌరవం పొందిన మొట్టమొదటి నటుడిగా బాలకృష్ణ రికార్డుల కెక్కాడు. ఇక ఈ అసాధారణమైన విజయాన్ని పురస్కరించుకుని ఆగస్టు 30న హైదరాబాద్‌లో ఒక భారీ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఐదు దశాబ్దాల పాటు సినీ పరిశ్రమలో బాలకృష్ణ సాధించిన విజయాలను ఈ సందర్భంగా వేడుకగా జరుపుకోనున్నారు. బాలకృష్ణ , చిత్ర పరిశ్రమలోని ప్రముఖులు ఈ అరుదైన ఘనతపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సరైన సమయంలో రాజకీయాల్లోకి వస్తా.. నారా రోహిత్ కీలక వ్యాఖ్యలు



**అమరావతి,** నారా రోహిత్ పొలిటికల్ ఎంట్రీపై ఇటీవల ఏపీ రాజకీయాల్లో చర్చ జరుగుతోంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఆయన రాజకీయాల్లోకి వస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే నారా రోహిత్ స్పందించారు. తాను పొలిటికల్ ఫ్యామిలీ నుంచి వచ్చానని ఆయన గుర్తుచేశారు. సరైన సమయంలోనే రాజకీయాల్లోకి వస్తానని స్పష్టం చేశారు. నారా రోహిత్ నటించిన సుందరకాండ సినిమా ఈ నెల 27వ తేదీన విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా సుందరకాండ టీమ్ ఇవాళ తిరుపతిలో పర్యటించింది. ఈ సందర్భంగా పొలిటికల్ ఎంట్రీపై మీడియా అడిగిన ప్రశ్నకు నారా రోహిత్ సమాధానమిచ్చారు. సరైన సమయంలో తన పొలిటికల్ ఎంట్రీ ఉంటుందని బదులిచ్చారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంకా ఏపీలో ఉద్యోగ అవకాశాలు రావాల్సి ఉందని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యలపైనా నారా రోహిత్‌ను మీడియా ప్రశ్నించగా.. దాన్ని దాటవేశారు. ఎన్టీఆర్ ఆడియో లీక్ వ్యవహారం గురించి నాకు తెలియదంటూ చెప్పుకొచ్చారు. ఇక సుందరకాండ సినిమా గురించి నారా రోహిత్ చెబుతూ.. ఈ సినిమాలో లవర్ బాయ్‌గా నటించానని తెలిపారు. ఈ సినిమాతో హీరోయిన్ శ్రీదేవి రీఎంట్రీ ఇస్తుందని.. ఆమె నటన అందరికీ నచ్చుతుందని ధీమా వ్యక్తం చేశారు

## తిరుపతి వెళ్లే విమానంలో సాంకేతిక లోపం మూడుసార్లు టేకాఫ్ అయ్యి




**తిరుపతి:** హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లాల్సిన విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయల్దేరిన అలయన్స్ ఎయిర్‌లైన్స్ విమానం టెక్నికల్ ఇష్యూ కారణంగా టేకాఫ్ అయిన కొద్దిసేపటికే మళ్లీ ల్యాండ్ అయ్యింది. ఇలా ఒక్కటి కాదు.. వరుసగా మూడు సార్లు జరగడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి అలయన్స్ ఎయిర్‌లైన్స్ విమానం టేకాఫ్ అయిన వెంటనే ఏదో సాంకేతిక లోపం ఉన్నట్లుగా పైలట్ గమనించాడు. వెంటనే అప్రమత్తమైన పైలట్ మళ్లీ ల్యాండ్ చేశారు. అలా వరుసగా మూడుసార్లు ప్రయత్నించినప్పటికీ సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దీంతో అరగంటకు పైగా విమానం రన్‌వేపైనే చక్కర్లు కొట్టింది. చివరకు సాంకేతిక లోపం కారణంగా విమానాన్ని టేకాఫ్ చేయలేకపోతున్నామని ఎయిర్‌లైన్స్ సిబ్బంది అనౌన్స్ చేశారు. ఆ సమయంలో విమానంలో దాదాపు 37 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ హఠాత్పరిణామంతో వారంతా కంగారు పడిపోయారు. అయితే ప్రయాణికుల భద్రతకు ఎటువంటి ప్రమాదం లేదని ఎయిర్‌లైన్స్ అధికారులు నమ్మకం కల్పించారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# విశాఖపట్నంలో సేనతో సేనాని కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల



**విశాఖపట్నం, ఆగస్టు 24:** కూటమి ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా చేసుకుని ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని జనసేన పార్టీ కేడర్‌కు ఆ పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. విశాఖపట్నం వేదికగా సేనతో సేనాని పేరిట కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ఆగస్టు 28 నుంచి 30వ తేదీ వరకు.. అంటే మూడు రోజుల పాటు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొంటారన్నారు. ఆదివారం విశాఖపట్నంలో సేనతో సేనాని కార్యక్రమం పోస్టర్‌ను ఆ పార్టీ నేతలతో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ విడుదల చేశారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. తొలి రోజు.. అంటే 28 న జనసేన లేజిస్లేటివ్ పార్టీ సమావేశం జరుగుతుందని చెప్పారు. ఆ రోజు మధ్యాహ్నం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఆగస్ట్ 29న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు పార్లమెంట్ నియోజక వర్గాల వారిగా చర్చ ఉంటుందని వివరించారు. ఈ సమావేశాల్లో ముఖ్యంగా.. పర్యావరణం, మహిళా బాధ్యత, రక్షిత మంచినీటి పథకం, ఉపాధి కల్పన తదితర అంశాలపై చర్చలుంటాయన్నారు. ఏడాది నుంచి అందించిన సుపరిపాలన మీద సైతం చర్చిస్తామన్నారు. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వ పాలనలో పార్టీ శ్రేణులతో గడిపే సమయం లేకపోవడంతో ఈ కార్యక్రమంతో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పవన్ కళ్యాణ్ కలిసి ఉంటారన్నారు. ఇక ఆగస్టు 30వ తేదీన ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో.. జనసేన మహా సభ మధ్యాహ్నం 1 గంట నుంచి ప్రారంభమౌతుందని తెలిపారు. ఆ రోజు సాయంత్రం 6.00 గంటలకు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రసంగిస్తారని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిని బాధ్యతతో ముందుకు తీసుకుని వెళ్లాలని జనసేన పార్టీ ఆలోచిస్తోందన్నారు.

## అక్టోబర్ 2 కల్లా రాష్ట్రంలో లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగిస్తాం: మంత్రి నారాయణ



**మచిలీపట్నం, కృష్ణా జిల్లా:** సీఎం చంద్రబాబు ఆదేశాల ప్రకారం అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగిస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి నారాయణఅన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పూర్తిగా శుభ్రంగా మార్చేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని ఆయన తెలియజేశారు. మచిలీపట్నంలోని లెగసీ వేస్ట్ డంపింగ్ యార్డును పరిశీలించిన మంత్రి.. చెత్తను బయో మైనింగ్ చేస్తున్న విధానం గురించి మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అప్పుతో పాటు చెత్తను వదిలి వెళ్లారు..గత ప్రభుత్వం అప్పులతో పాటు 85 లక్షల టన్నుల చెత్త కూడా వదిలి వెళ్ళిపోయిందని మంత్రి నారాయణ విమర్శించారు. చెత్త పన్ను వేసినా చెత్తను మాత్రం తొలగించని చెత్త ప్రభుత్వం వైసీపీదని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి 85 లక్షల లెగసీ వేస్ట్ ఉందని.. ఇప్పటివరకూ 72 లక్షల టన్నుల చెత్తను తొలగించగా మరో 13 లక్షల టన్నుల చెత్త మిగిలి ఉందని అన్నారు. మచిలీపట్నం లో మొత్తం 42 వేల టన్నుల చెత్తకు గాను 19 వేల టన్నులు పూర్తిగా తొలగించామని వెల్లడించారు. మచిలీపట్నంలో అదనంగా మెషీన్లు ఏర్పాటు చేసి త్వరితగతిన చెత్త తొలగించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. పక్కా ప్రణాళికతో ఉన్నాంనిత్యం రాష్ట్రంలో 7,500 టన్నుల ఘన వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. వీటి నిర్వహణ కోసం ప్రభుత్వం వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఇక ద్రవ వ్యర్థాల నిర్వహణ కోసం వచ్చే రెండు సంవత్సరాల్లో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు నిర్మించనున్నట్టు తెలిపారు. వ్యర్థాల నిర్వహణపై పక్కా కార్యాచరణతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని వివరించారు. చెత్త నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 'స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలనే లక్ష్యంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్టు నారాయణ స్పష్టం చేశారు.

# చంద్రబాబులో భయం మొదలైంది అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు



**అమరావతి:** ఏపీలో ఇప్పటికిప్పుడు ఎన్నికలొస్తే చంద్రబాబు నాయుడు చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు తెలిపారు. కేవలం 15 నెలల కాలంలోనే జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారనే సంకేతాలు వచ్చాయని పేర్కొన్నారు. జగన్ అధికారంలోకి వస్తాడని ప్రజలకు అర్థమై ందని.. అందుకే చంద్రబాబు భయపడుతున్నారని తెలిపారు. చంద్రబాబు పెద్దాపురం స్పీచ్‌లో ఇదే కనిపించిందని వ్యాఖ్యా నించారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే చంద్రబాబు చిత్తుచి త్తుగా ఓడిపోతారని తెలిపారు. చంద్రబాబులో భయం మొదలై ందని.. భూత వైద్యుడిని సంప్రదిస్తే ధైర్యం వస్తుందని అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు. రాజమండ్రిలో అంబటి మీడియాతో మాట్లాడుతూ.. ఈసారి ఎన్నికలు జరిగితే కూటమి ఓడిపోతు ందని చంద్రబాబుకు అర్థమైందని అన్నారు. సింగపూర్‌లోని ఇన్వెస్టర్లకు కూడా ఇది అర్థమైందని చెప్పారు. ఆ భయంతోనే చంద్రబాబు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే అని ఆయన స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు ఈ దుస్థితికి పడిపోయిందంటే దానికి కారణం చంద్రబాబే అని ఆరోపించాఉ. చంద్రబాబు దుర్మార్గం కారణంగానే పోలవరం ప్రాజెక్టు ఆలస్యమైందని చెప్పారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడి చంద్రబాబు ఈ ప్రాజెక్టు చేపట్టారని.. కాపర్ డ్యామ్ నిర్మాణం పూర్తి చేయకుండా డయాఫ్రమ్ వాల్ నిర్మాణం చేపట్టారని వివరించారు. అందువల్లే డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నదని స్పష్టం చేశారు. కానీ ఈ నెపాన్ని జగన్‌పై నెట్టడానికి చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కట్టుకథలు చెప్పి ప్రజలను మోసం చేయడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా చంద్రబాబు తన తీరు మార్చుకుని సక్రమ పరిపాలన చేయాలని అంబటి రాంబాబు హితవు పలికారు. సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయ్యిందని పెద్దాపురం సభలో చంద్రబాబు అన్నారని గుర్తుచేశారు. సూపర్ సిక్స్ ఏ విధంగా సక్సెస్ అయ్యిందో చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సులో తిరుపతి, శ్రీశైలం, అన్నవరం వెళ్లవచ్చని చంద్రబాబు చెప్పారని.. డైరెక్ట్‌గా ఎలా వెళ్లవచ్చో సమాధానం చెప్పాలని అన్నారు. చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే అని నిర్ధారణ అయ్యిందని అన్నారు. 14 నెలలకే ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఆత్మవిశ్వాసం కోల్పోయారని అన్నారు.

# అనంతపురంలో మళ్లీ హైటెన్షన్ ఎమ్మెల్యే దగ్గుబాటి క్యాంప్ ఆఫీసు ముట్టడించిన జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్



**అనంతపురం :** జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యల దుమారం ఇంకా కొనసాగుతోంది. ఎమ్మెల్యే వచ్చి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎన్టీఆర్ ఫ్యాన్స్ డిమాండ్ చేస్తూ ఆయన నివాసం, క్యాంప్ ఆఫీసును ముట్టడించేందుకు యత్నించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఫ్యాన్స్‌ను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు వద్ద హైటెన్షన్ నెలకొంది. వార్ 2 చిత్రం రిలీజ్ సమయంలో దగ్గుబాటి ప్రసాద్ అనుచితంగా మాట్లాడిన ఒక ఆడియో క్లిప్ వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్.. దగ్గుబాటి ప్రసాద్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 48 గంటల గడువునిస్తూ ఒక అల్టిమేటం కూడా జారీ చేశారు. ఆ గడువు ముగియడంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. ఆదివారం ఉదయం అనంతపురంలోని టీటీడీ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించారు. ఎన్టీఆర్ అభిమానులు వచ్చారన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఫ్యాన్స్‌ను అడ్డుకునేందుకు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు వెళ్లే మార్గంలో భారీ బందోబస్తు కల్పించారు. బారికేడ్లు, చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ఆ భద్రతను దాటుకుంటూ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముట్టడికి ఎన్టీఆర్ అభిమానులు బయల్దేరారు. వారిని అడ్డుకున్న పోలీసులు పర్మిషన్ లేదని చెప్పడంతో ఎన్టీఆర్ అభిమానులు నిరసన తెలిపారు. ఈ క్రమంలో పోలీసులు, ఎన్టీఆర్ ఫ్యాన్స్ మధ్య వాగ్వాదం నెలకొంది. దీంతో పలువురు అభిమానులను అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్యే బయటకొచ్చి, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎమ్మెల్యే పదవికి దగ్గుబాటి ప్రసాద్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# 1500 కోట్ల విలువైన టీటీడీ భూమిని టూరిజం శాఖకు ఎలా ఇస్తారు బీఆర్‌నాయుడిని ప్రశ్నించిన భూమన



**అమరావతి,:** టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో తిరుమలలో భూ ఆక్రమణలు జరుగుతున్నాయని మాజీ చైర్మన్ భూమన కరు ణాకర్ రెడ్డి ఆరోపించారు. దేవుడి భూమిని రక్షించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడికి లేదా అని ప్రశ్నించారు. తిరుపతిలో భూమన మీడియాతో మాట్లాడుతూ.. భూ ఆక్రమ ణలపై బీఆర్ నాయుడు, చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలిపిరి రోడ్డులోని రూ.1500 కోట్లకుపైగా విలువ చేసే 25 ఎకరాల టీటీడీ భూమిని టూరిజం శాఖకు ఎలా కేటాయిస్తారని భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు. ఆలయానికి సంబంధించిన భూమిని టూరిజానికి ఇవ్వడం నేరమని.. ఆలయ భూములను పర్యాటకానికి కట్టబెట్టడంపై టీటీడీ బోర్డు మీటింగ్‌లో తాము అభ్యంతరాలు తెలిపామని తెలిపారు. కానీ తమ అభ్యంతరాలను తిరస్కరించారని మండిపడ్డారు. అత్యంత విలువైన భూమి అన్యాక్రాంతం అవుతోందని.. దేవుడి భూమిని రక్షించాల్సిన బాధ్యత చంద్రబాబుకు లేదా అని ఆయన ప్రశ్నించారు. టీటీడీ భూమిని టూరిజం శాఖకు ఎందుకు ఇస్తున్నారని భూమన ప్రశ్నించారు. టీటీడీ చరిత్రలో ఎన్నడూ ఇలా జరగలేదని తెలిపారు. వాణిజ్య అవసరాల కోసం దేవుడి భూమిని వాడుకుంటారా అని మండిపడ్డారు. అత్యంత పవిత్రమైన టీటీడీ ల్యాండ్‌ను టూరిజానికి ఇవ్వడమేంటని.. మరెక్కడైనా ఉన్న ప్రభుత్వ భూమిని టూరిజానికి ఇవ్వొచ్చు కదా అని ప్రశ్నించారు. అరవిందో హాస్పిటల్, టాటా క్యాన్సర్ ఆస్పత్రి మధ్యలో ఉన్న రూ.1500 కోట్ల విలువైన 20 ఎకరాల స్థలాన్ని ఒబెరాయ్ హోటల్‌కు ఇవ్వాలని చూస్తున్నారని ఆరోపించారు. తిరుపతి రూరల్, రేణిగుంట, చంద్రగిరి మండలంలో రెవెన్యూ భూమి ఇవ్వొచ్చు కదా అని సూచించారు

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# 'స్పీకర్ పదవి గౌరవాన్ని పెంచే దిశగా కృషి చేయాలి': అమిత్ షా

**న్యూఢిల్లీ, ఆగస్టు 24 :** స్పీకర్ పదవి గౌరవాన్ని, ఆ గౌరవాన్ని కాపాడుకోవడంలోని ప్రాముఖ్యతను కేంద్ర హోం మంత్రి అమిత్ షా విశదీకరించారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు రెండూ సభ నియమాల ప్రకారం కచ్చితంగా సభా కార్యకలాపాలు జరిగేలా చూసుకోవాలని అమిత్ షా నొక్కి చెప్పారు. ఢిల్లీ శాసనసభలో రెండు రోజుల అఖిల భారత స్పీకర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇవాళ కేంద్ర మంత్రి అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. చారిత్రాత్మకంగా, తమ గౌరవాన్ని కోల్పోయిన అసెంబ్లీలు 'భయంకరమైన పరిణామాలను' ఎదుర్కొన్నాయని కూడా ఈ సందర్భంగా అమిత్ షా హెచ్చరించారు.స్పీకర్ పదవి గౌరవాన్నిపెంచడానికి నాయకులు కృషి చేసేలా ఈ అఖిల భారత స్పీకర్ల సమావేశం అవకాశాన్ని కల్పిస్తుందని అమిత్ షా అన్నారు. 'స్పీకర్ పదవి గౌరవాన్ని పెంచే దిశగా మనమందరం కృషి చేయడానికి ఇది ఒక అవకాశం. మన దేశ ప్రజల సమస్యలను లేవనెత్తడానికి నిష్పాక్షిక వేదికను అందించడానికి మనం పరితపించాలి. సభల్లో ప్రభుత్వం, ప్రతిపక్షాలు నిష్పాక్షిక వాదన చేయాలి. సభ పనితీరు.. సంబంధిత సభ నియమాల ప్రకారం జరిగేలా చూసుకోవాలి. మన దేశ సుదీర్ఘ చరిత్రలో, అసెంబ్లీలు తమ గౌరవాన్ని కోల్పోయినప్పుడల్లా, మనం భయంకరమైన పరిణామాలను ఎదుర్కోవలసి వచ్చింది' అని కేంద్ర మంత్రి అన్నారు.కేంద్ర అసెంబ్లీ స్పీకర్గా విఠల్భాయ్ పటేల్ ఎన్నికై వందేళ్లు అయిన సందర్భంగా ఆమహనీయుడిని అమిత్ షా స్మరించుకున్నారు. శతాబ్ది ఉత్సవాల విశిష్టతను అమిత్ షా నొక్కి చెప్పారు. పటేల్ ఆగస్టు 24, 1925న కేంద్ర



శాసనసభ అధ్యక్షుడిగా (స్పీకర్) నియమితులయ్యారు. అంతేకాదు, కేంద్ర శాసనసభ స్పీకర్ పదవిని నిర్వహించిన మొదటి భారతీయుడు విఠల్భాయ్ పటేల్ అని అమిత్ షా అన్నారు.దేశ శాసనసభ చరిత్ర ప్రారంభమైన రోజు. అది ప్రారంభమైన సభలోనే మనం కూడా ఉన్నాం. ఈ రోజున గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు విఠల్భాయ్ పటేల్ కేంద్ర అసెంబ్లీ స్పీకర్గా మారడంతో అది ప్రారంభమైంది. నేడు, దేశ శాసనసభలను నడిపే అందరు స్పీకర్లు, డిప్యూటీ స్పీకర్లు, శాసనమండలి చైర్మన్, డిప్యూటీ చైర్మన్ ఇక్కడ ఉన్నారు. కావున, ఒక విధంగా, స్వర్ణ చరిత్రను సృష్టించిన, స్వర్ణ భవిష్యత్తు కోసం పనిచేస్తున్న మొత్తం శాసన వ్యవస్థ ఇవాళ ఈ చారిత్రాత్మక సభలో ఉంది.' అని అమిత్ షా అన్నారు.విఠల్భాయ్ పటేల్ కేంద్ర అసెంబ్లీ స్పీకర్గా ఎన్నికై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ రోజు మనమందరం సమావేశమయ్యామని.. ఇది మనందరికీ గర్వకారణమని అమిత్ షా స్పీకర్ల ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. విఠల్భాయ్ పటేల్ గురించి మాట్లాడేటప్పుడు, గుజరాత్ ప్రజలు గర్వంగా చెప్పుకుంటారు.. రాష్ట్రం ఇద్దరు సోదరులైన సర్దార్ వల్లభాయ్ పటేల్ను అందించిందని ఘనంగా చెప్పుకుంటారు.దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీతో కలిసి పగలు, రాత్రి పనిచేసిన వల్లభాయ్, ఇంకా భారతదేశ శాసన సంప్రదాయాలకు పునాది వేసి, నేటి ప్రజాస్వామ్యం పనిచేయడానికి వీలు కల్పించిన విఠల్భాయ్ పటేల్ను గుజరాత్ రాష్ట్రం ఇచ్చిందని అమిత్ షా అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రసంగించే ముందు కేంద్ర మంత్రి షా.. భారతదేశపు మొట్టమొదటి కేంద్ర శాసనసభ స్పీకర్ అయిన విఠల్భాయ్ పటేల్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. 1919 భారత ప్రభుత్వ చట్టం ద్వారా స్థాపించబడిన బ్రిటిష్ ఇండియా ద్విసభ శాసనసభలోని దిగువ సభ అయిన సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి స్పీకర్ గా విఠల్ భాయ్ పటేల్ పనిచేశారు.

# భూసేకరణ సెగలు మాజీ ముఖ్యమంత్రి గృహ నిర్బంధం



**రాంచీ:** ప్రభుత్వ ఆసుపత్రి కోసం భూసేకరణకు వ్యతిరేకంగా గిరిజన సంస్థలు నిరసనలకు పిలుపునివ్వడంతో జారా?ండ్ మాజీ ముఖ్య మంత్రి చంపయి సోరెన్ ను ఆదివారంనాడు గృహనిర్బంధం లో ఉంచారు. రాంచీకి వెళు తుండగా మార్గమధ్యంలోనే చంపయి సోరెన్ కుమారుడు బాబూలాల్ సోరెన్, అతని మద్దతుదారులను కూడా నిర్బంధంలోకి తీసుకున్నారు. గిరిజన సంస్థల నిరసనల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ముందస్తు జాగ్రత్తగా చంపయి సోరెన్ను హౌస్ అరెస్టు చేసినట్టు రాంచీ సిటీ డీఎస్పీ కేవీ రామన్ తెలిపారు.రాంచీలో భారీ భద్రతగిరిజన సంస్థల నిరసనలను దృష్టిలో ఉంచకుని రాంచీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. వ్యూహాత్మక ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీనికి ముందు చంపయి సోరెన్ మీడియా సమావేశంలో జేఎంఎం ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గిరిజను భూములను ప్రభుత్వం ఆక్రమించుకుంటోందని ఆరోపించారు. రాంచీ నగ్రీ ఏరియాలో రూ.1000 కోట్లతో రిమ్స్-2 ఆసుపత్రి కోసం బలవంతంగా గిరిజనుల భూములు లాక్కున్నారని, వారికి పరిహారం కానీ, భూములు ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడం కానీ జరగలేదని చెప్పారు. తాము ఆసుపత్రి ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదనీ, రాంచీలో నిరుపయోగంగా ఎన్నో ఎక్కరాల భూములున్నాయని, అక్కడ ఆసుపత్రి కట్టవచ్చని అన్నారు.

# రాహుల్కి ముద్దు పెట్టిన యువకుడు చితక్కొట్టిన సిబ్బంది

**పాట్నా,:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఓట్ చోర్ యాత్రలో కీలక ఘటన చోటు చేసుకుంది. బైక్ నడుపుతున్న రాహుల్ గాంధీకి ఒక యవకుడు ఆకస్మాత్తుగా వచ్చి ముద్దు పెట్టాడు. ఈ ఉహించని పరిణామంతో.. రాహుల్ గాంధీతోపాటు ఆయన భద్రత సిబ్బంది ఒక్కసారిగా షాక్కు గురయ్యారు. భద్రతా సిబ్బంది వెంటనే తేరుకుని.. ఆ ముద్దు పెట్టిన వ్యక్తిని గట్టిగా పక్కకు లాగి.. రెండు కొట్టారు. అయితే యువకుడు ముద్దు పెట్టినా.. రాహుల్ గాంధీ మాత్రం తన బైక్ను ఆపకుండా ముందుకు సాగిపోయారు.ఈ ఘటన ఆదివారం పుర్ణియా జిల్లాలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఓట్ చోర్ యాత్ర పేరుతో రాహుల్ గాంధీ బిహార్లో యాత్ర చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది. ఆ క్రమంలో ఈ యాత్రకు విధుల్లో భాగంగా భద్రత కల్పిస్తున్న పోలీసులతోపాటు ప్రజలు సైతం



తీవ్రంగా గాయపడుతున్నారు.ఆగస్టు 16వ తేదీన ప్రారంభమైన ఈ యాత్ర.. సెప్టెంబర్ 1వ తేదీన పాట్నాలో ముగియనుంది. బిహార్ అసెంబ్లీకి మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. అలాంటి వేళ.. ఆ రాష్ట్రంలో లక్షలాది ఓట్లు గల్లంతు కావడమే కాకుండా.. భారీగా నకిలీ ఓట్లు.. ఓటర్ల జాబితాలో వచ్చి చేరాయంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఎన్నికల సంఘంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం సైతం స్పందించింది. మీరు చేసిన ఆరోపణలపై అఫిడవిట్ ఇవ్వాలని.. లేకుంటే క్షమాపణలు చెప్పాలంటూ రాహుల్ గాంధీకి ఎన్నికల సంఘం సూచించింది.

# బిహార్ ఓటర్ల జాబితాలో ఇద్దరు పాకిస్థానీలు



**పాట్నా:** బిహార్ ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ విపక్షాలు తీవ్ర విమర్శల నేపథ్యంలో ఓటర్ల జాబితాలో ఇద్దరు పాకిస్థానీ మహిళలకు ఓటరు కార్డులు జారీ అయినట్టు తాజాగా వెలుగుచూసింది. ఇమ్రానా ఖానమ్ అలియాస్ ఇమ్రానా ఖాటూన్, ఫిర్దోషియా ఖానమ్ అనే ఇద్దరు మహిళలకు ఇటీవల ఓటర్ కార్డులు జారీ అయ్యాయి. దీనిపై కేంద్ర హోం చర్యలకు దిగింది. వారి పేర్లను వెంటనే తొలగించాలని యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై జిల్లా మెజిస్ట్రేట్ వెంటనే తక్షణ ఆదేశాలు ఇవ్వడంతో ఓటర్ల జాబితా నుంచి ఇద్దరు పాకిస్థానీ మహిళల పేర్లు తొలగించే ప్రక్రియ ప్రారంభమైంది.'నిర్దిష్ట సమాచారం మేరకు ఓటర్ల జాబితాలో ఇద్దరు పాక్ మహిళల పేర్లు కనిపించాయి. వెరిఫికేషన్ తర్వాత ఫామ్-7ను పూర్తి చేసి వారి పేర్లు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. హోం మంత్రిత్వ శాఖ నుంచి మాకు ఈ మేరకు ఆదేశాలు వచ్చాయి' అని భాగల్పూర్ డీఎం డాక్టర్ నావల్ కిషోర్ చౌదరి తెలిపారు. అయితే ఈ కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు ఆయన వెల్లడించలేదు.హోం మంత్రిత్వ శాఖ విచారణ ప్రకారం, ఇమ్రానా ఖానమ్ అలియాస్ ఇమ్రానా ఖాటూన్, ఫిర్దోషియా ఖానమ్లకు ఓటర్ కార్డులు జారీ అయ్యాయి. ఫిర్దోషియా 1956లో మూడు నెలల వీసాపై, ఇమ్రాన్ మూడేళ్ల వీసాపై భారత్కు వచ్చారు. భాగల్పూరు జిల్లాలోని భికన్పూర్లో స్థిరపడ్డారు. ప్రస్తుతం ఈ ఇద్దరు మహిళలు వయోవృద్ధులు కావడంతో సరైన సమాచారం కూడా ఇవ్వలేకుండా ఉన్నారని తెలుస్తోంది. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించాలని హోంశాఖ ఆదేశాలతో ప్రారంభించి, నోటీసులు పంపినట్టు అధికారులు తెలిపారు.

# మాతో ఎవరూ సరితూగరు

**- అమిత్ షాకు మంత్రి కేఎన్ నెహ్రూ చురక**

**చెన్నై:** డీఎంకేతో సరితూగగల పార్టీ ఏదీ లేదని రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రి కేఎన్ నెహ్రూ కేంద్ర మంత్రి అమిత్ షాను ఉద్దేశించి పేర్కొన్నారు. తిరునల్వేలిలో శుక్రవారం సాయంత్రం జరిగిన బీజేపీ బూత్ కమిటీల సమావేశంలో అవినీతిని ప్రోత్సహిస్తున్న డీఎంకే ప్రభుత్వాన్ని వేళ్లతో సహా పీకి పారేద్దామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు.ఈ నేపథ్యంలో, తిరునల్వేలిలో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ అప్పావుతో కలసి పాల్గొన్న మంత్రి కేఎన్ నెహ్రూ మాటాడుతూ... వేళ్లతో సహా పీకి పారేసేందుకు డీఎంకే చెట్టు కాదని, కోట్లాది మంది ప్రజల మద్దతుతో నాలుగేళ్లకు పైగా సుపరిపాలన



అందిస్తుందన్నారు. 15 ఏళ్లుగా తమకు గిట్టని పార్టీల ప్రభుత్వాలను వేళ్లతో పీకేయడమే బీజేపీ పని అని, డీఎంకే గురించి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను పట్టించుకోబోమన్నారు. అన్నాడీఎంకే-బీజేపీ కూటమిలో ఇంకా స్పష్టత రాలేదని, ఇప్పటికి మూడు సార్లు రాష్ట్రానికి వచ్చిన అమిత్ షా ప్రతి సభలో, సంకీర్ణ ప్రభుత్వమేనని చెబుతున్నారే కానీ, అది ఏ పార్టీ నేతృత్వంలో ఉందో చెప్పకుండా దాటవేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎంజీఆర్లాగే సీఎం స్టాలిన్కు కూడా మహిళల ఆదరణ పెరుగుతోందని, అందువల్ల వచ్చే ఏడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే మెజార్టీ స్థానాల్లో విజయం సాధించి అధికారం కాపాడుకుంటుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీజేపీ-రాహుల్గాంధీ నాటకాన్ని నమ్మొద్దు బీహార్ ఓటర్లకు ప్రశాంత్ కిషోర్ హెచ్చరిక



**బీహార్:** ఓటర్ల ను ప్రతిపక్ష కాంగ్రెస్ అధికార బీజేపీ పార్టీలు తప్పుదోవ పట్టిస్తున్నాయని ఎన్నికల వ్యూహకర్త, జన్ సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ విమర్శించారు. ఆ రెండు పార్టీలు ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలను వదిలేసి 'ఓట్ చోరీ పైనే పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయని మండిపడ్డారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆర్జేడీ సూచనల ప్రకారమే నడుచుకుంటున్నారని, బీహారీల సమస్యలపై మాత్రం ఆయన దృష్టి పెట్టడంలేదని ప్రశాంత్ కిషోర్ ఆరోపించారు. ఎన్నికల వేళ రాహుల్ గాంధీని ప్రధాని నరేంద్ర మోదీ, ప్రధాని నరేంద్ర మోదీని రాహుల్ గాంధీ పరస్పరం విమర్శించుకుంటున్నారని ప్రశాంత్ కిషోర్ చెప్పారు. అదంతా ఆ రెండు పార్టీలు ఆడుతున్న నాటకమని, ఆ నాటకం ఉచ్చులో మీరు పడొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు.పేదరికం, నిరుద్యోగం, వలసలు, సరైన విద్యా సౌకర్యాలు లేకపోవడం లాంటివి బీహార్లో అసలైన సమస్యలని, ప్రధాన పార్టీలు ఈ సమస్యలను గాలికి వదిలేశాయని ప్రశాంత్ కిశోర్ విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే పార్టీలకు ప్రత్యామ్నాయంగా తాను 'జన్ సూరజ్ పార్టీ' ని స్థాపించానని చెప్పారు.

# కేంద్రమా ఇది న్యాయమా

**చెన్నై:** కేంద్ర రాష్ట్రాల మధ్య సన్నిహిత సంబంధాలను పెంపొందించేదిశగా ఎన్నో కమిటీలు ఏర్పాటైనా కేంద్రం రాష్ట్రాల హక్కులను హరించివేయడమే పనిగా పెట్టుకుందని, జీఎస్టీ ద్వారా ఎక్కువగా ఆదాయం ఇచ్చే రాష్ట్రాలకు సరిపడా నిధులను విడుదల చేయకుండా ముప్పుతిప్పలు పెట్టడం భావ్యమేనా అని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మండిపడ్డారు. కొత్త చట్టాలు తీసుకొచ్చి, రాష్ట్రాల హక్కులన్నింటినీ గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉండే రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తోందని ఆరోపించారు.చేపాక్లోని కలైవానర్ అరంగంలో కేంద్ర, రాష్ట్రాల సంబంధాలపై శనివారం జరిగిన జాతీయ సదస్సులో పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం ప్రత్యేక వెబ్సైట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించకూడదనే స్ఫూర్తితో 50 యేళ్ళలో సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన సంఘటనలను అధ్యయనం చేసి, అవసరమైన రాజ్యాంగ సవరణలు చేయడానికి కేంద్ర రాష్ట్రాల మధ్య సన్నిహిత సంబంధాలను పెంపొందించే దిశగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఉన్నత



స్థాయి కమిటీని తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. 1983లో కర్ణాటకలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం తర్వాత అప్పటి కేంద్రం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సర్కారియా నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేసిందని, ఆ కమిషన్ రాష్ట్రాలకు మరిన్ని అధికారులు కల్పించేలా తగని సిఫారసులు చేయలేదని తాను భావిస్తున్నట్లు చెప్పారు. ఆ తర్వాత ఏర్పాటైన జస్టిస్ పుంఛీ కమిషన్ కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించే వారినే గవర్నర్లుగా నియమించాలని సిఫారసు చేసిందని, ఇలా వరుసగా కమిటీలు చేసిన ప్రతిపాదనలు అమలుకు నోచుకోకపోగా కేంద్రం కొత్త చట్టాలు తీసుకువచ్చి రాష్ట్రాల హక్కులను హరించి వేస్తోందని స్టాలిన్ ఆరోపించారు. ద్రవిడ ఉద్యమనేతలు పిట్టి త్యాగరాయర్, డాక్టర్ నటేశన్, డాక్టర్ టీఎం నాయర్ ఉద్యమాల ద్వారా రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని ఏర్పాటు చేశారని, వందేళ్లుగా రాష్ట్రంలో రిజర్వేషన్ల విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ద్రావిడ సిద్ధాంతాల రూపకర్తలైన పెరియార్, అన్నాదురై, కరుణానిధి కూడా సమానత్వం, మహిళా హక్కుల సాధనకోసమే పోరాడారని చెప్పారు.సర్వహక్కులను హస్తగతం చేసుకున్న కేంద్రం రక్తపీడనంతో ఉండగా, రాష్ట్రాలు రక్తహీనతతో బాధపడుతున్నాయని అభివర్ణించడం సమంజసంగా ఉంటుందన్నారు. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో సుపరిపాలనను అందిస్తున్నామని, ఆర్థికపరంగా పురోభివృద్ధి చెందుతున్న ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలపై ఇతర రాష్ట్రాలు దృష్టిసారిస్తున్నాయని, రాష్ట్రాలు స్వయం ప్రతిపత్తి కలిగి ఉండాలన్నదే తమ ఆశయమన్నారు. నాలుగేళ్లుగా కేంద్రం ఎన్నిరకాలుగా ఇబ్బందులు పెట్టినా రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ద్రావిడ తరహా సుపరిపాలన అందిస్తున్నామన్నారు.

# ఓటమికి తప్పుడు సాకులు చెప్పొద్దు రాజ్ఠాక్రేకు సీఎం క్లాస్



**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను మహారాష్ట్ర నవనిర్మాణ సేన చీఫ్ రాజ్ ఠాక్రే సమర్థించడంపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తప్పుపట్టారు. ఎన్నికల వైఫల్యంపై నిజమైన కారణాలను అన్వేషించకుండా తన మద్దతుదారులను ఠాక్రే తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు.'వాళ్లు తమను తాము స్వాంతన పరుచుకునేందుకు, ఎన్నికల్లో నెగ్గిఉండేవాళ్లమంటూ కార్యకర్తలకు చెప్పే ప్రయత్నాలు చేస్తున్నారు. ఓటమికి కుట్ర జరిగిందంటూ చెప్పుకోవడం ద్వారా కార్యకర్తలు చెదిరిపోకుండా చూడాలనుకు ంటున్నారు' అని ఫడ్నవిస్ అన్నారు. అబద్ధాలు చెప్పడం, ప్రజలను అవమానించడం మాననంత కాలం వాళ్లు ఎన్నికల్లో గెలవలేరని పేర్కొన్నారు.రాజ్ఠాక్రే ఏమన్నారు?రాహుల్ గాంధీ వివాదాస్పద 'ఓట్ చోరీ' ఆరోపణలను పుణేలో శనివారంనాడు జరిగిన పార్టీ సమావేశంలో రాజ్ఠాక్రే సమర్థించారు. ఎన్నికల్లో అవకతవకలు కొత్త అంశమేమీ కాదని, 2016-17లో కూడా ఇలాంటి ఆందోళనలే వ్యక్తమయ్యాయని అన్నారు. 2014 నుంచి ఎన్నికల అవకతవకలు, అక్రమాలతోనే ప్రభుత్వాలు ఏర్పడ్డాయని ఆరోపించారు.ఆ రెండూ చేయని రాహుల్బీజేపీ ఎన్నికల్లో గెలవడానికి ఎన్నికల కమిషన్ సహకరిస్తోందని రాహుల్ గాంధీ ఇటీవల జరిపిన మీడియా సమావేశంలో విమర్శించారు. కర్ణాటకలోని మహదేవపుర నియోజకవర్గంలో అవకతలు జరగడాన్ని ప్రస్తావిస్తూ, ఓటర్ల జాబితాలో లక్షలకు పైగా నకిలీ ఓట్లు చేర్చారని అన్నారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది. తన ఆరోపణలపై రాహుల్ అఫిడవిట్ సమర్పించాలని, అలా కానీ పక్షంలో బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. అయితే రాహుల్ ఇంతవరకూ ఆ రెండూ చేయలేదు. ఓట్ చోరీ కొనసాగిస్తూ బిహార్లో 'ఓటర్ అధికార్ యాత్ర'ను నిర్వహిస్తున్నారు.

# టారిఫ్లతో అమెరికాకు ఎంత ప్రయోజనం కలుగుతుందంటే

**అమెరికా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విధింపుతో ప్రపంచ వాణిజ్యం అస్తవ్యస్తంగా మారిపోయింది. తమపై కూడా ధరాభారం పెరుగుతుందన్న భయం అమెరికా ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో టారిఫ్ల ద్వారా అమెరికాకు కలిగే ప్రయోజనం గురించి అక్కడి చట్టసభల ఆధ్వర్యంలో ఓ అధ్యయనం జరిగింది. దీనికి సంబంధించిన విషయాలను శుక్రవారం విడుదల చేశారు.అమెరికా కాంగ్రెస్ బడ్జెట్ ఆఫీస్ అంచనా ప్రకారం, ట్రంప్ సుంకాలు ఇలాగే కొనసాగితే వచ్చే పదేళ్లల్లో విత్తలోటు సుమారు 3.3 ట్రిలియన్ డాలర్ల మేర తగ్గే అవకాశం ఉంది. అంతేకాకుండా, ప్రభుత్వం చెల్లించాల్సిన వడ్డీల్లో కూడా 0.7 ట్రిలియన్ డాలర్ల మేర కోత పడుతుంది. అయితే, సుంకాలు ఇదే స్థాయిలో కొనసాగే అవకాశాలు కూడా తక్కువని బడ్జెట్ ఆఫీసు అధికారులు అభిప్రాయపడుతున్నారు. వివిధ దేశాలతో అమెరికా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటుండటంతో సుంకాలు తగ్గుతాయని చెబుతున్నారు.అమెరికా ట్రెజరీ లెక్కల ప్రకారం, ప్రస్తుతం



ప్రభుత్వంపై మొత్తం అప్పుల భారం 37.18 ట్రిలియన్ డాలర్లు. ఏటా ఈ అప్పుల బెడద పెరుగుతూనే ఉంది. మరోవైపు, ఆదాయానికి మించి ఖర్చులు పెట్టడం మినహా అమెరికా ప్రభుత్వం ముందు మరో ప్రత్యామ్నాయం లేదు.ఈ నేపథ్యంలో అధిక ఖర్చులకు చట్టసభలు ప్రభుత్వానికి అనుమతిస్తూనే ఉన్నాయి. ఫలితంగా అప్పుల భారం అంతకంతకూ పెరుగు తోంది. ఈసారి ఖర్చులకు సంబంధించిన డెడ్లైన్ సెప్టెంబర్లో ఉంది. అప్పటికి అమెరికా కాంగ్రెస్ అదనపు ఖర్చులకు అనుమ తించని పక్షంలో ప్రభుత్వ మొత్తం షట్ డౌట్ అయ్యే ప్రమాదం ది.ప్రస్తుతం అమెరికా ఇతర దేశాలపై విధిస్తున్న సగటు సుంకం 16.7 శాతంగా ఉంది. జులైలో ఇది 15.1 శాతంగా ఉండేది. ఇప్పటివరకూ సుంకాల రూపంలో అమెరికా ఖజానాకు 26 బిలియన్ డాలర్లు చేరాయని ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ అంచనా వేసింది. గతేడాదితో పోలిస్తే ఇది అనేక రెట్లు ఎక్కువని తేల్చింది.

# లయన్స్ క్లబ్ మఖ్తల్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ..



**నారాయణపేట జిల్లా:**లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో శనివారం స్థానిక పడమటి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో అన్న ప్రసాద వితరణ చేపట్టినట్లు లయన్స్ క్లబ్ మక్తల్ అధ్యక్షుడు సత్య ఆంజనేయులు తెలిపారు. లయన్ శరణప్ప మనుమరాలు, గీతా అంబ్రెష్ ల కూతురు శ్రీనిక మొదటి పుట్టినరోజు పురస్కరించుకొని ఆలయ ఆవరణలో సుమారు 350 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతు న్నట్లు సత్య ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ ప్రసాద్, కోశాధి, కారి ఆడెం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, సీనియర్ సభ్యులు డాక్టర్ శ్రీరామ్, ఎ.రవి కుమార్, కోళ్ల వెంకటేష్, కర్ని స్వామి, సుకన్య శేఖర్, కట్టా వెంకటేష్, పాపిరెడ్డి, రవికుమార్ గౌడ్, వాకిటి రమేష్, రాజేష్ గౌడ్, స్థానికులు గూడూరు అజయ్ , పాల్గొన్నారు.

# యూరియా దొరకకుండా బీజేపీ బిఆర్ స్ పార్టీ ల కుట్రలు

**కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు పులి గోపాల్ ఆరోపణలు**



**ములుగు తేదీ, 25/08/2025 :**బీజేపీ బిఆర్ స్ పార్టీ లు యూరియా విషయం లో డ్రామా లు ఆడుతున్నాయి అని ములుగు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులి గోపాల్ ఆరోపించారు యూరియా ఇవ్వాల్సిన కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం తో రాష్ట్రము లోని బిఆర్ స్ పార్టీ కుమ్మక్కు అయి ప్రజా ప్రభుత్వంని బదనాం చేయాలి అని చూస్తున్నా య్ అని ఈ విషయం మన రైతులు అందరు గ్రహించి బీజేపీ బిఆర్ స్ నాయకులను నిలదీ యాలి అని మన ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక ఏదో ఒకల ఇబ్బంది చేసి పైశాచిక అనందం పొందాలని చూస్తున్న బీజేపీ బిఆర్ స్ పార్టీ లకు రైతులే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు

# అయ్యవారిపల్లి రోడ్డుకు మరమ్మతులు

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో రోడ్డుకు మరమత్తులు చేయించిన బీఆర్ఎస్ నేత భీమారం వీరేశం సంతోషం వ్యక్తం చేసిన గ్రామాల ప్రజలు**







**షాద్ నగర్ ఆగస్ట్ 24 :**ఇటీవల కాలంలో భారీ వర్షాలకు కోతకు గురైన అయ్యవారిపల్లి వాగు రోడు ను మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సహకారంతో బీఆర్ఎస్ నాయకుడు భీమారం వీరేశం మరమత్తులు చేయించారు. టిప్పర్ల ద్వారా మట్టిని తరలించి రోడ్డును చదును చేశారు. వాహనాల రాకపోకలకు అనువుగా రోడ్డును బాగు చేసి గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. కోతకు గురైన రోడ్డును స్వచ్ఛందంగా, సొంత నిధులతో బీఆర్ఎస్ నేతలు రోడ్డును బాగు చేయడం పట్ల అయ్యవారిపల్లి, చించోడు, భీమారం, దేపల్లి, ఉప్పరిగడ్డ తదితర గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# జైపాల్ రెడ్డికి 15 వేలు ఆర్థిక సాయం

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య**



**షాద్ నగర్ ఆగస్ట్24:** జడ్చర్లకు చెందిన జైపాల్ రెడ్డి అనే వ్యక్తి కాంకెన్ వాటర్ ప్యూరిఫైయర్ లో పనిచేస్తూ, మిషిన్లు తీసుకొని ట్రైన్ ఎక్కుతుండగా కాలి జారి సందులో పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతని రెండు కాళ్లు విరిగిపోయాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య గారు చలించి పోయి, జైపాల్ రెడ్డికి తన వంతు సహాయంగా ?15,000 ఆర్థిక సాయం అందజేశారు.

# పీర్యా నాయక్ అంతిమయాత్రలో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు





**కేసముద్రం,:**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ సబ్ స్టేషన్ తండాకి చెందిన బానోత్ పీర్యా నాయక్ మర ణించగా వారి మరి అంతేనా యాత్రలో పాల్గొని పార్థివ దేహాన్ని సందర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకు లు చిలువేరు సమ్మయ్య గౌడ్..అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ వెంట మునికుంట్ల కన్నయ్య, వాంకుడోత్ బిలియా, గుగులోతు సురేష్,నరేష్,రాము, కీర్యా, విజయ్,వాంకుడోత్ రాజా నాయక్,రమేష్, మలిచెట్టి సురేష్ బుజ్జి, సరోజ పద్మ పాల్గొన్నారు

# శ్రీయుత గౌరవనీయులైన కాంగ్రెస్ పార్టి జిల్లా అధ్యక్షులు నారాయణపేట గార్కి

**విషయం:-కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయుట గురించి.**

**నారాయణపేట జిల్లా:**అయ్యా తమరితో చేయు మనవి ఏమనగా మేము అనగా మక్తల్ నియోజకవర్గంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులం గత 10 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేసినాము. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మరియు మక్తల్ నియోజకవర్గ MLAగెలుపు కొరకై అసెంబ్లీ ఎన్నికల్లో మరియు పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పని చేసినాము అయినప్పటికి... ప్రస్తుత మక్తల్ నియోజికవర్గ గౌరవ మంత్రి గారు గ్రామ స్తాయి నాయకులకు కార్యకర్తలకు సరైన గౌరవం కూడ ఇవ్వడం లేనందున మేమందరము మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి మరియు కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేయుచున్నాము. కావున మాయొక్క



రాజీనామ పత్రాన్ని స్వీకరించి ఆమోదించగలరని తెలియజేస్తున్నాము.

Note: పార్టీ లో ఉన్న అంతర్గత సమస్యలపై పలుమార్లు మక్తల్ నియోజిక వర్గ మంత్రి గారి దృష్టికి, మరియు జిల్లా అద్యక్షులు గారి దృష్టికి తీసుకెల్లిన మాకు న్యాయం జరగలేదు కాబట్టి రాజీనామ సమర్పిస్తున్నాము.

1) పసుల నీరజ్ మాజీ MPTC ఉందేకోడ్ (Advocate)
2) పెదింటి సంధ్య ఆంజినేయులు నర్వ గ్రామ మాజీ సర్పంచ్ గారు
3) సి. లక్ష్మన్ గౌడ్ (ఉందేకోడ్) నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా" కోఆర్డినేటర్
4) మహేష్ కుమార్ గౌడ్.
(పాతర్ చెడ్) మాజీ వార్డు నెంబర్.., యూత్ కాంగ్రెస్ నర్వ మండల వైస్ పెసిడెంట్.
5 ) U. అంజిల్ రెడ్డి రాజుపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు.
6). S.బొజ్జన్న నర్వ మండల నాయకులు.
7). G.గుర్ల పల్లి వెంకటన్న గ్రామ నాయకులు.

# బంచరాయితండాలో ఘనంగా తీజ్ వేడుకలు

**గంగమ్మ ఒడిలో చేరుకున్న తీజ్.**

**కురవి :** బంజారాల సంప్రదాయక ప్రతికైనా తీజ్ పండుగను బంచరాయితండాలో ఆదివారం తండా వాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కురవి మండల కేంద్రంలోని బంచరాయితండాలో తీజ్ ను గంగమ్మ ఒడిలోకి నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు బానోత్ దేవేందర్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బానోత్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ...పండుగ తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయి.తొమ్మిదో రోజు నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ తీజ్ పండుగను పెళ్లి కానీ గిరిజన యువతులు ఘనంగా నిర్వహిస్తారని బంజారాల సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక పండుగ తీజ్ అని అన్నారు.

బోరడి ఝుప్కెరో తీజ్ పండుగ ప్రత్యేక ఘట్టం....

తీజ్ పండుగ లోనే బోరడి ఝుప్కెరో కార్యక్రమం ఒక ప్రత్యేక



ఘట్టం. బోరడి అంటే రేగు మూళ్లని, ఝుప్కెరో అంటే గుచ్చడం అని అర్థం బుట్టల్లో గోధుమలను చెల్లి రోజు సాయంత్రం బోరడి ఝుప్కెరో కార్యక్రమం నిర్వహిస్తారు.

ధమోళి చుర్మో.....

బియ్యం పిండితో రొట్టెలు చేసి బెల్లం ను కలిపి ముద్దను చేసి మేరమా భవాని అమ్మవారికి సమర్పించే కార్యక్రమాన్ని ధమోళి అంటారు.

గాన్ గోర్ పూజా.......

తొమ్మిదో రోజు తమ బంజారా ఆరాధ్య దేవతల ప్రతిరూపాలను మట్టితో చేసి పూజించి వారికి పెళ్లి చేస్తారు. అబ్బాయి ( డోక్ర ) అమ్మాయి ( డోక్రి ) ప్రతి రూపాలను మట్టితో చేసి ఆరాధిస్తారు. పెళ్లి కానీ ఆడపిల్లలు తమను డోక్రిలుగా ఊహించుకుంటారు. పెళ్లి అయితే తమ వంటింటిని వదిలి వెళ్లవలసి వస్తుందని దుఃఖంతో ఏడుస్తారు. వారిని సోదరులు ఓదార్పుతారు. బావ వరుస వారు ఆటపట్టిస్తూ కొంచెం దుఃఖం కొంచెం ఆనందంతో ఈ పండుగ కొనసాగుతుంది. యధావిధిగా తీజ్ కార్యక్రమం తొమ్మిదో రోజున తీజ్ బంజారా లు ఘనంగా పూజించుకుంటారు. తీజ్ నిమర్జనానికి బంధు మిత్రులందరికీ ఆహ్వానిస్తారు. కొత్త బట్టలు ధరించి అత్యంత పవిత్రంగా మేరమా భవాని సేవాభాయ (సేవాలాల్) కు పూజలు నిర్వహిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాదులు గ్రామ పెద్దమనుషులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలను రోడ్లమీద నిలుపవద్దు

## - సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ

**ములుగు తేదీ, 25/08/2025 ఆదివారం:**ములుగు జిల్లా వెంకటాపురం,మంగపేట,వాజేడు మండలాలలో నడుస్తున్న ఇసుక రీచ్ లో నడుస్తున్న లారీలకు ప్రత్యేక పార్కింగ్లు ఏర్పాటు చేయాలని ఏటూరునాగారం అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ గారికి సిపిఎం పార్టీ ములుగు జిల్లా బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఇసుక ర్యాంపు కాంట్రాక్టర్లు లారీలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు కేటాయింపు చేయాలి. లారీల పార్కింగ్ విషయమే ఎస్పీ గారు ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయాలి. ఇసుక లోడింగ్ కు రోజువారి ఒక క్వారీకి 60 లారీలకు మాత్రమే డీడీలు అవకాశం కల్పించాలి విచ్చలవిడి పద్ధతిని అదుపు చేయాలి.ములుగు జిల్లాలో మంగపేట. ఏటూరు నాగారం. వెంకటాపురం. వాజేడు మండలాలలో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్నారు. ఈ ఇసుక ర్యాంపుల నిర్వహణ వలన రోడ్లు గుంతల మయం అవ్వడంతో పాటు రోడ్లన్నీ వాహనాలతో కిక్కిరిసిపోయి రవాణా కు అనేక ఇబ్బందులు అవుతుంది.విద్యార్థులు స్కూలుకు వెళ్లాలన్న, ఉద్యోగస్తులు ఆఫీసుకు వెళ్లాలన్న అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సు హాస్పిటల్స్ కి వెళ్లాలన్న లారీలు రోడ్లమీద నిలుపు దల చేయడంతో దారి లేక నానా అవస్థలు వాహనదారులు పడుతున్నారు ,ఇసుక లోడింగ్కు రోజువారి పరిమితి లేకపోవ దంతో 100 లాది లారీలకు డీడీలు తీసుకొని రోడ్ల మీదికి రావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడవలసి వస్తుంది రోడ్డు మీద ఇరువైపుల లారీలే నిలుపుదల చేయడంతో ప్రజా రవాణాకి అనేక ఆటంకాలు కలుగుతున్నాయి. ఇసుక కాంట్రాక్టర్లు లోడింగుకు వచ్చే లారీలకు పార్కింగ్ స్థలాలు కేటాయించక పోవటం వలన లారీలను ఎక్కడ పడితే అక్కడ రోడ్లమీద అడ్డంగా నిలిపి వేస్తున్నారు. ఇసుక డంపింగ్ కూడా జాతీయ రహదారి, రాష్ట్ర రహదారి పక్కనే ఉండటం వలన లారీలలో లోడింగ్ కూడా రోడ్డు మీదనే పెట్టి లోడ్ చేస్తున్నారు లారీలు అన్ని వరుసక్రమం లో రోడ్డు మీద నిలుపుదల చేస్తున్నారు ఇలా చేయటం వలన వచ్చి పోయే లారీల వలన ప్రజా అవసరాలకు ఇబ్బంది కనుక ఇకనుండైనా ఇసుక దంప్పింగ్ రోడ్డు పక్కన లేకుంట చూడాలి. పార్కింగ్ స్థలాలు ఇసుక కాంట్రాక్టర్లు కేటాయించాలి రోడ్డు మీద ఇసుక లారీలను లేకుండా చర్యలు తీసుకోవాలి పార్కింగ్ విషయంలో జిల్లా spగారి ఆదేశాలను అమలు చేయాలిప్రజలకు ఇబ్బంది లేకుంట చెర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గ్యానం వాసు, ఎండి దావూద్, కొప్పుల రఘుపతి, జిల్లా కమిటీ సభ్యులు తోకల రవి, బి కృష్ణబాబు, దేవయ్య, ఎల్పి ముత్యాలు నాయకులు బి నరేష్, బి స్వామి,నర్సింగరావు,రవితేజ,ధనుష్, తదితరులు పాల్గొన్నారు.





అభినందనలతో... భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ )

# ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలి : సొసైటీ చైర్మన్ దేవళ్ల ప్రసాద్

**జిన్నూరు శివాలయం అభివృద్ధికి పాటుపడతా : చైర్మన్ సత్యనారాయణమూర్తి**
**జిన్నూరు శివాలయం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం**



**పోడూరు, ఆగస్టు - 24 :**ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత కల్పించేలా పండుగలు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిన్నూరు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ దేవళ్ల ప్రసాద్ నూతన పాలవర్గానికి సూచించారు.పోడూరు మండలం జిన్నూరులో కొలువైన శ్రీచెన్నమల్లేశ్వర స్వామి దేవస్థానానికి నూతన పాలకవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్ గా ఆచంట సత్యనారాయణమూర్తి, ట్రస్టీలుగా దొమ్మేటి శ్రీదేవి, బూర్ల శ్రీపద్మ, చెల్లబోయిన సత్యవతి, చొప్పల రాజమణి, చీపురుపల్లి లలిత, నడివింటి రమాదేవి, కుక్కల వరహాలక్ష్మీ నరసింహారావు, ఇంటి శరన్ బాబు, అర్చకులు యోగానందం సాయి శివ సుబ్రహ్మణ్యం కో ఆప్షన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యనిర్వాహణాధికారి ఆదిమూలం వెంకట సత్యనారాయణ పాలకవర్గంతో ప్రమాణం చేయించారు. దేవస్థానం చైర్మన్ చైర్మన్ సత్యనారాయణమూర్తిని, ట్రస్టీలను జిన్నూరు సొసైటీ చైర్మన్ దేవళ్ల ప్రసాద్, మట్టపర్రు నీటి సంఘం అధ్యక్షులు దేవళ్ల శ్రీరామ కోటి మోహన్, ఏఎంసీ వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు, జిన్నూరు నీటి సంఘం అధ్యక్షులు కుక్కల సత్యనారాయణ తదితరులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులుదేవళ్ళ ప్రసాద్ మాట్లాడుతూ ఆలయం అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలన్నారు. ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఆచంట సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చైర్మన్ పదవీ బాధ్యతలను తనకు అప్పగించినందుకు రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కూటమి నాయకులకు, స్థానిక పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెనుమదం ఎంపీటీసీ సభ్యుడు మానేపల్లి శ్రీధర్, వేడంగి ఎంపీటీసీ సభ్యుడు మట్టపర్రు నీటి సంఘం అధ్యక్షులు దేవళ్ల శ్రీరామ కోటి మోహన్, జిన్నూరు



కుక్కల సత్యనారాయణ, టిడిపి గ్రామ అధ్యక్షుడు పెన్మెత్స కాశీ విశ్వనాథరాజు, కార్య దర్శి గిరికి గోపాలకృష్ణ (జీకే), ఉపాధ్యక్షులు రెడ్డి ఆనంద్, మండల యూత్ అధ్యక్షులు జడ్డు సూరి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చొప్పల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచులు యలకల శ్రీనివాస్, గుబ్బల శ్రీరామ్, బూత్ కన్వీనర్లు వల్లూరి ధనుంజయ్, ఆచంట సాయిరాం, గండేటి చంద్రశేఖర్, పార్టీ శ్రీనివాస్, జనసేన మండల అధ్యక్షుడు పితాని వెంకీ, గ్రామ అధ్యక్షుడు చివటం సతీష్, వెడంగిపాలెం జనసేన అధ్యక్షుడు లంకలపల్లి రవీంద్ర ప్రసాద్,జనసేన నీటి సంఘం డైరెక్టర్ దాసరి సూర్యనారాయణ, రియా మైగాపుల పద్మజ దాసరి సూర్యనారాయణ సూర్య నారాయణ, కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.


# రక్తప్రసరణ సాఫీగా సాగాలంటే..!

నడవటం,పరిగెత్తటం లాంటివి రోజూ చేయటం మంచిదే.వ్యాయామాలు చేస్తే శారీరక ఆరోగ్యం కలుగుతుంది. అయితే

యోగాసనాలు వేయటం వల్ల శరీరం స్ట్రెచ్ అయినట్లు అనిపిస్తుంది. ప్రతిరోజూ యోగాస నాలు వేయటం అలవాటు చేసుకుంటే శరీరం లో ఫ్లెక్సిబిలిటీ వస్తుంది. రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. తద్వారా గుండెకు మంచిది.

శరీరం యాక్టివ్‌గా ఉంటుంది.రోజంతా చురుగ్గా ఉంటారు.ముఖ్యంగా ఫేస్‌లో కాంతి కనిపిస్తుంది.

శరీరానికి మంచి ఫిట్‌నెసను ఇస్తుంది యోగా. శరీరం బ్యాలన్స్ అవ్వటం వల్ల కండరాలు



మరింతగా గట్టిపడతాయి.

యోగాసనాలు వేయటం వల్ల ఏకాగ్రత కలుగుతుంది.తలనొప్పులు,వెన్నెముకలాంటి సమస్యలు తగ్గిపోతాయి. నిద్రలేమి లాంటి సమస్యలతో బాధపడేవాళ్లకు యోగా అద్భుతమైన ఔషధంలా పని చేస్తుంది. సాఫీగా నిద్ర కలుగుతుంది. ముఖ్యంగా మానసిక ఒత్తిడి తగ్గిపోతుంది.

డిప్రెషన్ మూడ్ పోతుంది.మెంటల్‌గా స్ట్రాంగ్ కావటం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

యోగా చేసేవారి వయసు కూడా కనపడదు. యంగ్ లుక్‌లో ఉంటారు.దీని వల్ల మరింత ఆనందం కలుగుతుంది. జీవనకాలం పెరుగుతుంది.

యోగాసనాలు వేయటం వల్ల ఎముకల్లో గటదనం వస్తుంది. జీవక్రియ సాఫీగా జరుగుతుంది.ముఖ్యంగా మహిళ శారీరక,మానసిక సమస్యలు చాలా వరకు తగ్గుతాయి. వ్యాధినిరోధక శక్తి కూడా కలుగుతుంది.

నిపుణుల పర్యవేక్షణలో యోగా చేయటం ఉత్తమం. అప్పుడే మంచి ఫలితాలొస్తాయి.

# టిప్పు సుల్తాన్ మనసు మార్చిన 'మధురంతేశ్వర' గణేశుడు!

## ఒక్కసారి దర్శిస్తే చాలు పెళ్లి పక్కా!

హిందూ సంప్రదాయం ప్రకారం వినాయకుని పూజించకుండా ఏ పనిని మొదలు పెట్టరు. విఘ్నాలను పోగొట్టే వినాయకుని ఆలయాలు దేశవ్యాప్తంగా ఎన్నో ఉన్నాయి. స్వయంభువుగా గణపతి కొలువైన మధురంతేశ్వర సిద్ధి వినాయకుని ఆలయ విశేషాలను ఈ కథనంలో తెలుసుకుందాం.

**రోజురోజుకు పెరిగే మధురంతేశ్వర సిద్ధి వినాయకుడు**

వినాయకుని విశిష్ట ఆలయాల్లో కేరళ కాసర్ గోడ్ జిల్లా మద్దూర్‌లోని మధురంతేశ్వర సిద్ధి వినాయక ఆలయం ఒకటి. మధుర వాహిని నదీతీరంలో ప్రకృతి రమణీయత మధ్య కొలువు దీరిన ఈ గణపతి దర్శనానికి దేశం నలుమూలల నుంచి భక్తులు బారులు తీరుతారు.ఈ ఆలయంలో గణపతి రోజురోజుకు పెరుగుతాడని అంటారు. ఒకానొక సమయంలో ఆలయంలోని గర్భగుడి దక్షిణ గోడపై ఒక బాలుడు గణపతి చిత్రాన్ని గీశాడు. రోజురోజుకూ ఆ చిత్రం పెరుగుతూ ఉండడం వల్ల ఈ గణపతిని "బొడ్డజ్జ" లేదా "బొడ్డ గణేశుడు" అని వ్యవహరిస్తారు.

**పరమశివుడు ప్రధాన దైవం**

మధురు ఆలయంలో ప్రధాన దైవం పరమశివుడు.ఈ ఆలయంలో కొలువైన వినాయకుడు మధురంతేశ్వర స్వామిగా పూజలందుకుంటాడు గర్భగుడిలో గజముఖుని ప్రక్కనే జగన్మాత పార్వతీదేవి కూడా కొలువై కుమారుడితో సమానంగా నిత్య పూజలు అభిషేకాలు అందుకుంటుంది.

**మిగిలిన వాటికంటే భిన్నంగా**

మద్దూరు మహాగణపతి ఆలయం మిగతా ఆలయాలు కంటే భిన్నంగా కనిపిస్తుంది మూడు చుట్టులుగా ఉన్న ప్రాకారం రూపంలో నెలకొన్న



ఈ ఆలయం ఏనుగు వెనక భాగం వలే ఉంటుంది.

**ఆలయ స్థల పురాణం**

ఒక్క నొక్కప్పుడు మధురవాహిని నదీతీరంలో మధురు అనే మహిళ నీటి కోసం వెళ్లినప్పుడు గణపతి ఆమె ఎదుట సాక్షాత్కరించి అక్కడే విగ్రహంగా మారిపోతాడు. వెంటనే ఆ మహిళ ఆ విషయాన్ని గ్రామస్థులకు తెలియజేసి వారి సహాయంతో స్వామి మూర్తిని నది ఒడ్డునే ఉన్న శివాలయం లోకి చేర్చి అక్కడే ప్రతిష్ఠింపజేస్తుంది. గణపతి మధురుకు దర్శనమిచ్చి ఆమె సహాయంతోనే అక్కడ వెలసిన కారణంగా ఆమె పేరు మీద ఈ ఆలయం మద్దూరు ఆలయంగా ప్రసిద్ధి చెందింది.

**బావినీళ్లు తగి మనసు మార్చుకున్న టిప్పు సుల్తాన్**

ఒకసారి టిప్పు సుల్తాన్ ఈ ఆలయాన్ని ధ్వంసం చేయాలని దండెత్తి వస్తాడు. ఆ సమయంలో టిప్పు సుల్తాన్‌కు దాహం వేసి ఆలయ ప్రాంగణంలోని బావి నీళ్లను తాగుతాడు. గణపతి మహాత్యంతో బావి నీళ్లను తాగిన తర్వాత టిప్పు సుల్తాన్ మనసు మార్చుకొని దాడిని విరమించుకొని స్వామిని భక్తితో కొలిచి అక్కడ నుంచి వెళ్లిపోయినట్లు స్థల పురాణం ద్వారా మనకు తెలుస్తోంది.

**అప్పాల ప్రీతి గణపతి**

ఈ ఆలయంలో మహాగణపతికి కేరళ సాంప్రదాయ వంటకమైన అప్పాన్నే నైవేద్యంగా పెడతారు.అదే భక్తులకు ప్రసాదంగా పంచి పెడతారు. గర్భాలయంలో గణపతికి ప్రతిరోజు ఉదయం సాయంత్రం సేవలను ఘనంగా నిర్వహిస్తారు.

**సహస్ర అప్ప పూజ**

ఈ ఆలయంలో గణపతికి విశేషంగా జరిగే సహస్ర అప్ప పూజలో భాగంగా నెయ్యి అప్పాలతో ప్రతిరోజు పూజలు జరిపించడం విశేషం అలాగే మూడ అప్పం పేరుతో మరో పూజా కార్యక్రమం కూడా జరుగుతుంది. అందులో భాగంగా స్వామి వారికి ఏ అలంకారం లేకుండా విగ్రహాన్ని అప్పాలతో కప్పేసి పూజాదికాలు నిర్వహిస్తారు. అలాగే ఇక్కడ మాసంలో వచ్చే రెండు చవితి రోజుల్లోనూ, వినాయక చవితి రోజు విశేష పూజలు ఘనంగా నిర్వహిస్తారు

**ఇతర ఉపాలయాలు**

ఆలయ ప్రాంగణంలో దుర్గాదేవి వీరభద్రుడు పాటు గణపతి సోదరులైన అయ్యప్ప సుబ్రహ్మణ్యస్వామి కూడా కొలువుదీరి ఉన్నారు. ఆలయ ప్రాంగణంలో చెక్క మీద రామాయణ మహాభారత ఘట్టాలని తలపించే శిల్పాలు చెక్కి ఉండడం చూడవచ్చు.

**దర్శనఫలం**

మధురంతేశ్వర సిద్ధి వినాయకుని ఒకసారి దర్శించుకుంటే చేపట్టిన పనుల్లో విఘ్నాలు తొలగిపోతాయని విశ్వాసం. అలాగే వివాహం ఆలస్యం అవుతున్నా, ఇంటి నిర్మాణంలో జాప్యం జరుగుతున్నా మద్దూరు గణపతిని దర్శించుకుంటే విఘ్నాలు తొలగిపోతాయని నమ్మకం. మహిమాన్వితమైన ఈ ఆలయాన్ని మనం కూడా దర్శించుకుందాం. విఘ్నాలను తొలగించుకుందాం.

# శివాలయంలో నంది ఎందుకంత స్పెషల్?

## నందీశ్వరుని విశిష్టత ఏంటో మీకు తెలుసా!

శివాలయంలోకి ప్రవేశించగానే పరమేశ్వరుని కంటే ముందుగా నందిని దర్శించుకుంటారు. నంది రెండు కొమ్ముల మధ్య నుంచి పరమేశ్వరుని దర్శించడం, నందీశ్వరుని చెవిలో తమ అభీష్టాలని చెప్పుకోవడం సర్వసాధారణంగా అందరూ చేస్తూ ఉంటారు.అసలు నందీశ్వరునికి ఎందుకంత ప్రత్యేకత నంది పరమేశ్వరునికి ద్వారపాలకుడు కాబట్టే ఆయనకి అంత ప్రాముఖ్యతా? ఈ సందర్భంగా ఈ కథనంలో నందీశ్వరుని ప్రాముఖ్యతను తెలుసుకుందాం.



**శిలాదుని వృత్తాంతం**

పూర్వం శిలాదుడనే ఋషి ఉండేవారు. ఆయన ఎంత జ్ఞానాన్ని సాధించినా, ఎంతటి గౌరవాన్ని సంపాదించినా, పిల్లలు లేకపోవడం ఆయనకు పెద్ద లోటుగా ఉండేది. ఎలాగైనా సరే తనకు సంతాన భాగ్యం కలిగేందుకు పరమశివుని కోసం తపస్సు చేయసాగాడు శిలాదుడు.

**శిలాదుని కఠోర తపస్సుకు మెచ్చి ప్రత్యక్షమైన శివుడు**

ఎన్నో ఏళ్ళు గడిచిపోయాయి. ఋతువులు మారుతున్నాయి కానీ శిలాదుని తపస్సు మాత్రం ఆగలేదు. ఒంటినిండా చెదలు పట్టినా సరే ఆయన నిష్ఠ తగ్గలేదు. ఎట్టకేలకు శిలాదుని తపస్సుకు మెచ్చి అతని ఎదుట ప్రత్యక్షం అయ్యాడు పరమశివుడు.

**అసాధ్యమైన వరం కోరిన శిలాదుడు**

తన ఎదుట ప్రత్యక్షమైన పరమశివుని చూసి శిలాదుడు తనకు అయోనిజుడయిన కుమారుడు కలగాలని కోరుకోగా, అతని భక్తికి పరవశించిన పరమేశ్వరుడు 'తథాస్తు' అంటూ వరాన్ని అనుగ్రహించాడు.

**హెూమాగ్ని నుంచి ఉద్భవించిన బాలుడు**

శివానుగ్రహంతో వరాన్ని పొందిన శిలాదుడు ఒకనాడు యజ్ఞాన్ని నిర్వహిస్తుండగా, ఆ అగ్ని నుంచి ఒక బాలుడు ఉద్భవించాడు. శిలాదుడు ఆ బాలుడికి 'నందిట అని పేరు పెట్టి అల్లారు ముద్దుగా పెంచుకోసాగాడు.'నంది' అంటే సంతోషాన్ని కలిగించేవాడని అర్థమట! అయోనిజుడుగా జన్మించిన ఆ బాలుని మేథ కూడా అసాధారణంగా ఉండేది. పసిప్రాయంలోనే సకలవేదాలన్నీ ఔపోసన పట్టేశాడు.

**నంది అల్పాయుష్కుడా?**

ఒకరోజు శిలాదుని ఆశ్రమానికి మిత్రావరుణులు అనే దేవతలు వచ్చారు. ఆశ్రమంలో తిరుగుతున్న పిల్లవాడిని చూసి మురిసిపోయారు. అతను తమకి చేసిన అతిథి సత్కారాలకు పరవశించిపోయారు.వెళ్తూ వెళ్తూ 'దీర్ఘాయుష్మాన్ భవ' అని అశీర్వదించబోయి ఒక్క నిమిషం ఆగిపోయారు.

**హతాశుడైన శిలాదుడు**

నంది వంక దీక్షగా చూసి మిత్రావరుణులు ఎందుకలా బాధలో మునిగిపోయారో శిలాదునికి అర్థం కాలేదు. ఎంతగానో ప్రాథేయపడిన తరువాత నంది ఆయుష్షు త్వరలోనే తీరిపోనుందని తెలుసుకున్నాడు శిలాదుడు. భవిష్యత్తు గురించి తెలుసుకున్న శిలాదుడు విచారంలో మునిగిపోయాడు.

**పరమశివుని కోసం నందీశ్వరుని తపస్సు**

నంది అల్పాయుష్కుడని తెలిసి శిలాదుడు బెంగపడ్డా, నంది మాత్రం తొణకలేదు, బెణకలేదు. శివుని అనుగ్రహంతో పుట్టినవాడిని కాబట్టి, దీనికి మార్గం కూడా ఆయనే చూపిస్తాడని అంటూ శివుని కోసం తపస్సు చేయడం మొదలుపెట్టాడు నంది.

**నందికి శివదర్శనం**

నంది తపస్సుకి మెచ్చిన శివుడు అచిరకాలంలోనే అతనికి ప్రత్యక్షమయ్యాడు. శివయ్యని చూసిన నందికి నోట మాట రాలేదు. ఆయన పాదాల చెంత ఉండే అదృష్టం లభిస్తే ఎంత బాగుండో కదా అనుకున్నాడు. అందుకే తన ఆయుష్షు గురించో, ఐశ్వర్యం గురించో వరం కోరుకోకుండా 'ఎల్లప్పుడూ నీ చెంతనే ఉండే భాగ్యాన్ని ప్రసాదించు స్వామీ' అని శివుని వేడుకున్నాడు నంది. అలాంటి భక్తుడు తన చెంతనుంటే శివునికి కూడా సంతోషమే కదా! అందుకే నందిని వృషభరూపంలో తన వాహనంగా ఉండిపొమ్మంటూ అనుగ్రహించాడు.

**శివుని ద్వారపాలకునిగా**

ఆనాటి నుంచి శివుని ద్వారపాలకునిగా ఆయనను కాచుకుని ఉంటూ, ఆయన ప్రమథగణాలలో ముఖ్యునిగా కైలాసానికి రక్షణను అందిస్తూ,తన జీవితాన్ని ధన్యం చేసుకున్నాడు నంది.

**శివ గాథలలో నంది ప్రస్తావన**

శివునికి సంబంధించిన చాలా గాథలలో నంది ప్రసక్తి ఉంటుంది. వాటిలో శివుని పట్ల నందికి ఉన్న స్వామి భక్తి, దీక్ష కనిపిస్తూ ఉంటాయి. క్షీరసాగర మథనంలో హాలాహలం వెలువడినప్పుడు, దాని నుంచి లోకాలను కాపాడేందుకు శివుడు ఆ విషాన్ని మింగి గరళకంఠునిగా మారాడు. ఆ సమయంలో కొద్దిపాటి విషం కిందకి ఒలికిందట. అప్పుడు శివుని చెంతనే ఉన్న నంది ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆ కాస్త విషాన్నీ ఆరగించేశాడు. మహామహా దేవతలే హాలాహలానికి భయపడి పారిపోతుండగా, నంది మాత్రం కేవలం శివుని మీద ఉన్న నమ్మకంతో దాన్ని చప్పరించేసి నిశ్చింతగా కూర్చున్నాడు.

**అష్టసిద్ధులు సొంతం**

నంది వెనుక ఇంత చరిత్ర ఉంది కాబట్టే, ఆయనను శివునికి సేవకునిగానే కాకుండా ముఖ్య భక్తునిగా కూడా భావిస్తారు పెద్దలు. తమిళనాట ఆయనను అష్టసిద్ధులు కలిగినవానిగా,జ్ఞానిగా,ప్రథమగురువులో ఒకనిగా భావిస్తారు.శైవమత ప్రభావం అధికంగా ఉన్న కర్ణాటకలోని బసవనగుడి, మైసూర్ వంటి ప్రదేశాలలో నందికి ప్రత్యేకించిన ఆలయాలు ఉన్నాయి. ఇక తెలుగునాట కూడా లేపాక్షి, మహానంది వంటి క్షేత్రాల్లో నందీశ్వరునికి ఉన్న ప్రాధాన్యతను చూడవచ్చు. శివుడు ఉన్నంత కాలం ఆయన భక్తుడైన బసవన్నకి కూడా ఏ లోటూ ఉండదు. అందుకే శివాలయాల్లో నందికి ఇంతటి ప్రాముఖ్యత! – ఓం నమఃశివాయ!

# భావనారాయణుడి గుడి కథ తెలుసా?

## మీరెప్పుడైనా వెళ్లారా?

మనదేశంలో అబ్బుర పరిచే అనేక ఆలయాలు ఉన్నాయి.ఆ ఆలయాలతో ముడిపడి ఉన్న వాస్తవ కథనాలు ఔరా! అనిపిస్తాయి.ఇలాంటి ఆలయాలను దర్శించడం మన పూర్వజన్మ సుకృతంగా భావించవచ్చు.భక్తుని కోసం భగవంతుడు భూమిపైకి వచ్చిన ఉదంతాలు ఎన్నో పురాణాలలో ఉన్నాయి. భగవంతుడు భక్తుని కోసం సాక్ష్యం చెప్పడానికి వచ్చిన ఆలయం ఎక్కడుంది? ఆ ఆలయ విశేషాలేమిటో ఈ కథనంలో తెలుసుకుందాం.

**పంచ భావనారాయణస్వామి క్షేత్రాలలో ఒకటి**


ఆంధ్రప్రదేశ్‌లో పంచ భావనారాయణ క్షేత్రాలు ఉన్నాయి. అవి వరుసగా పొన్నూరు, సర్పవరం, బాపట్ల,భావదేవరపల్లి,పట్టసం.వీటిలో పొన్నూరులో భావనారాయణ స్వామి ఆలయం ప్రఖ్యాతి చెందినది. 'పొన్నూరు'లో వెలసిన స్వామి 'సాక్షి' భావనారాయణ స్వామిగా పూజాభిషేకాలు అందుకుంటున్నాడు.

**భావనారాయణ స్వామి ఆలయం ఎక్కడుంది?**

ఆంధ్రప్రదేశ్?లోని గుంటూరు పట్టణానికి 28 కిలోమీటర్ల దూరంలో పొన్నూరు ఉంది. పొన్నూరు అనే పదం 'పొన్, ఊరు' అనే రెండు పదాల కలయిక వల్ల వచ్చింది. 'పొన్' అంటే బంగారం అని 'ఊరు' అంటే గ్రామం అని అర్థం.అందుకే ఈ గ్రామాన్ని బంగారు గ్రామం, స్వర్ణపురి పేర్లతో కూడా పిలుస్తారు. ఇక్కడ భావనారాయణ స్వామి, సాక్షి భావనారాయణ స్వామిగా మారడం వెనుక ఓ ఆసక్తి కరమైన కథనం ఉంది. అదేమిటో తెలుసుకుందాం.

**సంతానం కోసం కాశి దర్శించిన కేశవయ్య**

పూర్వం పొన్నూరులో కేశవశర్మ అనే వ్యక్తి ఉండేవాడు.అతనికి సంతానం లేదు.దీంతో సంతానం కోసం అనేక పుణ్యక్షేత్రాలను సందర్శించేవాడు.ఈ యాత్రల్లో తన కుటుంబ సభ్యులతో పాటు మేనల్లుడైన గోవిందుడిని కూడా వెంటబెట్టుకొని వెళ్లేవాడు.ఈ క్రమంలోనే కేశవయ్య



కాశీని సందర్శించి అక్కడ నారాయణుడి దేవాలయంలో తనకు సంతాన ప్రాప్తి కలిగించాలని వేడుకొన్నాడు.

**గోవిందుని కోరిక**

అదే సమయంలో అక్కడే ఉన్న కేశవశర్మ మేనల్లుడు గోవిందుడు ఈసారి నీకు ఆడపిల్ల ఖచ్చితంగా కలుగుతుంది. అలా జరిగితే తనకు ఇచ్చి వివాహం చేయాల్సిందిగా కోరాడు. ఇందుకు కేశవశర్మ సరేనన్నాడు. ఇలా కొంత కాలం గడిచింది. నారాయణుడి అనుగ్రహంతో కేశవశర్మ దంపతులకు పండంటి ఆడపిల్ల పుట్టింది. ఆమెకు అక్క లక్ష్మి అని పేరుపెట్టాడు. ఆమెకు యుక్త వయసు కూడా వచ్చింది.

**ఇచ్చిన మాట తప్పిన కేశవశర్మ**

గోవిందుడు పుట్టుకతో గూనివాడు. అందుచేత గూనివాడైన గోవిందుడికి తన కుమార్తెను ఇచ్చి వివాహం చేయాడనికి కేశవయ్య నిరాకరించాడు. తనకి ఇచ్చి పెళ్లి చేస్తానని భావనారాయణ స్వామి సాక్షిగా మాట ఇచ్చిన విషయాన్ని గోవింద శర్మ గుర్తుచేస్తాడు. గోవింద శర్మకి పిల్లను ఇవ్వడం ఇష్టం లేని కేశవ శర్మ, తప్పించుకోవడం కోసం భావనారాయణ స్వామి నే సాక్ష్యంగా తీసుకురమ్మని అంటాడు.

**నారాయణుని సాక్ష్యం చెప్పమని వేడుకున్న గోవిందుడు**

దీంతో గోవిందుడు కాశీలోని నారాయణుడిని దేవాలయం వద్దకు వెళ్లి స్వామి ముందు తనకు జరిగిన అన్యాయం గురించి చెప్పుకొని బాధపడ్డాడు. "నీ సమక్షంలోనే కేశవయ్య తనకు కూతురును ఇచ్చి వివాహం చేస్తానని చెప్పాడు కదా? ఇప్పుడు నీవే వచ్చి ఈ విషయం చెప్పి తనకు తన మామ కూతురుతో పెళ్లి అయ్యేలా చూడాలి" అని ప్రార్థించాడు.

**సాక్ష్యమిచ్చిన భావనారాయణుడు**

తన భక్తునికి న్యాయం జరిపించడానికి నారాయణుడు అతనితో పాటు పొన్నూరు వచ్చి తన ఆలయంలో జరిగిన విషయం మొత్తం అక్కడి వారికి తెలిపి గోవిందుడి వివాహం జరిపించాడని పురాణ కథనం.ఆనాటి నుంచి ఇక్కడే నారాయణుడు సాక్షి భావనారాయణుడిగా కొలువై ఉండిపోతాడు. అందువల్లనే ఇక్కడి భావనారాయణుడిని 'సాక్షి' భావనారాయణుడిగా భక్తులు పిలుచుకుంటూ ఉంటారు. కొలుచుకుంటూ వుంటారు.

**దర్శనఫలం**

పొన్నూరు భావనారాయణ స్వామిని దర్శించుకోడానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు.వివాహ సంబంధ విషయాల్లో ఇబ్బందులు పడేవారు ఈ స్వామివారిని సందర్శించుకొంటే ఆ సమస్యలు తీరుతాయని భక్తులు నమ్మకం.

**ఇతర ఉపాలయాలు - పూజోత్సవాలు**

నిత్యం భక్తులతో కళకళలాడుతుండే ఈ ఆలయ ప్రాంగణంలో విశాలాక్షి సమేత విశ్వేశ్వరుడు, చెన్నకేశవ స్వామి, లక్ష్మీ నరసింహుడు, వినాయకుడు, దాసాంజనేయ స్వామి ఆలయాలు కూడా దర్శించుకోవచ్చు.రోజూ స్వామికి త్రికాల సంధ్య పూజలు జరుగుతాయి.ఆదివారాలలో విశేషమైన అభిషేకాలు జరుగుతాయి.ప్రతి ఏడాది వైశాఖ మాసంలో స్వామివారికి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. నంకూడా పొన్నూరు భావనారాయణ స్వామిని దర్శించుకుందాం. నమో నారాయణాయ!

# ఫారిన్ స్టడీస్ కోసం ఇన్‌స్టంట్ లోన్ కావాలా?

## ఇలా చేస్తే రుణాలు పొందటం ఈజీ!

స్టూడెంట్స్ ఇన్‌స్టంట్ లోన్ పొందటం అంత ఈజీ కాదు. ఎందుకంటే వారికి ఇన్‌కమ్ కానీ, ఇన్‌కమ్ సోర్స్‌లు కానీ ఉండవు. సాధారణంగా విద్యార్థులు తమ ఉన్నత విద్య, విదేశీ విద్య కోసం రుణాలకు దరఖాస్తు చేస్తుంటారు. అయితే కొన్నిసార్లు ఆదాయం లేకపోవడం అనేది వారికి పెద్ద ఆటంకంగా మారుతుంది. స్టూడెంట్ లోన్ ఈజీగానే మంజూరయ్యే అవకా శాలు ఉన్నప్పటికీ, అది అన్ని రకాల ఖర్చులను కవర్ చేయదు. దీనివల్ల విద్యార్థులు ఇన్‌స్టంట్ రుణం కోసం ప్రయత్నించాల్సి వస్తుంటుంది. పలు బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు ఈ తరహా ఇన్‌స్టంట్ లోన్స్ ఇస్తుంటాయి.అవసరమైన ప్పుడే రుణ నిధులను వినియోగించుకునేలా వెసులుబాటును సైతం కల్పిస్తాయి. దీనికితోడు ప్రభుత్వం కూడా పలు పథకాల ద్వారా విద్యార్థులకు ఆర్థిక చేదోడును అందిస్తుంది.

**సులభతర దరఖాస్తు**

విద్యార్థుల ఇన్‌స్టంట్ లోన్స్‌కు సులభంగా దరఖాస్తు చేయొచ్చు.వ్యక్తిగత సమాచారాన్ని అందించి కేవైసీ వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలి. ఈఎంఐ రూపంలో రుణాన్ని తిరిగి చెల్లించొచ్చు. ఈ రుణాలకు వార్షిక వడ్డీ రేటు కనిష్ఠంగా 10.5 శాతం వరకు ఉంటుంది.

**విద్యార్థులకు బ్యాంకుల రుణాలు**

యాక్సిస్,హెచ్‌డీఎఫ్‌సీ,ఎస్‌బీఐ,ఐసీఐసీఐ వంటి ప్రధాన బ్యాంకులు విద్యార్థులకు ఇన్‌స్టంట్ రుణాలను ఇస్తుంటాయి.విద్యార్థులకు ఆదాయం



ఉండదు కాబట్టి,వారు ఎవరైనా ఆదాయపరులు లేదా ఆస్తిపరుల పూచీకత్తుతో బ్యాంకుల్లో రుణాన్ని పొందొచ్చు. దీనివల్ల ఈ లోన్ రిస్క్ స్థాయి తగ్గుతుంది. వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డుల కంటే తక్కువ వడ్డీరేటునే విద్యార్థుల రుణాలపై వసూలు చేస్తారు. కొన్ని బ్యాంకులైతే విద్యార్థులకు రుణం మంజూరు చేశాక గ్రేస్ పీరియడ్ ఇస్తాయి.ఉద్యోగం వచ్చాకే రుణాన్ని తిరిగి చెల్లించే అవకాశాన్ని కల్పిస్తాయి. సగటున ఐదేళ్ల నుంచి 15 ఏళ్ల వరకు రీపేమెంట్ గడువును ఇస్తాయి.

**ఫిన్‌టెక్ యాప్‌లు**

పలు ఫిన్‌టెక్ కంపెనీలు తక్కువ వడ్డీరేట్లు, తక్కువ డాక్యుమెంటేషన్‌తో విద్యార్థులకు ఇన్‌స్టంట్ రుణాలను మంజూరు చేస్తాయి. దరఖాస్తును ఆన్‌లైన్‌లో నేరుగా మొబైల్ యాప్ నుంచే సమర్పించొచ్చు. అవసరాన్ని బట్టి రూ.10వేల నుంచి రూ.5 లక్షల దాకా రుణం పొందొచ్చు. వ్యక్తిగత వివరాలు, ఆధార్, పాన్, ఆదాయ ధ్రువపత్రాలను ఇవ్వాలి. అయితే ఈ రుణాలను స్వల్ప కాల వ్యవధి కోసమే ఇస్తారు. ఆలస్యంగా రుణ ఈఎంఐలు చెల్లిస్తే భారీగా జరిమానాలు వడ్డిస్తారు. ఫలితంగా క్రెడిట్ స్కోర్ కూడా తగ్గుతుంది.

**పీర్ టు పీర్ రుణ సంస్థలు**

దరఖాస్తుదారుడి అవసరం, ఆర్థిక స్థితి ఆధారం గా పీ2పీ రుణ సంస్థలు లోన్లు మంజూరు చేస్తాయి. ప్రత్యేకించి విద్యార్థుల కు ఇచ్చే రుణాలపై ఎక్కువ వడ్డీని వసూలు చేస్తాయి. ఎందుకంటే వారికి నిర్దిష్ట ఆదాయం ఉండదు. రుణ మొత్తం కూడా తక్కువగా ఉంటుంది.

**ప్రభుత్వ రుణ పథకాలు**

విద్యార్థులకు రుణాల మంజూరుకు భారత ప్రభుత్వం పలు ప్రత్యేక పథకాలను అమలు చేస్తుంటుంది. వీటి ద్వారా విద్యార్థుల రుణాలకు కేంద్ర ప్రభుత్వం పూచీకత్తు లభిస్తుంది. తద్వారా మరే షరతులు లేకుండా గరిష్ఠంగా రూ.7.50 లక్షల వరకు ఇన్‌స్టంట్ లోన్‌ను విద్యార్థులు పొందొచ్చు. ప్రతిభావంతులైన విద్యార్థులకు సాయం చేసేందుకు 'పీఎం – విద్యాలక్ష్మి' పథకాన్ని అమలు చేస్తున్నారు. దీని ద్వారా పూర్తిగా డిజిటల్ ప్రాసెస్‌తో విద్యార్థులు రూ.10 లక్షల వరకు రుణం పొందొచ్చు. వార్షిక ఆదాయం రూ.8 లక్షలలోపు ఉన్నవారే దీనికి అర్హులు. వార్షిక వడ్డీ రేటు దాదాపు 8.5 శాతం నుంచి ప్రారంభమవుతుంది.

# మహాశివుడి కైలాసం అసలు పేరేంటి? - ఆ పేరెలా వచ్చింది?

మహాశివుడి కైలాసం గురించి అందరికీ తెలుసు పార్వతీ పరమేశ్వరుల నిలయం కైలాస పర్వతమే అని పురాణాలు చెబుతున్నాయి. శివయ్య చరిత్ర గురించి తెలిసిన వారికీ, విఘ్నేశ్వరుని చరిత్ర తెలిసిన వారికి కైలాసం గురించి తెలుసు.గజాననుడి ఉదరం నుంచి బటకు వచ్చిన పరమేశ్వరుడు కైలాసం వచ్చినప్పుడు, బాల గణపతి కైలాసానికి కాపలా ఉండడం అందరికీ తెలిసిందే.ఇంకా, చాలా పురాణాల్లో కూడా ఈ కైలాసం ప్రసక్తి ఉంది. వరాహాది పురాణాలతోపాటు పలు కావ్యాల్లో కూడా ఈ కైలాస పర్వత ప్రస్తావన అగుపిస్తుంది. వాల్మీకి రాసిన రామాయణంలోని కిష్కింధకాండలో కూడా ఉంది. సీత జాడ కోసం చేపట్టిన అన్వేషణలో భాగంగా సుగ్రీవుడు తన వానరసేనను నలు దిక్కులా పంపిస్తాడు.ఈ క్రమంలో ఉత్తరదిశగా వెళ్లాల్సిన సేనకు ఆ ప్రాంతం గురించి వివరిస్తున్న సందర్భంలో కైలాస పర్వతం గురించి కూడా ప్రస్తావించాడు.ఇంకా, మహా భారతంలో పాండవులు చేపట్టిన గంధ



మాదన యాత్ర సమయంలో,ఇంకా పలు సందర్భాల్లో కైలాసం గురించిన ప్రస్తావన ఉంది. మహాభారతంలో కైలాస పర్వతాన్ని "హేమకూటం"అనిసంబోధించారు. మరికొన్ని పురాణాల్లో "గణ పర్వతం",ఇంకొన్ని పురాణాల్లో "రత్నాద్రి" అనే పేరుతోనూ ప్రస్తుతించారు. మహాకవి కాళిదాసు రాసిన ప్రసిద్ధ కావ్యం "మేఘదూతం"లో కైలాస పర్వతం ఖ్యాతిని వివరించాడు. కైలాస పర్వతం వద్ద రాక్షసులు ఘోర తపస్సు చేశారని పురుణాలు చెబుతున్నాయి. త్రేతాయుగంలో రావణాసురుడు,భస్మాసురుడు, కృతయుగంలో మాంధాత వంటి అసురులు పరమేశ్వరు డిని ప్రసన్నం చేసుకునేందుకు కైలాస పర్వత ప్రాంతంలో తపస్సు చేశారట .ద్వాపర యుగంలో మహామహులు కైలాస పర్వతాన్ని సందర్శిం చారట.శ్రీకృష్ణుడితోపాటు అర్జునుడు, వ్యాసమ హర్షి, భీముడు కైలాసం వెళ్లారట.మరి, ఇంతకీ కైలాసానికి ఆ పేరు ఎలా వచ్చింది?

అంటే, వరాహ పురాణంతోపాటు పలు పురాణాలు చాలా చక్కగా వివరించాయి. భూమిపైనా, నీటిలోనూ స్థితమైన దాన్ని "కేలాస" అంటారు. ఈ కేలాస అనే పదానికి "స్ఫటిక" అనే అర్థం కూడా ఉంది. అంటే హిమాలయ పర్వతాల పైన మంచు స్ఫటిక రూపంలో ఉంటుంది కాబట్టి, ఆ ప్రాంతానికి "కేలాస" అన్నారు. కాల క్రమంలో అది "కైలాసం" అనే పేరు స్థిరపడిందని పండితులు ప్రహ్లాద్ వివరించారు.

## పర్సనల్ లోన్ పై హిడెన్ ఛార్జీల బాదుడు ఎక్కువైందా?

# ఈ టిప్స్‌తో తగ్గించుకోండిలా!

వ్యక్తిగత రుణాల కోసం నిత్యం ఎంతోమంది బ్యాంకులు,ఎన్‌బీఎఫ్‌సీలకు దరఖాస్తు చేస్తుంటారు. అయితే ఆ రుణం మంజూరు క్రమంలో విధించే ఛార్జీలను చాలామంది పెద్దగా పట్టించుకోరు. ఆర్థిక అవసరాన్ని తీర్చుకునే తొందరలో అదనపు ఛార్జీల బాదుడును రుణగ్రహీతలు గుర్తించకుండానే వదిలేస్తారు. దీనివల్ల వడ్డీ, వివిధ రకాల ఛార్జీలన్నీ కలిసి రుణభారం అమాంతం పెరిగిపోతుంది. వ్యక్తిగత రుణాలతో పాటు వసూలు చేసే అంతర్గత రుసుముల ( హిడెన్ ఛార్జీలు) గురించి,వాటి బారిన పడకుండా తప్పించుకునే మార్గాల గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**చేతికి అందే సరికి!**

వైద్య ఖర్చులు, చదువుల ఫీజులు, ప్రయాణ వ్యయం,ఇంటి పునర్నిర్మాణం ఇలా ఏ ఖర్చు వచ్చినా వ్యక్తిగత రుణం కోసం జనం అప్లై చేస్తుంటారు. దరఖాస్తుదారుడు తీసుకునే రుణానికి,చేతికి అందే లోన్ అమౌంటుకు అస్సలు పొంతన ఉండదు. రుణాన్ని నెలవారీగా తిరిగి చెల్లించే క్రమంలో వివిధ రకాల ఛార్జీలు అందులో అదనంగా కలుస్తుంటాయి. దరఖాస్తుదారులు రుణాన్ని త్వరగా మంజూరు చేయించుకోవడంపై పెట్టే శ్రద్ధను,అదనపు ఛార్జీల నుంచి తప్పించుకోవడంపై పెట్టడం లేదు. ఫలితంగా వాటిని మౌనంగా భరించాల్సి వస్తోంది.




**హిడెన్ ఛార్జీలివీ!**

వ్యక్తిగత రుణంపై నిర్ణీత వడ్డీరేటును వసూలు చేస్తారు. ఇది బ్యాంకు లేదా ఎన్‌బీఎఫ్‌సీని బట్టి మారిపోతుంటుంది. వడ్డీ మినహా చాలా రకాల ఛార్జీలను లోన్‌పై విధిస్తుంటారు. ఈ జాబితాలో ప్రాసెసింగ్ ఫీజు, ప్రీ పేమెంట్ ఫీజు, లేట్ పేమెంట్ ఛార్జీలు ఉంటాయి.

**ప్రాసెసింగ్ ఫీజు :** రుణ మొత్తంలో కొంత భాగాన్ని ప్రాసెసింగ్ ఫీజుగా వసూలు చేస్తారు. రుణ మంజూరు ప్రక్రియను నిర్వహించినందుకు ఈ ఛార్జీని తీసుకుంటారు.

**ప్రీ పేమెంట్ ఫీజు :** రుణ వ్యవధి పూర్తి కావడానికి ముందే మీరు రుణం మొత్తాన్ని తిరిగి చెల్లిస్తే ప్రీ పేమెంట్ ఫీజును వసూలు చేస్తారు.

**లేట్ పేమెంట్ ఛార్జీ :** లోన్ పేమెంట్లు సకాలంలో జరగనప్పుడు లేట్ పేమెంట్ ఛార్జీని విధిస్తారు.

**డాక్యుమెంటేషన్ ఛార్జీలు :** రుణ ఒప్పందానికి సంబంధించిన పత్రాలను తయారు చేసినందుకు ఈ ఛార్జీలు వసూలు చేస్తారు.

**బీమా ప్రీమియంలు :** రుణం మంజూరు చేసే క్రమంలో కొన్ని బ్యాంకులు,ఎన్‌బీఎఫ్‌సీలు తప్పకుండా బీమా పాలసీ తీసుకోవాలనే షరతు విధిస్తుంటాయి.ఆ బీమా పాలసీకి సంబంధించిన వన్ టైమ్ ప్రీమియంను మీ రుణ మొత్తం నుంచి తగ్గిస్తారు.

**రుణం రద్దు ఛార్జీలు :** రుణం మంజూరయ్యాక, దాన్ని రద్దు చేయాలని భావించే వారిపై రుణం రద్దు ఛార్జీలు విధిస్తారు.

**హిడెన్ ఛార్జీల నుంచి ఇలా తప్పించుకోండి!**

ప్రాసెసింగ్ ఫీజును కొంతమేర తగ్గించమని బ్యాంకు లేదా ఎన్‌బీఎఫ్‌సీ అధికారులను కోరండి. లోన్ మొత్తాన్ని గడువు కంటే ముందే తిరిగి చెల్లిస్తే, విధించే ఛార్జీల గురించి ఆరా తీయండి. ఎలాంటి ఛార్జీలు లేకుండా లోన్ ప్రీ పేమెంట్ సదుపాయాన్ని కల్పించమని, ఆ విషయాన్ని రుణ ఒప్పందంలో చేర్చమని కోరండి. రుణంపై విధించే వివిధ ఛార్జీల వివరాలు రుణ ఒప్పందంలో ఉంటాయి. వాటిని మీరు చదవండి. అర్థం కాని వాటి గురించి అడిగి తెలుసుకోండి. అదనపు ఛార్జీలపై సందేహాలన్నీ తీరిన తర్వాతే రుణ ఒప్పందంపై సంతకాలు చేయండి. వ్యక్తిగత రుణం కోసం ఒకే బ్యాంకు లేదా ఎన్‌బీఎఫ్‌సీపై ఆధారపడకండి. కనీసం రెండు, మూడు ఆర్థిక సంస్థలను సంప్రదించండి. అన్ని ఛార్జీలూ పోను చేతికి వీలైనంత ఎక్కువ రుణ మొత్తాన్ని అందించే బ్యాంకు లేదా ఎన్‌బీఎఫ్‌సీని మాత్రమే ఎంచుకోండి. లోన్‌లు అతిగా తీసుకోవడం మంచిది కాదు. ఆదాయ స్థాయిని మించిన రేంజులో రుణాలు తీసుకోకూడదు.


## మీరు నూనె ఎలా పెడుతున్నారు? రాత్రంతా పెట్టి వదిలేస్తున్నారా?

# ఈ తప్పులు చేస్తున్నారా?

జుట్టు ఆరోగ్యం కోసం మనలో చాలా మంది కొబ్బరి నూనెను పెడుతుంటారు. కురులకు మనం అందించే పోషణ అంటే కొబ్బరి నూనె పెట్టడమే. అయితే, ఇది వెంట్రుకలకు పోషకాలు అందివ్వడమే కాకుండామెరిసేలానూ చేస్తాయని నిపుణులు అంటున్నారు. కానీ,నూనె పెట్టే విషయంలో పొరపాట్లు చేయకూడదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

ముఖ్యంగా పొడిబారిన కురులకు నూనె దివ్యౌషధంలా పని చేస్తుందని అంటున్నారు. అలాగని జిడ్డు తల ఉన్నవారూ పెడతానంటే కుదరదని సూచిస్తున్నారు. ఇది మాడుమీద చర్మరంధ్రాలు మూసుకుపోయేలా చేసి చుండ్రు, దురద,ఇన్‌ఫెక్షన్లకు దారితీస్తుందని వివరిస్తున్నారు. కాబట్టి,ఇలాంటి వాళ్లు దూరంగా ఉండాలని లేదా లైట్‌వెయిట్ ఆయిల్‌ని తక్కువ మొత్తంలో అయినా పెట్టుకోవాలని సలహా ఇస్తున్నారు. మీది జిడ్డు తల కాకపోయినా అతిగా నూనె పెట్టొద్దని.. అదీ ఇన్‌ఫెక్షన్లకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. పైగా దాన్ని వదిలించడానికి ఎక్కువ షాంపూ కావాలని.. ఫలితంగా తిరిగి రసాయనాలను కురులకు అందిస్తున్నట్లే అవుతుందని వివరిస్తున్నారు.

నూనె పెట్టడం అంటే తలంతా పూయడమే కాదని మసాజ్ కూడా చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. అప్పుడే ప్రక్రియంతా పూర్తయినట్టు అవుతుందని తెలిపారు. ఇలా చేయడం విశ్రాంతిని కలిగించడంతోపాటు రక్తప్రసరణ బాగా జరిగి, కురులు పెరిగేలానూ చేస్తాయని వెల్లడిస్తున్నారు. అలాగని అదే పనిగా చేసినా నష్టమే చేస్తుందని5-10 నిమిషాల్లోపు మసాజ్ చేసుకుంటే సరిపోతుందని వివరిస్తున్నారు.



మనలో చాలా మంది నూనె పెట్టుకుని అలానే వదిలేస్తుంటారు. మీరు ఎంతసేపు ఉంచుకుంటున్నారు? నూనె మందంగా ఉంటుందని.. దీనిని పెట్టేసుకుని షాంపూతో కడుక్కోవడం వల్ల ప్రయోజనం ఉండదని సూచిస్తున్నారు. కనీసం గంటసేపు నూనెను ఉంచుకోవాలని.. అప్పుడే పోషకాలు కురులకు అందుతాయని అంటున్నారు. అలాగని రాత్రంతా వదిలేయడమూ మంచిది కాదని ఇలా ఉంచడం వల్ల దుమ్ము, సూక్ష్మజీవులు చేరే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇంకా చుండ్రు, కురులు రాలడానికీ దారితీయొచ్చని వివరిస్తున్నారు. కాబట్టి నూనెను 2 గంటలకు మించి ఉంచుకోకపోవడమే మేలని నిపుణులు సలహా ఇస్తున్నారు.

ఇంకా చాలామంది నూనె పెట్టగానే దువ్వుతుంటారు. ఇలా చేయడం ప్రమాదకరమని.. నూనె పెట్టాక వెంట్రుకల మొదళ్లు బలహీనపడతాయని చెబుతున్నారు. ఈ సమయంలో దువ్వడం, చిక్కులు తీయడం వంటివి చేస్తే కురులు రాలడానికి కారణమవుతాయని అంటున్నారు. వీలైతే వేళ్లతో మృదువుగా చిక్కులు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇంకా,జడనీ మరీ బిగుతుగా వేసుకోవద్దని.. వదులుగానే వేసుకోవాలని సలహా ఇస్తున్నారు.

కొబ్బరి నూనె చల్లగా పెట్టకూడదని నిపుణులు అంటున్నారు. చల్లని నూనె మాడులోకి ఇంకదని వేడిచేస్తేనే పోషకాలు కుదుళ్ల వరకూ వెళతాయని వివరిస్తున్నారు. అలాగని నూనెను మంగనీయొద్దని గోరువెచ్చగా చేస్తే చాలని సూచిస్తున్నారు. మీకు చుండ్రు సమస్య ఉంటే నూనెకు పూర్తిగా దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. నూనెకు బదులుగా మాడుకీ, కురులకీ తేమను అందించే హెయిర్ మాస్క్‌లు వేసుకోవడం మంచిదని సలహా ఇస్తున్నారు.


# వండిన కూర ఫ్రిజ్‌లో రెండు రోజులు ఉంచినా

# - పచ్చి మాంసం స్టోర్ చేసినా జరిగేది ఇదే!

కూలింగ్ ఫ్రిజ్ రాకముందు జనాలు దాదాపుగా ఆరోగ్యకరమైన భోజనాన్నే తినేవారు. ఏరోజు కూరలు ఆరోజే తినేవారు. మహా కాదంటే.. రాత్రి వండిన కూర తెల్లారి పొద్దున ఆరగించేవారు. కానీ,రిఫ్రిజిరేటర్ వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. రోజుల తరబడి కూరలు ఫ్రిజ్‌లో పెట్టి తినడం అలవాటుగా మారిపోయింది. కానీ, ఇలా చేయడం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.

కాయగూరలు, ఆకు కూరలు, పండ్లు, మాంసం ఇలా ఏదైనా సరే, తీసుకెళ్లి ఫ్రిజ్‌లో కుక్కేయడం దాదాపుగా అందరికీ అలవాటు. కానీ, దీనివల్ల ఉపయోగం కన్నా నష్టమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. ఎక్కువ రోజులు ఫ్రిజ్?లో ఉంచితే వాటిలోని పోషకాలు తగ్గిపోతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఇక పాలు, చీజ్ వంటి హై-ప్రొటీన్ పదార్థాలు త్వరగా ఇన్ఫెక్ట్ అయ్యే ఛాన్స్ ఉందని చెబుతున్నారు. వాటిపై త్వరగా బ్యాక్టీరియా చేరే అవకాశం ఉందని అంటున్నారు. అందువల్ల వాటిని వెంటనే ఉపయోగించాలని సూచిస్తున్నారు.



వండిన అన్నం, ఇంకా పాస్తా, దుంపలు వంటి వాటిని ఫ్రిజ్‌లో పెట్టకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. ఒకవేళ అన్నం ఫ్రిజ్‌లో ఉంచితే 24 గంటల్లోపు తినేయాలని యూకేకు చెందిన "నేషనల్ హెల్త్ సర్వీస్" సూచించింది.

ఇక, మిగిలిన కూరల గురించి కీలక సూచనలు చేస్తున్నారు. వీలైనంత వరకు తాజాగా తినేయడమే మంచిదని చెబుతున్నారు. ఒకవేళ మిగిలితే ఆ కూరలను ఫ్రిజ్‌లో పెట్టుకొని మర్నాడు తింటే పరవాలేదని అంటున్నారు. కానీ,మూడు రోజులు ఫ్రిజ్‌లో నిల్వ ఉంచితే ఆహారం దెబ్బ తింటుందని, విషతుల్యమవుతుందని హెచ్చరించింది. సలాడ్స్, మసాలా కూరల్లో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని, ఫుడ్ పాయిజనింగ్‌తో ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.


చాలా సార్లు పచ్చి మాంసం ఫ్రిజ్‌లో స్టోర్ చేస్తుంటారు. ఎక్కువగా ఉన్నప్పుడు కాస్త వండేసి,మిగిలింది దాచి పెడుతుంటారు. ఇంకా చేపలు,రొయ్యలు కూడా ఫ్రిజ్‌లో స్టోర్ చేస్తుంటారు. వీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచడం వల్ల ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. చాలా మంది మహిళలు చేసే మరొక పని కూరగాయలు కట్ చేసి ఫ్రిజ్‌లో ఉంచడం! ఉదయాన్నే పని ఈజీ అవుతుందనే ఉద్దేశంతో ముందు రోజే కూరగాయలు కోసుకొని, ఆ ముక్కలను ఫ్రిజ్‌లో ఉంచుతుంటారు. ఇలా చేయడం వల్ల వాటిపై బ్యాక్టీరియా చేరుతుందని చెబుతున్నారు. కూరగాయలు, మాంసం,కర్రీలను ఇలా ఎక్కువ సమయం ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల లాభం కన్నా,నష్టమే ఎక్కువని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల సాధ్యమైనంత త్వరగా వాడేయాలని సూచిస్తున్నారు.

## చెప్పులు లేకుండా నడిస్తే ఎన్ని లాభాలో తెలుసా?

## బేర్‌ఫుట్‌తో సూపర్ బెనిఫిట్స్ సొంతం!

ఒకప్పుడు చాలా మంది చెప్పులు లేకుండానే బయట తిరిగేవారు. కానీ ఇప్పుడు పాదరక్షలు వేసుకోకుండా అడుగు బయట్ట పెట్టడం లేదు మనలో చాలా మంది. ఇంకా కొందరు అయితే, ఇంట్లో ఉన్నప్పుడు కూడా చెప్పులు వేసుకునే నడుస్తున్నారు. కానీ చెప్పులు లేకుండా నడవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా? ఇలా పాదరక్షలు లేకుండా నడవటాన్ని గ్రౌండింగ్,ఎర్తింగ్ అని కూడా పిలుస్తుంటారు. దీని వల్ల శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ఆర్యోగ్యంపైనా సానుకూల ప్రభావం ఉంటుందని నిపుణులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

చెప్పులు లేకుండా నడవడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు. ఫలితంగా కాళ్లు, పాదాల్లో తలెత్తిన వాపు తగ్గడంతో పాటు వెరికోసిస్ వెయిన్స్ లాంటి సమస్యలు రాకుండా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా రక్త పోటు సైతం అదుపులో ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇంకా శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలోనూ ఈ ప్రక్రియ సాయపడుతుందని వెల్లడిస్తున్నారు. అంతేకాకుండా అధిక రక్తపోటు, ఒత్తిడిని దూరం చేసి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని అంటున్నారు.



**హాయిగా నిద్రపోతారు:** చెప్పులు లేకుండా నడవడం వల్ల రాత్రి పూట హాయిగా నిద్ర పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా నడవడం వల్ల ఒత్తిడికి సంబంధించిన కార్టిసాల్ హార్మోన్ స్థాయుల్ని అదుపు చేస్తుందని అంటున్నారు. ఫలితంగా ఒత్తిడి తగ్గి సుఖంగా నిద్రపోతారని వివరిస్తున్నారు.

**ఇమ్యూనిటి పెరుగుతుంది:** చెప్పులు లేకుండా నడవడం వల్ల నొప్పులు తగ్గుతాయని నిపుణులు అంటున్నారు. భూమి ఉపరితలంలో ఫ్రీ ఎలక్ట్రాన్ల సరఫరా ఉంటుందని.. మనం చెప్పుల్లేకుండా నడిచినప్పుడు ఇవి శరీరంలోకి ప్రవేశిస్తాయని తెలిపారు. తర్వాత శరీరంలో హానికరమైన, ఇన్‌ఫ్లమేషన్‌కు కారణమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తాయని వెల్లడిస్తున్నారు. ఫలితంగా ఈ గ్రౌండింగ్ ప్రక్రియ ద్వారా ఇన్‌ఫ్లమేషన్‌ను గణనీయంగా తగ్గించుకోవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని వల్ల దీర్ఘకాలిక నొప్పులు తగ్గడమే కాకుండా రోగనిరోధక ప్రతిస్పందన సైతం పెరుగుతుందని పేర్కొన్నారు.

**హార్మోన్ల ఆరోగ్యం మెరుగు:** ఉదయాన్నే కాసేపు చెప్పుల్లేకుండా నడవడం వల్ల హార్మోన్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు. 2018లో Journal of Environmental and Public Healthలో ప్రచురితమైన The Effects of Grounding on the Human Body:A Systematic Reviewఅనే అధ్యయనంలోనూ ఈ విషయం వెల్లడైంది. ముఖ్యంగా ఈ ప్రక్రియ ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్‌పై సానుకూల ప్రభావం చూపి జీవ గడియారాన్ని ప్రేరేపిస్తుందని వెల్లడిస్తున్నారు. ఫలితంగాహార్మోన్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయులు అదుపులోకి వస్తాయని తెలిపారు. ముఖ్యంగా సూర్యుడి నుంచి వచ్చే విటమిన్ డీ అందుతుందని తెలిపారు. చక్కని శరీరాకృతి: చెప్పులు లేకుండా నడవడం వల్ల పాదాలు, కాళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.

## అన్నం వండేటప్పుడు ఈ తప్పులు చేస్తున్నారా?

## చాలా బెనిఫిట్స్ మిస్ అయినట్లే!

మనలో చాలా మంది అన్నం వండడం చాలా సులభమని అనుకుంటారు. కానీ,వండుతున్నప్పుడు ఏ చిన్న పొరపాటు జరిగినా అన్నం తినలేని విధంగా మారిపోతుంది. బియ్యంతో మీరు బిర్యానీ చేసినా,పులావ్ చేసినా, బగారా రైస్ చేసినా చివరకు అన్నం వండినా అది పర్ఫెక్ట్‌గా రావాలంటే కొన్ని చిట్కాలు తప్పక పాటించాల్సిందేనని నిపుణులు అంటున్నారు. ఈ జాగ్రత్తలు పాటించి వండితే అన్నం ఆరోగ్యకరంగా, రుచిగా ఉంటుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**నీటి పరిమాణం:** అన్నం వండే సమయంలో నీటి పరిమాణం చాలా ముఖ్యమైనది. నీళ్లు కొంచెం ఎక్కువైతే అన్నం గుజ్జుగుజ్జుగా తక్కువైతే గింజలు గింజలుగా మారుతుంది. అందుకే నీరు సరిపడా ఉండేలా చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇందుకు మీరు చేయాల్సిందల్లా ఒక కప్పు బియ్యానికి రెండు కప్పులు లేదా ఒకటిన్నర కప్పుల నీరు పోస్తే అన్నం చక్కగా ఉంటుందని అంటున్నారు.

**నానబెట్టకుండా వండటం:** ఈ మధ్య కాలంలో చాలా మంది బియ్యం నానబెట్టకుండానే అన్నం వండేస్తున్నారు. అయితే, అన్నం రుచిగా, ఆరోగ్యకరంగా ఉండాలంటే మాత్రం బియ్యం నానడం చాలా ముఖ్యమని చెబుతున్నారు. ముఖ్యంగా బిర్యానీ వంటి మసాలాలతో కలిపి వండుతున్నప్పుడు బియ్యం ఎంత బాగా నానితే అంత చక్కగా ఉంటుందని.. అలాగే అన్నం త్వరగా కూడా ఉడుకుతుందని అంటున్నారు.



**ఉప్పు వేయకుండా వండటం:** మనలో చాలా మంది ఉప్పు వేయకుండానే అన్నం వండేస్తుంటారు. అయితే, ఉప్పు వేసి వండటం వల్ల అన్నం మంచిగా ఉడకడమే కాకుండా రుచిగా కూడా ఉంటుందట.

**ఎక్కువ మంట మీద వండటం:** సమయం లేదనో ఆకలి వేస్తుందనో అన్నాన్ని త్వరగా అయ్యేందుకు హై ఫ్లేంలో పెట్టి వండేస్తుంటారు. అయితే, ఆరోగ్యకరంగా, రుచిగా ఉండాలంటే బియ్యాన్ని ఎక్కువ సేపు ఉడికించాలని చెబుతున్నారు. ఎక్కువ మంట మీద ఉడికించడం వల్ల బియ్యం పోషకాలను కోల్పోయే అవకాశాలు ఉన్నాయని వివరిస్తున్నారు.


**వండిన వెంటనే తినడం:** అన్నం వండిన వెంటనే తినకూడదని నిపుణులు అంటున్నారు. ఇలా తినడం మంచి అలవాటు కాదని చెబుతున్నారు. స్టవ్ ఆఫ్ చేసిన తర్వాత కాసేపు అలా వదిలేస్తే అన్నం మరింత రుచిగా, చక్కటి అవుతుందని తెలిపారు.

**పదే పదే కలపడం:** అన్నం వండుతున్న సమయంలో చాలా మంది మధ్యలో పదే పదే కలుపుతుంటారు. కానీ మెతుకు పగలకుండా అన్నం మంచిగా ఉండాలంటే వండేటప్పుడు ఎక్కువ సార్లు కలపకూడదని సూచిస్తున్నారు. ఇలా తరచూ కలపడం వల్ల మెతుకులు విరిగి అన్నం మెత్తగా మారుతుందని అంటున్నారు.

**శుభ్రంగా కడగడం:** ఇంకా మీరు వండుతున్న బియ్యం ఎలాంటిదైనా, ఎంత ఖరీదైంది అయినా సరే వండేముందు తప్పకుండా కడగాలని సూచిస్తున్నారు. వండే ముందు రెండు లేదా మూడు సార్లు కడగడం వల్ల బియ్యం శుభ్రం అవ్వడమే కాకుండా చక్కగా ఉడుకుతుందని వివరిస్తున్నారు.

## శివుడిని నిస్వార్థంగా పూజించిన గొల్లవానికి శివుడు ఏం చేశాడు?

శివ భక్తుడిని చూసిన గొల్లవానికి సైతం శివయ్యను పూజించుకోవాలన్న ఆశ కలిగింది. ఆ విషయాన్నే శివ భక్తుడికి చెప్పి అనుమతి కోరాడు. దీనికి మహా భక్తుడు సైతం అంగీకరించాడు. దీనికి కారణం లేకపోలేదు. అతన్ని గమనించిన శివ భక్తునికి ఆ గొల్లవాని మొహంలో అమాయకత్వం తప్ప అసూయ అహంకారం కనిపించలేదు. చదువు లేకున్నా మాటలో సంస్కారం ఉంది. పేదవాడు అయినా కూడా శుభ్రంగా ఉతికిన వస్త్రాలు ధరించాడు. పైగా శివ నామ స్మరణతో పువ్వులు తెస్తాను అంటున్నాడుజ ఇస్తున్నది శివయ్యకే కదా అని చాలా సంతోషంగా అంగీకరించాడు.



శివుడే వరం ఇచ్చినట్టుగా పొంగిపోయిన గొల్లవాడు.. ప్రతి రోజు శివ నామ స్మరణ చేస్తూ పూలను తెచ్చి ఇవ్వడం నిత్యకృత్యంగా చేసుకున్నాడు. పూజ జరిగే సమయంలో కిటికీలో నుంచి చూసి శివ నామ స్మరణ చేస్తూ పొంగిపోయే వాడు. ఆ తరువాత కొంత కాలానికి ఇరువురికి కైవల్య ప్రాప్తి కలిగింది. శివ భక్తుడి కోసం శివ గణాలు వచ్చారు. ఆ గొల్లవాని కోసం శివుడు పూల పల్లకిని పంపించాడు. అది గమనించిన శివభక్తునికి గొల్లవాని కోసం పల్లకి ఎందుకొచ్చిందని అడిగాడు. అతను నిత్యం శివనామ స్మరణ చేస్తూ శివ పూజ కోసం పూలు తెచ్చి భక్తిగా సమర్పించేవాడు. అతను తెచ్చిన పూలు శివుని పాదాల చెంతకు చేరేవి. అందుకే శివయ్య పూల పల్లకి పంపాడని శిగణాలు చెప్పారు. శివ గణాలతో వెళ్లిన శివ భక్తుని కన్నా ముందే పుష్ప పల్లకీలో ఆ గొల్లవాడు శివుని సన్నిధి చేరుకున్నాడు.

## ఈ పాలతో వంటలే కాకుండా అందాన్ని పెంచుకోవచ్చట!

## మీరు ట్రై చేయండిలా!

మనం వంటకాల తయారీలో వాడే కొబ్బరి పాలు సౌందర్య సంరక్షణలో కూడా ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలు పొందవచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఇందులోని విటమిన్ ఎ, సి, క్యాల్షియం, ఐరన్, సహజ ప్రోటీన్స్ లాంటి ఎన్నో పోషకాలు ఉండటం వల్ల వీటిని చర్మ, కురుల సంరక్షణకు ఉపయోగించవచ్చని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**చర్మానికీ:** కొబ్బరి పాలలోని ఫ్యాటీ యాసిడ్లు చర్మానికి తేమనందించి నిగనిగలాడేలా చేస్తాయని నిపుణులు అంటున్నారు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు,కాపర్ చర్మంపై మృతకణాలను తొలగిస్తాయని వెల్లడిస్తున్నారు. ఇంకా ముడతలు, మచ్చలు తగ్గించి, యవ్వన చర్మాన్ని ఇస్తాయని వివరిస్తున్నారు. మొటిమలు, ఎగ్జిమా, సొరియాసిస్ వంటి చర్మ సమస్యలను తగ్గిస్తాయనిచెబుతున్నారు. అంతేకాకుండా,ఆలివ్ నూనె, కొబ్బరి పాలను 2:1 నిష్పత్తిలో కలిపి మేకప్ రిమూవర్‌గానూ వాడుకోవచ్చని సూచిస్తున్నారు.

**కురులకీ:** పొడిబారిన కురులకు కొబ్బరిపాలు తేమను అందిస్తాయని నిపుణులు అంటున్నారు. ఇందులోని విటమిన్లు, ఖనిజాలు, కెరటిన్ వంటివి కుదుళ్లను దృఢంగా చేస్తాయని వెల్లడిస్తున్నారు. ప్రొటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు దెబ్బతిన్న కురులను బాగుచేస్తాయని వివరిస్తున్నారు. అందుకే, వీటిని షాంపూతో కలిపి సహజ కండిషనర్‌లానూ వాడుకోవచ్చని చెబుతున్నారు.

**బరువు నియంత్రణకూ:** ముఖ్యంగా కొబ్బరిపాలలో మీడియం -చైన్ ట్రైగ్లిజరాయిడ్స్ అనే శాచ్యురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి మెటబాలిజాన్ని మెరుగుపరిచి బరువు అదుపులో ఉండేలా చేస్తాయని వెల్లడిస్తున్నారు. ఇంకా కొబ్బరి పాలు షుగర్ లెవెల్‌ను నియంత్రిస్తాయని అంటున్నారు. కొవ్వుని కరిగించడమే కాకుండా.. రోగనిరోధకతను పెంచి ఎముకలకు బలాన్నీ ఇస్తాయని తెలిపారు. వీటిలోని శాచ్యురేటెడ్ ఫ్యాట్‌లు గుండె ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు ఇన్‌ఫ్లమేషన్ తగ్గిస్తాయని అంటున్నారు.



**తల్లిపాల ఉత్పత్తికీ:** కొబ్బరిపాలలోని విటమిన్లు, ఖనిజాలు ప్రసవంలో పిండం ఎదుగుదలకు సాయపడతాయని అంటున్నారు. ఇంకా వీటిల్లోని లారిక్ యాసిడ్ తల్లిపాల ఉత్పత్తిని పెంచుతుందని చెబుతున్నారు. గర్భధారణ సమయంలో వచ్చే కీళ్ల నొప్పులనూ, రక్తహీనతలను తగ్గిస్తాయని వివరిస్తున్నారు. అయితే, క్యాలరీలు ఎక్కువ ఉంటాయి.. కాబట్టి, అవసరమైనంతే వాడుకోవాలని సూచిస్తున్నారు.

**ఇలానూ వాడుకోవచ్చు:** కొబ్బరి పాలను కాఫీ, స్మూతీ, ప్రొటీన్ షేక్, ఓట్‌మీల్, సెరియల్స్ లాంటి వాటిలో కలుపుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. బెర్రీలు, బొప్పాయి లాంటి పండ్ల ముక్కలపైన చల్లుకోవచ్చని అంటున్నారు. మలేసియన్ కొబ్బరిపాలలో ఆవు, మేక పాలల్లో కంటే అధికంగా యాంటీ ఆక్సిడెంట్ల ఉంటాయని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఇంకా వీటిలోని ఫినోలిక్ పదార్థం ఒత్తిడి వల్ల శరీరంలోని ప్రొటీన్,డీఎన్ఏ,లిపిడ్‌లు పాడై పోకుండా కాపాడుతుందని తెలిపారు.

అయితే, బయట కొనే కొబ్బరి పాలపై లేబుల్ చెక్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బీపీఏ ఫ్రీ ఉన్నవీ, కేవలం కొబ్బరి, నీళ్లు మాత్రమే ఉన్నవీ ఎంచుకుంటే మేలని సలహా ఇస్తున్నారు. ఎలాంటి చక్కెరలూ కలపకుండా ఉండే కార్టాన్ల ను ఎంచుకోవాలని చెబుతున్నారు. తక్కువ కెలొ రీలు ఉండాలంటే పలుచగా ఉండే, లైట్ క్యాన్ డ్ కొబ్బరిపాలను ఎంచుకోవచ్చని అంటు న్నారు. ఇంకా ఇవేవీ వద్దనుకుంటే తాజా కొబ్బరి పాలను ఇంట్లోనే తయారుచేసుకుంటే ఇంకా మంచిదని చెబుతున్నారు. కొబ్బరిని మెత్తగా మిక్సీ పట్టి, రెండు కప్పుల పాలకు నాలుగు కప్పుల నీళ్లను కలిపేసి వడకట్టుకుంటే తాజా కొబ్బరిపాలు తయారవుతాయని వివరిస్తున్నారు.

సోమవారం,
ఆగస్టు 25, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## టి జి ఆర్ టి సి ఎం. డి గారి ఆదేశానుసారంగా మంథని డిపో నుండి టూర్ ప్యాకేజీ తయారు చేయబడినది.




**మంథని రూరల్ :**అందులో భాగంగా మంథని ఆర్టీసీ డిపో నుండి
1) అహోబిలం
2) శ్రీశైలం మల్లికార్జున స్వామి టెంపుల్ దర్శనానికి సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ గారు ఒక ప్రకటనలో తెలియజేశారు .అట్టి బస్సు ఈనెల 31 న సాయంత్రం 4 గంటలకు మంథని నుండి బయలుదేరి 1 వ తేదీన శ్రీశైలం దర్శనం చేసుకొని అక్కడి నుండి తిరుగు మార్గంలో అహోబిలం దర్శనం చేసుకొని నేరుగా బయలుదేరి 2 తేదీ ఉదయం 8 గంటల వరకు మంథని కి చేరుకునును.ఇట్టి ప్రయాణానికి గాను బస్ చార్జీలు పెద్దలకు రూ.2500, పిల్లలకు రూ. 1800 గా నిర్ణయించినట్లు డిపో మేనేజర్ గారు పేర్కొన్నారు.కావున ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియ జేయడమైనది.బస్సు బుకింగ్ వివరాల కొరకు 9959225923,9948671514 నెంబర్ లో సంప్రదించగలరు.( టికెట్స్ బుకింగ్ కొరకు ఫోన్ పే , గూగుల్ పే సౌకర్యం కూడా ఉంది )ద

## మంథని శాఖ గ్రంధాలయ ఆవరణలో బోరు నిర్మాణం








**మంథని,ఆగస్టు 24:**మంథని శాఖ గ్రంథాల యము ఆవరణలో రీడర్స్ సౌకర్యార్థం బోరు నిర్మాణం చేశారు. మోటారు బిగించి నల్లాలు ఏర్పాటు చేశారు. బోరు నిర్మాణానికి మంచినీటి నల్ల సౌకర్యం ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్ర మలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ఏర్పాటు చేసినట్లు పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తెలిపారు.మంథని శాఖ గ్రంధాలయంలో బోరు నిర్మాణం చేపట్టి మోటారు, నల్లాలు ఏర్పాటు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ లకు రీడర్స్ ధన్యవాదాలు తెలిపారు.

## తుంగతుర్తి లో పడకేసిన పారిశుధ్యంయి -ప్రజల జీవితాలతో చెలగాటం

### తుంగతుర్తి లోని 6వ వార్డ్ లో వర్షపు నీరుు-ఇండ్ల లోని మురుగు నీటితో అవస్థలు పడుతున్నా ప్రజలు అధికారులు స్పందించి వెంటనే తొలగించాలి



**తుంగతుర్తి సూర్యాపేట జిల్లా ఆగష్టు 24 :** తుంగతుర్తి మండలం లో 6వ వార్డ్ లో వర్షపు నీరు ఇండ్ల లోని మురుగు నీరు చేరి ఇండ్ల లోకి దురు వాసన,దోమల తో ప్రతి రోజు ఇబ్బందులు పడుతు న్న 6వ వార్డ్ ప్రజలు వెంట నే అధికారులు స్పందించి మురుగు నీటిని తొలగించి ప్రజలు జబ్బుల బారిన పడకుండ చూడాలని ప్రజల విన్నపం. వర్షాలు ఆగి 5రోజులు అవుతున్న తుంగతుర్తి గ్రామ పంచాయతీ అధికారులఅలసత్వం తో తుంగతుర్తి గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్న అధికారులలో స్పందన లేదు.పడకేసిన పారిశుధ్యం అస్తవేస్తంగా డ్రైనేజి వేవస్థ, డ్రైనేజీ లలో చెత్తను తొలగించడంలో విఫలం ఐన గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది తుంగతుర్తి స్పెషల్ ఆఫీసర్ తహసీల్దార్ వెంటనే స్పందించి ప్రజల ఆరోగ్యం కాపాడాలని 6వ వార్డ్ ప్రజల విన్నపం.

## మట్టి గణపతిని మహాగణపతిని పూజిద్దాం

### పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం అవుదాం



**సిద్ధిపేట :**సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద సంకల్ప స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నేడు శ్రీకారం చుట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చేతుల మీదుగా మట్టి ప్రతిమలను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి గణపతి మహాగణపతిని పూజిద్దామని పర్యావరణ పరిరక్షణకు కంకణబద్ధం అవుదామని ఆయన పిలుపునిచ్చారు మట్టి గణపతి శ్రేయస్సుకరమని ఆయన పేర్కొన్నారు మట్టి గణపతి పూజిస్తే పర్యావరణానికి మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు విద్యార్థులు ప్రజలు అటువైపు ఆలోచన చేయాలని ఆయన కోరారు గ్రామాల్లో చెరువులు కుంటలు రసాయన గణపతి ల వల్ల కాలుష్యం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు చెరువుతో ఎంతోమంది ఆధారపడతారని ఆయన పేర్కొన్నారు పర్యావరణ పరిరక్షణకు అలాంటి చెరువులను రక్షించుకోవలసిన బాధ్యత మన పైన లేదా అని ఆయన ప్రశ్నించారు మన సనాతన ధర్మాన్ని దృష్టిలో పెట్టుకొని గణపతి నవరాత్రులు భక్తి భావనతో జరుపుకోవాలని ఆయన కోరారు ఈనెల 26న హై స్కూల్ కాలేజీ విద్యార్థులకు మట్టి వినాయకులు ఉచితంగా పంపిణీ చేపడుతున్నట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సంకల్ప సంస్థ సభ్యులు దొంతుల భూపతి బండి రవి వేముల శ్రీనివాస్ చదిరాల మనోహర్ మణిదీప్ సంకల్ప సంస్థసభ్యులు పాల్గొన్నారు

# పంట చేలను ధ్వంసం చేస్తున్న పందులు

### పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**మంథని, ఆగస్టు 24:** మంథని మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డు గంగాపురి పరిసర ప్రాంతాల్లో ఊర పందులు పంటలను ధ్వంసం చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. పత్తి చేలల్లో చొరబడి పత్తి మొక్కలను కొరికేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి పొలాల్లో కూడా గుంపులు గుంపులుగా చొరబడి పంటను నాశనం చేస్తున్నాయని రైతులు అంటున్నారు. నివాస గృహాల చెంత విధ్వంసం సృష్టిస్తున్నాయని మహిళలు అంటున్నారు. పందుల పెంపకం దారులు వాటికి సరైన గూడు ఏర్పాటు చేయకపోవడంతో విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. పందుల పెంపకం దారులు వాటికి హాస్టల్ల వద్ద, ఫంక్షన్ల వద్ద మిగిలిపోయిన ఆహార పదార్థాలను తెచ్చి వేస్తున్నారు. పందులు ఇళ్లల్లో తిరగడంతో మెదడు వాపు వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఊరుకు దూరంగా పందులను పెంచాల్సిన యజమానులు వాటిని గాలికి వదిలి వేయడంతో ఇష్టారీతిగా తిరిగి పంటలను ధ్వంసం చేస్తున్నాయని రైతులు అంటున్నారు. పందుల పెంపకం దారులకు చెప్పిన పెడచెవిన పెడుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పందులను నివారించడానికి మునిసిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి మాత జయంతి వేడుకలు

### ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసే 145 మందికి వైద్య పరీక్షలు
### ఆలయ ఫౌండర్ చైర్మన్ పోలా. వాణి కోటేశ్వరరావు




**తుంగతుర్తి సూర్యాపేట జిల్లా ఆగస్టు 24 :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలను పురస్కరించుకొని హైదరాబాదులోని చందానగర్ ఆలయంలో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ఆలయ ఫౌండర్ చైర్మన్ పోలా. వాణి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుమారు రెండు వందల మంది భక్తులు కుంకుమార్చన వాసవి మాత పారాయణం చేశారు మూడు వందల మంది పైన శ్రీ వాసవి మాత దర్శనం చేసుకున్నారు. వీరికి చైర్మన్ అల్పాహారం మరియు భోజనం ఏర్పాటు చేశారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసే 145 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మారం వెంకట్ బాదం సాయిబాబు, ఉష రాణి సత్యనారాయణ మరియు మెంబెర్స్ బాలయ్య , పృథ్వి , హిరహ్మాయి , రాణి సుధాకర్ రచూరి రాము, సుదర్శన్ రావు, రాములు, జితమన్యు ఆర్య వైష్య సంగం , భక్తులు పాల్గొన్నారు.

# యూట్యూబ్ కళాకారుల సమావేశం

### సృజనాత్మకతతో పాటు బాధ్యత కూడా అవసరం - నారామల్ల కృష్ణ




**మంథని, ఆగస్టు 24:**కళాకారులకు నిలయమైన మంథని నియోజకవర్గంలోని మంథని,రామగిరి, ముత్తారం, కమాన్ పూర్ మండలాలకు చెందిన యూట్యూబ్ కళాకారులతో రచయిత, డైరెక్టర్ నారామల్ల కృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశం మనందరికీ ఒక గొప్ప అవకాశం అని అన్నారు. యూట్యూబ్ వేదిక ప్రతి ఒక్కరికి తమ ప్రతిభను ప్రపంచానికి చూపే అవకాశం ఇస్తోందని అన్నారు.సంగీతం, నటన,జ్ఞానం, వినోదం-ఏ రంగమైనా మనం సృష్టించే కంటెంట్ సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే మన ప్రతిభను పంచుకోవడం ద్వారా మనం జీవనోపాధి పొందడమేకాక కాక సమాజంలో కూడా గౌరవం దక్కుతుందని తెలిపారు. అపారమైన ప్రతిభ కలిగిన కళాకారులు సరైన వేదిక లేక, అవకాశాలు రాక మరుగున పడిపోతున్నారని అన్నారు. వారిలోని ప్రతిభను నైపుణ్యాన్ని వెలుగులోకి తెచ్చే విధంగా ఈ వేదిక పనిచేస్తుందని అన్నారు. కళలకు,నటనకు ఎల్లలు లేవని అన్నారు.అన్ని విభాగాల కళాకారులు అందరూ ఒక తాటిపై వచ్చి ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలని కోరారు. మండలంలోని కళాకారులు 95739 00210 సంప్రదించాలని కోరారు. దీనికోసం త్వరలో కమిటీని వేసి భవిషత్తు కార్యచరణ తీసుకుని కళాకారులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులు సాదుల శ్రీనివాస్,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మేకల మారుతి యాదవ్, యూట్యూబ్ కళాకారులు పసరకొండ నరేష్, జెట్టి శంకర్,శ్రీనివాస్,శివమణి,దబ్బెట శంకర్,దాసరి ధర్మేందర్, వేణుగోపాల్, రాజేశ్వరి,గడ్డం రాజు యాదవ్ పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రులు భక్తి, సేవ, సామాజిక స్ఫూర్తి కలిపి జరుపుకునే పవిత్ర ఉత్సవాలు. సనాతన ధర్మ ప్రచార సమితి - తెలంగాణ పక్షాన ఈ వేడుకల్లో చేయగల కొన్ని మంచి కార్యక్రమాలు సూచిస్తున్నాము

**పెనుగొండ కిరణ్ :**ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి రోజు గణపతి హోమం, అర్చనలు, హారతి కార్యక్రమాలు నిర్వహించడం వినాయక సహస్రనామ పారాయణం, గణపతి అష్టోత్తర శతనామావళి పారాయణం బాలబాలికలకు గణపతి కథలు, వినాయకుడి విశిష్టత పై ప్రవచనాలు ధర్మ ప్రచార కార్యక్రమాలు "వినాయక నవరాత్రి ధర్మ సందేశం" అనే చిన్న పుస్తకాలు లేదా పాంప్లెట్లు భక్తులకు పంపిణీ చేయడం.గణపతి గీతాల పోటీలు, శ్లోక పఠన పోటీలు పిల్లల కోసం నిర్వహిం చడం.వినాయకుడి ప్రాముఖ్యతపై ఆధ్యాత్మిక బోధన కార్యక్రమా లు. సేవా కార్యక్రమాలు, ప్రతి రోజు అన్నప్రసాదం లేదా త్రాగు నీరు, పాలు,పానకం వితరణ పేదలకు పుస్తకాలు, విద్యా సామగ్రి పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, ఆహారం అందించడం పర్యావరణ కార్యక్రమాలు విగ్రహాల ప్రోత్సాహం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులు సహజమైన మట్టి విగ్రహాలు పంపిణీ.పచ్చదనం కోసం చెట్లు నాటే కార్యక్ర మం "హరిత వినాయకుడు-స్వచ్ఛ వినాయకుడు"అవగాహన ర్యాలీ లు.సాంస్కృతిక కార్యక్రమాలు వినాయక చరిత్ర ఆధారంగా నాట కాలు, హరిదాసుల కీర్తనలు, భజనలు, యువత కోసం గణపతి పాటల, నృత్య పోటీలు, సాంప్రదాయ బొమ్మల ప్రదర్శన (కొలు వులు) ఇలా ఆధ్యాత్మికత, సేవ, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృ తికఅంశాలు కలిపిచేస్తే సమాజానికి మంచి సందేశం చేరుతుంది

# మంథని గౌడ పెత్తందారుల చేతిలో బందీ అయిన గౌడ సంఘం

### గౌడ్ కు గౌడే శత్రువు
### చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు





**మంథని రూరల్ :**మంథని లో చెట్లు ఎక్కి కుల వృత్తిని నమ్ముకొని చాలి చాలని జీవనం సాగిస్తున్న గౌడన్నలు కులవృత్తిని సజీవంగా కాపాడుకుంటూ వృత్తినే దైవంగా భావిం చి కొనసాగిస్తున్న తరుణంలో కొంత మంది పెత్తం దార్ల చేతు ల్లో సంఘం బంది ఐపోయి కన్నీరు కారుస్తున్న ఈ తరుణంలో గంగాపురి నిరుపేద గౌడ గీత కార్మికులు పెత్తం దార్ల చేతుల్లో బంధి అయినా సంఘాన్ని బయటికి తీసుకు వచ్చే తరుణంలో మాపై అనేక తప్పుడు సమాచారం ఇస్తు భయభ్రాంతులకు గురి చేస్తు న్నారు అధికారులు ఇప్పటికైన ఆలోచన చేయండి మా చాలి చాలని బతుకులను మీరు మా కష్ట జీవులపై కాకుండ మంథని చౌరస్తా లోచిరు వ్యాపారస్తులకు అధిక వడ్డీలకు ఫైనాన్స్ ఇస్తు వాల్ల రక్తాన్ని జలగల్లగా తాగుతున్న వారు మీకు మా పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నవారు కనబడుతలేర వాళ్లు ఎరోజైన చెట్లు ఎక్కి కుల వృత్తిని నమ్ముకొని కల్లు అమ్మినార వాళ్లు దోసుకున్న వాటిని కష్టాన్ని నమ్ముకొని వున్న కార్మికులకు అంద చేయకుండా మమ్మల్నే ఇబ్బందులకు గురి చేస్తారా ఇది మంథని ప్రజానీకానికి తెలియాల్సిన అవసరం వుంది మేము గతా సంవ త్సరకాలంగా వారిపై మీకు దరఖాస్తు చేస్తే ఈ రోజు వరకు నమ్ముకుని జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబాలను ఆ నేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తర మా చావులే మికు ముఖ్యం అనుకుంటే మంథని అంబేద్కర్ చౌరస్తాలో మా గంగాపురి నిరుపేద గౌడ కుటుంబాలు ప్రాణాలు తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాయి ఈరోజు కుల వృత్తి లో భాగంగా చెట్లు గీసే తరుణంలో మాపై మంథని గౌడ సంఘం పెత్తం దార్లు వచ్చి మాపై దాడికి సుపారి గ్యాంగ్ ను తీసుకు వచ్చి మమ్మల్ని గొడ్డల్లతో నరికే ప్రయత్నంలో మేము అక్కడి నుండి వెల్లి పోవడం జరిగింది మా ఈత చెట్లను ఈస్టాను సారంగా గొడ్డళ్ళతో నరికి విధ్వంసం చేసి వెల్లి పోయారు వారు మాపై దాడికి వచ్చి నప్పుడు అబ్కారీ సిఐ కి ఫోన్ చేసిన కూడ అక్కడికి రాలేదు ఇప్పటికైన అధికారులు స్పందించి మాకు జరిగిన నష్టానికి నష్ట పరిహారం వారితో ఇప్పించాలని చట్ట పరంగా దాడి చేసిన వారి అందరినీ శిక్షించాలని కోరుతున్నాము వారిపై చర్యలు తీసుకొని ఎడల పై అపిసర్ కి తెలియజేయడం జరుగు తుంది గంగాపురి గౌడ సంఘంనికి అబ్కారీ సిఐ వెంటనే స్పందించి తగు చర్యలు వారిపై తీసు లని గంగాపురి గౌడ సంఘం కోరుతున్నారు.

## అసలు జంక్ ఫుడ్ అంటే ఏమిటి..? దీన్ని తింటే ఎలాంటి దుష్పరిణామాలు కలుగుతాయి..?

సాయంత్రం అయిందంటే చాలు.. చాలా మంది జంక్ ఫుడ్ తినేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. వేడి వేడిగా నూనెలో వేయించి తీసే పకోడీలు, పునుగులు, బజ్జీల వంటి వాటితోపాటు పిజ్జాలు, బర్గర్స్, చాట్, చిప్స్ వంటివి తినేందుకు ఇష్టపడు తుంటారు. సాయంత్రం సమయంలో సహజంగానే చాలా మందికి కాస్త ఆకలిగా అనిపిస్తుంది. దీంతో జంక్ ఫుడ్‌ను తిని పొట్ట నింపుకుంటారు. అయితే వాస్తవానికి ఇలా జంక్ ఫుడ్‌ను తరచూ తినడం అసలు ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు.జంక్ ఫుడ్ అంటే.. అత్యధికంగా ప్రాసెస్ చేయబడిన ఆహారాలు అని అర్థం. ఇవి క్యాలరీలను అధికంగా ఇస్తాయి.పోషకాలు అసలు ఏమాత్రం ఉండవు. విటమిన్లు, మినరల్స్,ఫైబర్ వంటి పోషకాలు ఈ పదార్థాల్లో ఉండవు. తీవ్రమైన అలసట, నీరసం..జంక్ ఫుడ్ అంటే యువతకు పిజ్జాలు, బర్గలు, ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్, శీతల పానీయాలు, చాక్లెట్లు, కేకులు గుర్తుకు వస్తాయి. కానీ బజ్జీలు, సమోసాలు వంటివి కూడా జంక్ ఫుడ్ కిందకే వస్తాయి. అవేమో విదేశీ జంక్ ఫుడ్, ఇవి స్వదేశీ జంక్ ఫుడ్ అన్నమాట. వాటికి, వీటికి పెద్ద తేడా ఉండదు. వేటిని తిన్నా కూడా ఆరోగ్యానికి హానికరమే. జంక్ ఫుడ్ వాస్తవానికి చాలా రుచిగా ఉంటుంది. కనుకనే చాలా మంది ఆ రుచికి దాసోహం అంటారు.తిన్న కొద్దీ తినాలపిస్తుంది. అందుకు కారణం వాటిల్లో వాడే పదార్థాలే అని చెప్పవచ్చు. వాటి వల్ల ఆరోగ్యంపై తీవ్ర దుష్పరిణామాలు ఏర్పడుతాయి. జంక్ ఫుడ్‌లో రిఫైన్ చేయబడిన పిండి పదార్థాలు, చక్కెరలు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను అమాంతం పెంచేస్తాయి. దీని వల్ల కణాలకు త్వరగా గ్లూకోజ్ లభించదు. దీర్ఘకాలంలో ఇది డయాబెటిస్‌కు దారి తీస్తుంది. తీవ్రమైన అలసట, నీరసం, బద్ధకం కూడా ఉంటాయి. అందుకనే కొందరు జంక్ ఫుడ్ తిన్న వెంటనే బద్ధకంగా కనిపిస్తారు.జంక్ ఫుడ్‌లో ఫైబర్ అసలే ఉండదు. ఉన్నా చాలా తక్కువ మొత్తంలో ఉంటుంది.అందువల్ల అలాంటి ఫుడ్స్‌ను తింటే జీర్ణ వ్యవస్థపై ప్రభావం పడుతుంది.

# క్రికెట్‌కు వీడ్కోలుకు పలికిన ఛెతేశ్వర్ పుజారా

భారత క్రికెట్‌కు 'నయా వాల్'గా పేరు గాంచిన సీనియర్ టెస్ట్ ప్లేయర్ ఛెతేశ్వర్ పుజారా అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్‌ను ప్రకటించాడు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. 2023లో ఆస్ట్రేలియా పర్యటనలో జట్టు నుంచి చోటు కోల్పోయిన తర్వాత పుజారా గత కొన్నాళ్లుగా ఫామ్ లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. దీంతో అతను తిరిగి జట్టులోకి రావడం కష్టంగా మారింది. దేశవాళీ క్రికెట్‌లో మంచి ప్రదర్శనలు చేసినప్పటికీ, సెలెక్టర్ల నుంచి పిలుపు రాలేదు. దీంతో ఇకపై తనకు జట్టులో చోటు దక్కడం కష్టమని భావించిన అతడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక పుజారా నిర్ణయాన్ని పలువురు క్రికెటర్‌లు స్వాగతిస్తున్నారు.కెరీర్ పరంగా చూసుకుంటే.. పుజారా 103 టెస్ట్ మ్యాచ్‌లు ఆడగా.. 43.60 సగటుతో మొత్తం 7,195 పరుగులు చేశారు. ఇందులో 19 సెంచరీలు మరియు 35 అర్ధ సెంచరీలు ఉన్నాయి. 2018-19లో ఆస్ట్రేలియా గడ్డపై జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో పుజారా అద్భుతమైన ప్రదర్శన కనబరిచి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు గెలుచుకున్నారు. ఆ సిరీస్‌లో మొత్తం 521 పరుగులు చేసి, భారతదేశం తొలిసారిగా ఆస్ట్రేలియాలో టెస్ట్ సిరీస్‌ను గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించారు. అయితే టెస్ట్‌లలో రాణించిన పుజారా వన్డేలలో రాణించలేక పోయాడు. తన క్రికెట్ కెరీర్‌లో కేవలం 5 వన్డేలు మాత్రమే ఆడారు. క్రీజులో ఎక్కువ సేపు నిలబడి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించే



పుజారాని చూసి రాహుల్ ద్రవిడ్ తర్వాత, పుజారాను 'నయా వాల్' అని పిలిచేవారు.

# ఉత్తుత్తి మాటలే కేంద్ర ప్రభుత్వ పన్ను సంస్కరణలతో ప్రయోజనం అంతంతే

న్యూఢిల్లీ, : దేశానికి, దేశ ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకే ఈ సంస్కరణలంటూ ఊదరగొడుతూ వస్తున్న మోదీ సర్కారు.. గడిచిన 11 ఏండ్లలో తీసుకున్న ఏ నిర్ణయంతోనూ ఎవరికీ పెద్దగా ఒనగూరిన లాభమేమీ లేకపోవడం గమనార్హం. ముఖ్యంగా పన్నుల విషయానికొస్తే.. కార్పొరేషన్, వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ)ల్లో కోతలు పెట్టినా.. సంపద పన్ను రద్దు చేసినా ఫలితం శూన్యమేనన్న అభిప్రాయాలున్నా యి. ఎల్‌టీసీజీ, కొత్త ఐటీ చట్టానిదీ ఇంతే.ఇదీ సంగతి.అన్నింటా తన వారికి, తన రాష్ట్రానికి పెద్దపీట వేయడం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకే చెల్లిందని చెప్పవచ్చు. గతంలో జరిగిన తన సౌదీ అరేబియా పర్యటనలో స్వరాష్ట్రం గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో ఆ దేశ సావరిన్ ఫండ్ పీఐఎఫ్ కార్యాలయం పెట్టేందుకు వీలుగా చట్టాన్నైతే సవరించేశారు మరి. డివిడెండ్, వడ్డీ, దీర్ఘకాలిక మూలధన లాభాలపై పన్నుల నుంచి పీఐఎఫ్‌కు మినహాయింపు కల్పించడం విశేషం.





వినియోగం, సేవింగ్స్ పెరిగాయాకేంద్రంలో మోదీ సర్కారు అధికారంలోకి వచ్చిన 2014-15 నుంచి 2024-25 వరకు ఈ పదేండ్లలో దేశ జీడీపీ కంటే డిమాండ్‌లో వాస్తవిక వృద్ధిరేటు సగటు తక్కువగానే ఉంటున్నది. జీడీపీ 6.2 శాతంగా ఉంటే.. వినియోగం వృద్ధి 6.1 శాతంగానే ఉన్నది. తయారీ రంగానిదీ ఇంతే. ఇక పొదుపు విషయానికొస్తే.

# డీమార్ట్ బంపర్ పండుగ ఆఫర్స్

పండుగలు వస్తున్నాయంటే చాలు, షాపింగ్ మాల్స్‌లో ఆఫర్ల హోరు మొదలవుతుంది. ఈసారి వినాయక చవితిని పురస్కరించుకుని డీమార్ట్ వినియోగదారులకు బంపర్ ఆఫర్లు అందిస్తోంది. కేవలం సగం ధరకే అనేక ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకొచ్చింది. మరి ఈ పండుగ సీజన్‌లో ఏయే ఉత్పత్తులపై ఎలాంటి డిస్కౌంట్లు ఉన్నాయో చూద్దాం.సగం ధరకే గ్రాసరీ స్, పప్పులువంటగదికి కావాల్సిన నిత్యావసరాలపై భారీ డిస్కౌంట్లు ఉన్నాయి. ఆర్గానిక్ కందిపప్పు (1 కేజీ) అసలు ధర రూ. 365 కాగా.. డీమార్ట్‌లో రూ. 182కే కొనుగోలు చేయవచ్చు. అదేవిధంగా సఫోలా మీల్ మేకర్ రూ. 150 నుంచి రూ. 75కి, ఎపిస్ క్లాసిక్ సీడెడ్ ఖర్జూరాలు (అర కేజీ) రూ. 199 నుంచి రూ. 99కి తగ్గాయి. ఈస్ట్రన్ కారం పొడి (అర కేజీ) కూడా రూ. 200 నుంచి రూ. 100కే లభిస్తోంది. పప్పులు, మసాలాలు వంటివి సగం ధరకే అందుబాటులో ఉండటం గమనార్హం.చాక్లెట్స్, బిస్కెట్స్‌పై భారీ ఆఫర్స్పిల్లల కోసం చాక్లెట్లు, బిస్కెట్లు కొనేందుకు ఇదే సరైన సమయం. సన్ ఫీస్ట్ డార్క్ ఫ్యాంటసీ యమ్మీఫిల్ పై ప్యాకెట్ రూ. 180 నుంచి కేవలం రూ. 83కే లభిస్తోంది. బ్రిటానియా గుడ్‌డే చోకోచిప్స్ (400 గ్రాములు) ప్యాకెట్ రూ. 150 నుంచి రూ. 75కి, కరాచీ చాయ్ బిస్కెట్ (400 గ్రాములు) రూ. 180 నుంచి రూ. 90కి తగ్గాయి. సువ వారు 100 రకాల బిస్కెట్లు, చాక్లెట్లు ఇలాగే సగం ధరకే లభిస్తున్నాయి.తక్కువ ధరలో.ఈ నెల డీమార్ట్‌లో అత్యధికంగా అమ్ముడవుతున్న వాటిలో కొన్ని ఉత్పత్తులు సగం ధరకే లభిస్తున్నాయి. ఉదాహరణకు.. రూ. 120 విలువైన బ్రిటానియా జిమ్ జామ్ పాప్స్ కుకీస్ రూ. 60కే, అలాగే రూ. 460 ఉండే బ్రిటానియా చీజ్ స్లైసెస్ రూ. 230కే లభిస్తు న్నాయి. ఇంటి





శుభ్రతకు వాడే సాని ఫ్రెష్ టాయిలెట్ క్లీనర్ రూ. 225కి బదులు రూ. 112కే అందుబాటులో ఉంది. ఆరోగ్యకరమైన ఆహారం కోసం చూసేవారికి.. రూ. 320 విలువైన యోగా బార్ మిల్లెట్ మ్యూస్లీ నట్స్ రూ. 160కి, బికాజీ చౌపతీ బేల్‌పురి (110 గ్రాములు) రూ. 49కి బదులు రూ. 24కే లభిస్తున్నాయి.కిచెన్ అప్లియాన్సెస్‌పై..కిచెన్‌కు అవసరమైన పెద్ద వస్తువులపైనా భారీ డిస్కౌంట్లు ఉన్నాయి. బటర్‌ఫ్లై స్టెయిన్‌లెస్ స్టీల్ కుక్కర్ (5.5 లీటర్లు) అసలు ధర రూ. 4,851 కాగా, ఇప్పుడు కేవలం రూ. 1,949కే లభిస్తోంది, అంటే రూ. 2,902 ఆదా చేసుకోవచ్చు. పిజియన్ హార్డ్ ఆనోడైజ్డ్ ప్రెషర్ కుక్కర్ (3 లీటర్లు) రూ. 3,445 నుంచి రూ. 1,699కి తగ్గింది. అంతేకాకుండా పర్సనల్ కేర్ ఉత్పత్తులైన చందన్ స్పర్శ సోప్ (150 గ్రా. 4 ప్యాక్) రూ. 220 నుంచి రూ. 110కి, లైఫ్‌బాయ్ లెమన్ అలో ఫ్రెష్ సోపులు (125 గ్రా. 7 ప్యాక్) రూ. 370 నుంచి రూ. 185కి లభిస్తున్నాయి. సంతూర్ ప్యూర్ గ్లో బాతింగ్ బార్ (125 గ్రా. 4 ప్యాక్) రూ. 405కి బదులు రూ. 202కే అందుబాటులో ఉన్నాయి. ఇంకా గ్రేస్, వివెల్, ఖాదీ వంటి బ్రాండ్ల ఉత్పత్తులు కూడా సగం ధరకే లభిస్తున్నాయి.మొత్తంగా ఈ వారం డీమార్ట్‌లో గ్రాసరీలు, కిచెన్ అప్లియాన్సెస్, పర్సనల్ కేర్ ఉత్పత్తులు, ఫర్నిచర్, డెకార్ వంటి దాదాపు అన్ని రకాల వస్తువులపై 50శాతానికి పైగా డిస్కౌంట్లు లభిస్తున్నాయి. కొన్ని ఉత్పత్తులపై 60-70శాతం వరకు డిస్కౌంట్ కూడా ఉంది. ఇది నెలాఖరు, పైగా పండుగ సమయం కావడంతో స్టాక్‌ను క్లియర్ చేయడానికి డీమార్ట్ ఈ భారీ ఆఫర్లను ప్రకటించిందని తెలుస్తోంది. కాబట్టి ఈ వారంలో షాపింగ్ చేయాలనుకునేవారు ఈ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవచ్చు..

# వరల్డ్ కప్ లక్ష్యంగా వైజాగ్ క్యాంప్ భారత 'ఏ' జట్టుతో రెండు డే-నైట్ మ్యాచ్‌లు

సొంతగడ్డపై జరుగబోయే వన్డే వరల్డ్ కప్‌లో భారత మహిళల జట్టు ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. స్థానిక పరిస్థితులను సొమ్ము చేసుకొని ఛాంపియన్లుగా నిలవాలని హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం గట్టిగానే అనుకుంటోంది. అనుకోవడమే కాదు.. ఈ మెగా టోర్నీ సన్నద్ధతను మరో రెండు రోజుల్లో ప్రారంభించనుంది. హర్మన్‌ప్రీత్ నేతృత్వంలో స్క్వాడ్‌లోని సభ్యులు విశాఖపట్టణంలోని శిక్షణ శిబిరంలో రాటుదేలనున్నారు. ఆస్ట్రేలియాతో సిరీస్‌కు ముందు వారం రోజుల పాటు జరిగే ఈ ట్రైనింగ్ క్యాంప్‌లో తమ మెలకువలకు మెరుగులు దిద్దుకోనున్నారు.వరల్డ్ కప్‌లో వైజాగ్ వేదికగా టీమిండియా రెండు కీలక మ్యాచ్‌లు ఆడనుంది. వీటిలో ఒకటి దక్షిణాఫ్రికాతో అక్టోబర్ 9న, రెండోది ఆస్ట్రేలియాతో అక్టోబర్ 12న. లీగ్ దశలో ఈ రెండింటా విజయం సాధిస్తే భారత్ ముందంజ వేసే అవకాశముంది. అందుకే వైజాగ్ స్టేడియం పిచ్, వాతావరణం మీద అవగాహనకు ఈ





శిక్షణ శిబిరం ఉపయోగపడుతుంది. అయితే.. వరల్డ్ కప్ స్క్వాడ్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, ఆల్‌రౌండర్ స్నేహ్ రానా.. ఈ ముగ్గురికి మాత్రమే గతంలో (2014లో) ఈ మైదానంలో ఆడిన అనుభవం ఉంది. కాబట్టి.. మిగతావాళ్లకు ఇక్కడి పరిస్థితులు అర్ధమయ్యేలా వారం రోజులు ఈ ట్రైనింగ్ క్యాంప్ నిర్వహిస్తోంది బీసీసీఐ.

# యూఎస్ యుద్ధం నుంచి గ్రాండ్‌స్లామ్ టోర్నీ

టైటిల్ ఫెవరేట్లుగా అల్కరాజ్, సిన్నర్

సీజన్ ఆఖరి గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్ యుద్ధానికి సమయం ఆసన్నమైంది. ఆది వారం నుంచి న్యూయార్క్‌లోని బిల్లీజీన్ నేషనల్ స్టేడియంలో యూఎస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీకి తెరలేవనుంది. గతానికి భిన్నంగా ఈసారి మిక్స్‌డ్ డబుల్స్ ద్వారా టోర్నీకి కొత్త కల రాగా, టైటిల్ వేట కోసం స్పెయిన్ నయా బుల్ కార్లోస్ అల్కరాజ్, ఇటలీ యువ సంచలనం జానిక్ సిన్నర్ సై అంటే సై అంటున్నారు. కోర్టులో కొదమ సింహాల్లా తలపడే ఈ ఇద్దరి మధ్య పోరు అభిమానులను మునివేళ్లపై నిలబెట్టడం ఖాయంగా కనిపిస్తున్నది. ప్రపంచ టాప్-2 ప్లేయర్లుగా కొనసాగుతున్న సిన్నర్, అల్కరాజ్ మరోమారు యూఎస్ ఓపెన్ టైటిల్‌పై కన్నేశారు. ఇటీవలే వింబుల్డన్ గెలిచి సిన్నర్ మంచి జోరు మీదుంటే తానేం తక్కువ కాదంటూ అల్కరాజ్ సంకేతాలు పంపుతున్నాడు.యూఎస్ ఓపెన్‌కు సన్నాహకంగా జరిగిన సిన్సినాటీ టోర్నీలో అల్కరాజ్‌ను టైటిల్ వరించగా, తుదిపోరులో సిన్నర్ అనారోగ్యంతో అర్ధాంతరంగా వైదొలిగాడు. సిన్నర్, అల్కరాజ్ చివరి ఏడు గ్రాండ్‌స్లామ్ టోర్నీ టైటిళ్లను పంచుకున్నారంటే వారి మధ్య పోటీ ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇటీవలి ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్ పోరు అభిమానులకు





పసందైన విందు అందించింది. సిన్నర్ గెలుస్తాడనుకున్న టైటిల్‌ను కడదాకా పోరాడి టైబ్రేక్‌లో సొంతం చేసుకున్న అల్కరాజ్ అందరి చేత శభాష్ అనిపించుకున్నాడు. ఐదున్నర గంటల పాటు సుదీర్ఘంగా సాగిన తుది సమరం సుదీర్ఘమైన ఫ్రెంచ్ ఓపెన్ చరిత్రలో ఒక మరుపురాని మ్యాచ్‌గా నిలిచిపోయింది.చిక్కినట్లే చిక్కి చేజారిన ఫ్రెంచ్ ఓపెన్ ఓటమికి ప్రతీకారాన్ని సిన్నర్ వింబుల్డన్‌లో తీర్చుకున్నాడు. పచ్చని పచ్చికపై స్పెయిన్ బుల్ అల్కరాజ్‌కు కళ్లెం వేస్తూ వింబుల్డన్ ట్రోఫీని ముద్దాడాడు. చివరి గ్రాండ్‌స్లామ్ అయిన యూఎస్ ఓపెన్ టైటిల్ ఈ ఇద్దరిలో ఎవరికి దక్కుతుంది అనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు దిగ్గజ ప్లేయర్ నోవాక్ జొకోవిచ్ రికార్డు స్థాయిలో 25వ టైటిల్‌పై కన్నేశాడు. ఎలాగైనా టైటిల్ కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో ఉన్న ఈ సెర్బియా యోధుడికి కొత్త కుర్రాళ్లు సిన్నర్, అల్కరాజ్ నుంచి ప్రమాదం పొంచి ఉంది. మరోవైపు మహిళల సింగిల్స్‌లో అరీనా సబలెంకా, ఇగా స్వియాటెక్, కొకో గాఫ్ టైటిల్‌ను ఒడిసిపట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నారు.

# కేరళలో అర్జెంటీనా మ్యాచ్


కొచ్చి: భారత ఫుట్‌బాల్ అభిమానులకు శుభవార్త! తాము ఎంతగానో ఆరాధించే ఆధునిక ఫుట్‌బాల్ దిగ్గజం, సాకర్ స్టార్ లియోనల్ మెస్సీ నేతృత్వంలోని అర్జెంటీనా..భారత్‌లో మ్యాచ్ ఆడబోతున్నది. ఈ ఏడాది నవంబర్‌లో కేరళలో జరిగే ఫిఫా ఫ్రెండ్లీ మ్యాచ్‌లో అర్జెంటీనా టీమ్ బరిలోకి దిగుతున్నది. కొచ్చి లేదా తిరువనంతపురం వేదికగా నవంబర్ 10 నుంచి 18వ తేదీ మధ్యలో జరిగే మ్యాచ్‌లో స్థానిక ఫుట్‌బాల్ టీమ్‌తో అర్జెంటీనా ఆడనుంది.ఈ విషయాన్ని కేరళ క్రీడాశాఖ మంత్రి అబ్దుర్‌రెహమాన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. 'లియోనల్ స్కాలోని కెప్టెన్సీలోని అర్జెంటీనా టీమ్ ఈ ఏడాది రెండు ఫిఫా ఫ్రెండ్లీ



మ్యాచ్‌లు ఆడనుంది. అక్టోబర్‌లో అమెరికాలో జరిగే మ్యాచ్‌లో పాటు నవంబర్‌లో భారత్‌లో మరో మ్యాచ్ ఆడుతుంది' అని అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ తమ అధికారిక ఎక్స్‌లో పోస్ట్ చేసింది.2022లో జరిగిన ఫిఫా ప్రపంచకప్ టోర్నీలో అర్జెంటీనా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఫైనల్లో మెస్సీసేన..ఫ్రాన్స్‌పై చిరస్మరణీయ విజయం సాధించింది

# బంపర్ ఆఫర్ అంటే ఇదీ అతి తక్కువ ధరకే డైలీ 3 డేటా 84రోజుల వ్యాలిడిటీ

గత కొంత కాలంగా బీఎస్ఎన్ఎల్ మంచి మంచి ఆఫర్లతో కస్టమర్లను అట్రాక్ట్ చేస్తుంది. ఇప్పటికే చాలా మంది బీఎస్ఎన్ఎల్ వైపు మళ్లారు. ఎయిర్ టెల్, జియో కంపెనీలు ఏడాది క్రితం రీఛార్జ్ ధరలు పెంచడంతో చాలా మంది బీఎస్ఎన్ఎల్‌కు పోర్ట్ అయ్యారు. ఇప్పుడు ఈ ప్రభుత్వ సంస్థ ఓ అద్భుతమైన ప్రీపెయిడ్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. ఈ ప్లాన్‌లో డేటా, కాలింగ్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దీని వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.84 రోజులు.. 3జీబీ డేటా.బీఎస్ఎన్ఎల్ తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఈ కొత్త ప్లాన్ గురించి వెల్లడించింది. ఈ ప్లాన్ 84 రోజుల వ్యాలిడిటీతో అందుబాటులో ఉంది. అన్‌లిమిటెడ్ కాల్స్, ప్రతి రోజూ 3జీబీ హై-స్పీడ్ డేటా లభిస్తుంది. దీంతో పాటు ఈ ప్లాన్‌లో రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. అయితే ఈ ప్లాన్ ధర కేవలం రూ.599 మాత్రమేనని బీఎస్ఎన్ఎల్ వెల్లడించింది. ఇంత తక్కువ ధరతో ఇతర ఏ నెట్‌వర్క్ ఇటువంటి ప్లాన్ అందించడం లేదు.రూ.1కే సిమ్.. డేటా, కాలింగ్ఈ అద్భుతమైన ప్లాన్‌తో పాటు బీఎస్






ఎన్ఎల్ మరో బంపర్ ఆఫర్‌ను కూడా కొనసాగిస్తోంది. కొంతకాలం క్రితం కంపెనీ ప్రకటించిన ఫ్రీడమ్ ఆఫర్ కింద వినియోగదారులు కేవలం రూ.1కే బీఎస్ఎన్ఎల్ సిమ్ కార్డును పొందవచ్చు. సిమ్ కార్డ్ మాత్రమే కాదు, ఈ ఆఫర్‌తో 30 రోజుల వ్యాలిడిటీతో రోజుకు 2జీబీ డేటా, ఏ నెట్‌వర్క్‌కైనా అన్‌లిమిటెడ్ కాల్స్ సౌకర్యం కూడా లభిస్తుంది. అయితే ఈ ఆఫర్ ఆగస్టు 31 వరకు మాత్రమే చెల్లుతుంది. ప్రైవేట్ టెలికాం కంపెనీలకు గట్టి పోటీ ఇచ్చేందుకు బీఎస్ఎన్ఎల్ ఇలాంటి ఆకర్షణీయమైన ప్లాన్‌లతో ముందుకు వస్తోంది.

# స్థిరంగా బంగారం ధరలు

ఆగస్టు 24 ఆదివారం రోజున 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,01,620 గా ఉంది. అదే విధంగా 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 93,150 గా ఉంది.నేడు ఆగస్టు 24 ఆదివారం రోజున 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,01,620 గా ఉంది. అదే విధంగా 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 93,150 గా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,620 ఉండగా, 22



క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,150 వద్ద ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,150 వద్ద ఉంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,150 వద్ద ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,150 వద్ద ఉంది.

## పవన్ కళ్యాణ్ 'ఓజీ'పై భారీ అంచనాలు అప్పుడే అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మొదలు




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందిన హిస్టారికల్ వార్ డ్రామా 'హరిహర వీరమల్లు' ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయినప్పటికీ, ఇప్పుడు ఆయన అభిమానులు 'ఓజీ' సినిమాపై భారీ ఆశలు పెట్టుకున్నారు. ఈ సినిమాకు సంబంధించి ఇటీవల కొన్ని పుకార్లు చక్కర్లు కొట్టినా, చిత్ర బృందం వాటికి చెక్ పెట్టింది. 'ఓజీ' సినిమా ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 25న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో అమెరికాలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ప్రత్యంగిరా సినిమాస్ ప్రకటించిన వివరాల ప్రకారం, ఆగస్టు 29 నుండి అక్కడ అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. ఇక సెప్టెంబర్ 24న ప్రీమియర్ షోలు జరుగనున్నాయి. దీంతో సినిమా విడుదలపై ఎటువంటి జాప్యం లేదని స్పష్టమవుతోంది.అమెరికాలో మాత్రమే కాదు, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోనూ ఈ సిని మాకు భారీ స్థాయిలో బజ్ కనిపిస్తోంది. హరిహర వీరమల్లు ఫలితం ఎలా ఉన్నా, పవన్ కళ్యాణ్‌కి ఉన్న క్రేజ్‌తో పాటు 'ఓజీ' ట్రైలర్లు, పాటలు సినిమాపై అంచనాలను పెంచాయి.సినిమాకు సంగీత దర్శకుడు తమన్ అందించిన ట్యూన్స్ ఇప్పటికే అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా 'నెత్తురుకు మరిగిన హంగ్రీ చీతా' పాటతో మొదలైన హైప్, ఇటీవల విడుదలైన 'ఫైర్ స్టోమ్' పాటతో మరింత పెరిగింది. దర్శకుడు సుజీత్ స్టైలిష్ టేకింగ్, పవన్ పవర్‌ఫుల్ లుక్ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. గ్యాంగ్‌స్టర్ షేడ్స్ ఉన్న పాత్రలతో పవన్ ఎప్పుడూ హిట్ అందుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు 'ఓజీ'లో ఓజస్ అనే పాత్రలో పవన్ మరోసారి యాక్షన్ మోడ్‌లో కనిపించనున్నాడు. ఇప్పటివరకు విడుదలైన ప్రచార చిత్రాలే అభిమానుల్ని ఫుల్ ఎగ్జైట్ చేశాయి.ఈ సినిమాను డివివి ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత డీవీవీ దానయ్య, ఆయన కుమారుడు దాసరి కళ్యాణ్ కలిసి నిర్మిస్తున్నారు. హీరోయిన్‌గా ప్రియాంక మోహన్ నటిస్తుండగా, ప్రకాశ్ రాజ్, శ్రీయా రెడ్డి వంటి కీలక నటులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. సెప్టెంబర్ 25న 'ఓజీ' థియేటర్లలోకి రాబోతున్న నేపథ్యంలో, ఫ్యాన్స్ సంబరాలు ఇప్పటి నుంచే మొదలయ్యాయి. రీల్‌లోనే కాదు, రియల్‌లోనూ పవర్ స్టార్ పవర్ చూపించబోతున్నారని అభిమానులు విశ్వాసంతో ఎదురుచూస్తున్నారు.

## ప్రశ్నల సుడిగుండంలో ఎన్టీఆర్




మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశ్నల సుడిగుండంలో చిక్కుకున్నాడు. ఒకటి కాదు రెండు కాదు చాలా రూమర్స్ ఎన్టీఆర్ చుట్టూ తిరుగుతున్నాయి. ఇప్పటివరకు ఎన్టీఆర్ వాటిపై స్పందించింది లేదు. ట్రోల్స్ ను కంట్రోల్ చేసింది లేదు. అసలు ఇప్పటివరకు ఎన్టీఆర్ బయట కనిపించింది కూడా లేదు. ఎన్టీఆర్ విషయంలో అసలేం జరుగుతుంది. ఈ ప్రశ్నలన్నింటికీ ఎన్టీఆర్ ఇచ్చే సమాధానం ఏంటి.. ? దీని గురించే సోషల్ మీడియా అభిమానులు చర్చించుకుంటున్నారు. అసలు ఆ ప్రశ్నలు ఏంటి..? ఎన్టీఆర్ సమాధానం ఏంటి.. ? తెలుసుకుందాం.గత కొన్నిరోజులుగా ఎన్టీఆర్ కు లక్ కలిసిరావడం లేదు అంటే నిజమే అనిపిస్తుందని నెటిజన్స్ చెప్పుకొస్తున్నారు. దేవర సినిమాతో రాజమౌళి సెంటిమెంట్ ను బ్రేక్ చేసి ఇండస్ట్రీని షేక్ చేసిన ఎన్టీఆర్ వార్ 2 తో బాలీవుడ్ లోకి అడుగుపెట్టి ఘోర పరాజయాన్ని అందుకున్నాడు. కాలర్ ఎగరేసి మరీ అభిమానులకు హామీ ఇచ్చిన ఎన్టీఆర్.. ప్రేక్షకులను కాలర్ ఎత్తనివ్వకుండా చేశాడు. ఇలా చేయడం ఎన్టీఆర్ కు ఇదేమి మొదటిసారి కాదు. అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో కూడా ఎన్టీఆర్ కాలర్ ఎత్తి మరీ తన అభిమానులను తల దించుకోనివ్వను అని చెప్పాడు. కానీ అక్కడ కూడా మాటను నిలబెట్టుకోలేకపోయాడు. ఎన్టీఆర్ ఇలా మాట నిలబెట్టుకోకపోవడంతో.. అతని సినిమాలపై అభిమానులు నమ్మకాన్ని కోల్పోతున్నారు. ప్రస్తుతం అందరి చూపు డ్రాగన్ మీదనే ఉంది. ఆ సినిమాకు కూడా ఎన్టీఆర్ ఈ రేంజ్ గా చెప్తే.. ప్రేక్షకులు నమ్ముతారా అనే అనుమానం కూడా లేకపోలేదు. ఇక దీన్ని పక్కన పెడితే.. ఈ మధ్య జరిగిన టీడీపీ ఎమ్మెల్యే వివాదం ఎంత సెన్సేషన్ సృష్టించిందో అందరికీ తెల్సిందే. తనను అంత పెద్ద మాట అన్నా కూడా ఎన్టీఆర్ నోరు మెదపలేదు. కనీసం నందమూరి కుటుంబం నుంచి ఒక్కరు కూడా రియాక్ట్ అవ్వలేదు. ఇక ఎన్టీఆర్ ఇప్పుడప్పుడే రాజకీయాల్లోకి రావాలనుకోవడం లేదు కాబట్టి ఇలాంటి విషయాలపై స్పందిస్తే అది ఇంకా పెద్ద వివాదంగా మారొచ్చు అనే ఆలోచనతో ఎన్టీఆర్ స్పందించకపోవచ్చు. కానీ, ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఊరుకోలేదు. ఒక పెద్ద ప్రెస్ మీట్ పెట్టి కడిగిపడేశారు. ఆ ప్రెస్ మీట్ అయినా ఎందుకు పెట్టారు అని అడిగాడట కానీ,సపోర్ట్ చేయలేదని టాక్. ఎందుకు ఎన్టీఆర్ ఇలా చేస్తున్నాడు అనేది ప్రస్తుతం ఫ్యాన్స్ లో ఉన్న పెద్ద ప్రశ్న.ఇక వీటితో పాటు అభిమానులను కలవరపెడుతున్న ప్రశ్న.. ఎన్టీఆర్ ఆరోగ్యానికి ఏమైంది..? మునుపెన్నడూ లేనివిధంగా ఎన్టీఆర్ బరువు తగ్గి కనిపించాడు. క్యారెక్టర్ కోసం బరువు తగ్గినా ముఖంలో ఎప్పుడు ఆ కళ పోలేదు. కానీ, ఈసారి మాత్రం ముఖం పీక్కుపోయింది. అసలు తారకేనా అనే అనుమానం వచ్చింది అంటే అతిశయోక్తి కాదు. సడెన్ గా చూసి పేషేంట్ అనుకున్నారు. డ్రాగన్ కోసం తగ్గుతున్నాడు అనుకున్నా.. ముఖం మొత్తం లోతుగా పోయి కనిపిస్తుంటే అది క్యారెక్టర్ కోసం అని ఎలా అనుకుంటామని ఫ్యాన్స్ భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. తారక్ ఏదైనా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడా అని అనుమానిస్తున్నారు.

## కెరీర్‌లోనే ది బెస్ట్‌గా





యువ హీరో హవీష్ కథానాయకుడిగా నక్కిన త్రినాథరావు దర్శకత్వంలో 'నేను రెడీ' అనే సినిమా రూపొందుతున్నది. కావ్య థాపర్ ఇందులో హీరోయిన్. నిఖిల కోనేరు నిర్మాత. నిర్మాణంలో ఉన్న ఈ సినిమా నుంచి కావ్య థాపర్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమాలోని తన పాత్ర ఆడియన్స్‌ని ఆకట్టుకుంటుందని, తన కెరీర్‌లోనే ది బెస్ట్‌గా ఈ సినిమా నిలుస్తుందని కావ్య చెబుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నదిఇందులో తన పాత్ర ప్రేక్షకులను మెప్పిస్తుందని కావ్య చెప్పారు. ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది, ప్రేక్షకులను ఆకట్టుకొనే హంగులతో ఈ చిత్రం రూపొందుతోంది అని నిర్మాత నిఖిల చెప్పారు.. శ్రీలక్ష్మి, గోపరాజు రమణ, హరి తేజ, మహతి, రూప లక్ష్మి, జయవాణి, మాణిక్‌రెడ్డి, బలగం సత్యనారాయణ, రోహన్ రాయ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కథ, మాటలు: విక్రాంత్ శ్రీనివాస్, కెమెరా: నిజార్ షఫీ, సంగీతం: మిక్కీ జె.మేయర్, నిర్మాణం: హార్నిక్స్ ఇండియా ఎల్ ఎల్ పి.

## ఎన్టీఆర్ హృతిక్ రోషన్ 'వార్ 2' డిజాస్టర్‌పై జోరుగా చర్చలు ఆర్జీవీ షాకింగ్ కామెంట్స్




బాలీవుడ్ దిగ్గజ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై, అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రూపొందిన మల్టీస్టారర్ సినిమా 'వార్ 2'. ఈ చిత్రం ఆగస్టు 14న గ్రాండ్‌గా విడుదలైన సంగతి తెలిసిందే. యంగ్ టైగర్ ఎన్టీఆర్ మరియు హృతిక్ రోషన్ కలిసి నటించిన ఈ చిత్రం భారీ అంచనాల నడుమ విడుదలై, అనూహ్యంగా మిక్స్ టాక్ ఎదుర్కొంటూ తీవ్ర విమర్శల పాలైంది. స్పై యాక్షన్ జానర్‌లో రూపొందిన ఈ చిత్రంలో ఎన్టీఆర్ పాత్రను చాలా తక్కువగా చూపించారని, ఆయన క్యారెక్టర్ అంత స్ట్రాంగ్‌గా లేదని ఫ్యాన్స్ అభిప్రాయపడు తున్నారు. "ఇలాంటి కథకు ఎన్టీఆర్ తన టైమ్ వేస్ట్ చేసుకున్నాడు" అంటూ పలువురు అభిమానులు సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక ఈ మూవీ తెలుగు వెర్షన్ హక్కులను సితార ఎంటర్టైన్మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. అయితే సినిమా డిజాస్టర్ కావడంతో రూ. 40 కోట్ల వరకు నష్టం వాటిల్లినట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తెలుగులోనే కాదు, హిందీలో కూడా సినిమాకి ఆశించిన స్థాయి ఆదరణ రాకపోవడంతో బాలీవుడ్ ట్రేడ్ వర్గాలు సినిమాపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. భారీ స్టార్ కాస్టింగ్ ఉన్నప్పటికీ, చప్పగా సాగే స్క్రీన్‌ప్లే, అసంబద్ధమైన సన్నివేశాలు ప్రేక్షకులను విసిగించాయన్నది వారి అభిప్రాయం. ఈ నేపథ్యంలో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ (ఆర్జీవీ) తాజాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.హృతిక్ రోషన్ ఎంట్రీ సీన్ జపాన్ వాళ్లతో ఫైట్ ఉంటుంది. అసలు జపాన్ మన మిత్ర దేశం. అలాంటి వారితో ఫైట్ ఎందుకు పెట్టారో అర్థం కావడం లేదు. స్పై యూనివర్స్ అంటే శత్రుదేశాలతో పోరాటాలు ఉండాలి. కానీ ఇక్కడ లాజిక్ మిస్ అయింది. సంబంధం లేని విధంగా సన్నివేశాలు రూపొందించారు.ఈ క్రమంలోనే సినిమా కథే చచ్చిపోయింది.అలాగే, హీరోల ఎలివేషన్ కోసం సీన్స్ క్రియేట్ చేయడం వల్లనే సినిమాలు ఫెయిలవుతున్నాయి. దర్శకులు కథ విషయంలో శ్రద్ధ చూపించాలి. హీరోని గొప్పగా చూపించాలనే ప్రయత్నంలో కథని మరుస్తున్నారనే నిజాన్ని గ్రహించాలి" అని విమర్శించారు. ఆర్జీవీ వ్యాఖ్యలపై ఎన్టీఆర్ ఫ్యాన్స్ సైతం స్పందిస్తూ, "ఇది నిజం. మాస్ ఎలివేషన్ కంటే కథ, పాత్ర బలమే ముఖ్యమని చెబుతున్న మాటల్లో నిజం ఉంది" అని వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తంగా 'వార్ 2' ఫలితం.. మూవీ లవర్స్‌ను నిరాశ పరచడమే కాకుండా, ఎన్టీఆర్ తదుపరి బాలీవుడ్‌ప్రయాణంపైప్రశ్నలుఉత్పన్నమవుతున్నాయి

## పూజా పాపను కాపాడే నాథుడే లేడా



ఇండస్ట్రీ.. ఒక రంగుల ప్రపంచం. ఇక్కడ ఎవరు ఎప్పుడు గోల్డెన్ లెగ్ అవుతారో.. ఎవరు ఎప్పుడు ఐరెన్ లెగ్ అవుతారో అనేది చెప్పడం ఎవరి వలన కాదు. ఒకప్పుడు గోల్డెన్ లెగ్ అనిపించుకున్నవారే.. ఆ తరువాత ఐరెన్ లెగ్ అనిపించుకుంటారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో పూజా హెగ్డే పరిస్థితి అలానే ఉంది. స్టార్ హీరోయిన్ గా ఒక వెలుగు వెలిగిన ఈ చిన్నది.. ఇప్పుడు ఒక్క సినిమా లేక అల్లాడిపోతోంది. మాస్క్ అనే సినిమాతో ఇండస్ట్రీ ఎంట్రీ ఇచ్చింది పూజా. ఆ తరువాత ఒక లైలా కోసం అంటూ నాగచైతన్యతో జత కట్టింది.దువ్వాడ జగన్నాథం సినిమాతో అమ్మడి రేంజ్ మారిపోయింది. ఆ సినిమా ఎలాంటి విజయం అందుకుంది అనేది పక్కనపెడితే పూజా అందానికి ఇండస్ట్రీనే ఫిదా అయ్యింది. ఆ తరువాత నుంచి ఈ ముద్దుగుమ్మ ఏది పట్టుకుంటే అది బంగారం అవ్వడం మొదలుపెట్టింది. అలా అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్ గా మారింది. అది మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ వరకు మాత్రమే. ఆ తరువాత సడెన్ ఆమె డౌన్ ఫాల్ మొదలయ్యింది. పాన్ ఇండియా సినిమాల నుంచి చిన్న సినిమాల వరకు.. తెలుగు నుంచి హిందీ వరకు అమ్మడు ఏది ముట్టుకుంటే అది ఫ్లాప్ అవుతూ వచ్చాయి.అరడజనుకు పైగా సినిమాల్లో పూజా నటించింది. ఏ ఒక్కటి ఆమెను మళ్లీ బౌన్స్ బ్యాక్ చేయించలేకపోయాయి. చివరికి కూలీ కూడా. మోనికా సాంగ్ తో పూజా మళ్లీ రీఎంట్రీ ఇస్తుంది అనుకున్నారు. అందుకు తగ్గట్టే చిన్నది పావులు కూడా కదిపింది. అందులో భాగంగానే దుల్కర్ సల్మాన్ సరసన నటించే ఒక లక్కీ ఛాన్స్ పట్టేసింది. సుధాకర్ చెరుకూరి నిర్మాణంలో దుల్కర్ హీరోగా రవి నేలకుడితి అనే కొత్త దర్శకుడిని పరిచయం చేస్తూ ఒక సినిమా చేస్తున్నారు. ఆ సినిమాకు పూజా సైన్ చేసినట్లు తెలిపింది. గుంటూరు కారం నుంచి తప్పుకున్నాకా పూజా తెలుగులో ఒక్క ప్రాజెక్ట్ కూడా ఓకే చెప్పలేదు. దీంతో దుల్కర్ సినిమాపై అమ్మడు ఎన్నో ఆశలు పెట్టుకుంది.అందుతున్న సమాచారం ప్రకారం దుల్కర్ సినిమా నుంచి కూడా పూజా తప్పుకుందని టాక్. ఆమె తప్పుకోలేదు.. వారే తీసేశారని ఇండస్ట్రీ వర్గాల గుసగుస. పూజా ప్లేస్ లో శృతి హాసన్ ను అనుకుంటున్నారని, త్వరలోనే అధికారికంగా కూడా ప్రకటించనున్నారని టాక్ నడుస్తోంది. ఇదే కనుక నిజమైతే పూజా బ్యాడ్ లక్ ఇంకా కంటిన్యూ అవుతున్నట్టే. ఈ రేంజ్ గా ఫ్లాపుల్లో కూరుకుపోయిన పూజా పాపను పైకి లాగే నాథుడు ఎవరు అని అటు ఇండస్ట్రీ.. ఇటు అభిమానులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. మరి ఆ సమయం ఎప్పుడు వస్తుంది అనేది తెలియాలి.

## మిరాయి మెరుపులు




హను-మాన్'ఫేం తేజ సజ్జా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'మిరాయ్'. ఇందులో తేజ సజ్జా సూపర్ యోధాగా కనిపించనున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం 2డి, 3డి ఫార్మాట్‌లలో, ఎనిమిది భాషల్లో సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.శనివారం హీరో తేజ సజ్జా పుట్టినరోజు. ఈ సందర్భంగా మేకర్స్ ఓ కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు. ఇందులో సూపర్ యోధగా తేజ సజ్జా కనిపిస్తున్నారు. ఆయన పాత్రలో ఉండే పట్టుదల, ధైర్యం, 'మిరాయి' కథలో ఉండే హై వోల్టేజ్ డ్రామాను ఈ లుక్ ప్రజెంట్ చేస్తున్నది.ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన వస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమా హిందీ వెర్షన్‌ను బాలీవుడ్ టాప్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. మంచు మనోజ్ విలన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో రితికా నాయక్ కథానాయిక.శ్రియ శరణ్, జయరామ్, జగపతిబాబు ఇతరపాత్రధారులు. ఈ చిత్రానికి మాటలు: మణిబాబు కరణం, సంగీతం: గౌరహరి. ఇదిలావుంటే.. 'మిరాయ్' చిత్రాన్ని నిర్మిస్తున్న పీపుల్ మీడియా సంస్థలోనే తేజ సజ్జా మరో సినిమా చేయబోతున్నారు. ఈ సినిమా కూడా 'మిరాయ్' తరహాలో భారీగానే ఉంటుందని శనివారం నిర్మాతలు ప్రకటించారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com